
విచిత్ర దాంపత్యము
నిర్మాత-దర్శకుడు: కె. హేమాంబరధరరావు
కథ-మాటలు: భమిడిపాటి రాధాకృష్ణ

సచిత్ర మాస పత్రిక
7 A. శివాజీ స్ట్రీట్
టి. నగర్. మద్రాసు-17.
ఫోన్ : 442001

విడి ప్రతి వెల
ఒక రూపాయి


ఏడాది చందా
పన్నెండు రూపాయలు

సంపుటి 10
సెప్టెంబర్ 1972
సంచిక 9

సంస్థాపకులు :
కీ. శే. వి. వి. రాఘవయ్య
మేనేజింగ్ ఎడిటర్ :
శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య
అసోసియేట్ ఎడిటర్:
వ్యాస్‌చంద్

ముఖ చిత్రం
భామా మూవీస్
'కన్నతల్లి'

Edited & Published by
V. Leelavaty Raghavaiah, 7-A, Sivaji Street, Madras-17 and Printed by B. V. Narasimha Rao, at Sri Krishna Chitra Printers 7, NageswaraRao Road, Madras-17
Associate Editor: Vyaschand



డి.బి.యస్. ప్రొడక్షన్స్
అబ్బాయిగారు
అమ్మాయిగారు
దర్శకత్వం
వి. రామచంద్రరావు
నిర్మాత
డి.బి. నారాయణ
సంగీతం
కె.వి. మహదేవన్

మనస్థైర్యం, మంచితనంతో మహోన్నత స్థాయినందుకోవచ్చు. పేరును చిరస్థాయిగా నిలుపుకోవచ్చు.

పేదరికాన్నెదిరించి విద్యావంతుడై, ఆంగ్ల సామ్రాజ్య అరాచకాలనరికట్టి, ధైర్యసాహసాలతో స్వాతంత్ర్య సమరంలో ముఖ్యుడుగా నిలిచిన తెలుగువీరుడు

'ఆంధ్రకేసరి'

టంగుటూరి ప్రకాశంగారి శత జయంతి సందర్భాన్ని పునస్కరించుకొని 'జ్యోతి' తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం.





మధురం మధురం మనోహరం

వి. ఎ. కె. రంగారావు

కృష్ణా! ఆ నామంలోనే యెంతటి మాధుర్యముంది? ఆ పేరు ఎంత తీయగా నాలుకపై నాట్యమాడుతుంది? అసలు ఆ తలపురాగానే యెన్ని వేల మధురోహలు మనసులో ఉప్పెనలా లేస్తాయి? ఈ శక్తి 'కృ' 'ష్ణ' అనే అక్షరాలలోనిది కాదు. ఆ శబ్దంలోనూ లేదు. చిన్ననాటినుంచి అనేకుల హృదయాలలో పెనవేసుకొని పోయిన ప్రేమ భావాలలో వుంది ఆ శక్తి!

ఎందరో మహాత్ములు. మహర్షులు ఈ ఈ కృష్ణ శబ్దానికి యెన్నో వ్యుత్పత్తులు చెప్పారు. ఆ నామం గురించి యెన్నో బృహద్గ్రంథాలు వ్రాశారు. కాని ఇందరు మహాపురుషులలో ఒక్కరు కూడా కృష్ణ శబ్దం అన్ని విధాల ఆనందాలకు మూలకారణమని, మాయ పేరని చెప్పలేరు. ఈ నిర్వచనం గోపికా భక్తి భావంలో రచింపబడిన యే గ్రంథాన్ని చూచినా తెలియక మానదు.

గోపికాభావం పండితులలో ఎక్కువగా కానరాక పోయినా, పామరులలో ఉన్నదీ భావమే! అడ్డాల నాటినుంచి దరిదాపు గడ్డాల నాటివరకు పిల్లలకు తల్లులు, అమ్మమ్మలు నాయనమ్మలు చెప్పే కృష్ణ కథల భావంతోనే చిప్పిలుతుంటాయి. ఆ పవిత్ర గాథలు నిరంతరం వింటూ పెరిగిన అదృష్టవంతులకు కృష్ణుడు భగవంతుడు కాడు. ప్రేమింపదగిన ఒక నెచ్చెలికాడు. పురుషోత్తముడు కాదు. ప్రతిక్షణం స్వప్న జాగ్రత్. నిద్రావస్థలలో పరిహాసమాడ

దగిన ప్రణయమూర్తి. మహాత్ముడుకాడు. ఒక స్నేహితుడు: కలిసి అల్లరి చేయటానికి తోడైన ఒక తుంటరి. అందుకోసమే వేడుకొనే దేవుడు వెంకటేశుడైనా, శ్రీరాముడైనా, మహాదేవుడైనా, చాలా మందికి ఆడుకొనేదేవుడు ఆ నల్లనివాడే.

భక్తి మార్గాలలో గోపికా భక్తి ఒకటి. ఆ అంతస్తుకి చేరుకొనటం ఎవరికైనా అసాధ్యమే అయినా, ఆ మార్గాన పయనించటం అందరికీ అందుబాటులో వున్నదే. ఆ ప్రేమమూర్తిని ప్రేమించడంకన్న తేలికైనది యేముంటుంది? ఈ గోపికా భక్తిని ఒక భక్తి మార్గమనేకంటే ఒక ప్రేమ మార్గమంటేనే ఉచితం. ఇది పామర ప్రేమ, మూఢ భక్తి అని కొందరు ఈసడించవచ్చు. కానివారు కేవలం శాస్త్రమే తెలిసినవారు. కైవల్యానికి జ్ఞానమనే మార్గమొకటేనని భ్రమసేవారు కృష్ణ ప్రేమలోని ఆనందాన్ని అధిక్యాన్ని యెరగనివారు. నారదుడంతటి నారాయణ భక్తుడు తన భక్తి సూత్రాలలో 'యథా వ్రజ గోపికానామ్' అని వారియెడ తనకున్న గురుభావాన్ని తెల్పుకున్నాడు. దీని వెనుక ఒక రమ్యమైన యితిహాసమున్నది.

అది ద్వారకాపురి. పదార్వేల యెనిమిది మంది భార్యలతో, పరమానందమే ఛత్రముగా శ్రీకృష్ణుడు ప్రజలను రంజింపచేస్తున్న రోజులవి. ద్వారకలోనున్న ప్రతి వ్యక్తికీ కృష్ణుడారాధ్యదైవమే. ద్వారకలోనున్న ప్రతిస్త్రీకి ప్రతిపురుషునికి కృష్ణుడు ప్రణయ స్వరూపమే. ఆ పురంలోనున్న వారందరూ ప్రేమ, భక్తి సమపాళ్లగా ఆ మోహన మూర్తికి నిత్యం నైవేద్యం చేస్తున్నవారే. ఆ సమయంలో ప్రతిఒక్కరికీ "కృష్ణుడంటే నాకేభక్తి యెక్కువ" అనే అహంకారం ప్రబలింది. ఇటువంటి అతిశయంతో కూడుకొన్న అభిమానం మోక్షగాముల దారిలో దాటరాని అగడ్త. ఈ అడ్డు తొలగించి, వారికి కనువిప్పు కలిగించాలని శ్రీకృష్ణుడు సంకల్పించాడు.

* * *

రోజూ ఉదయం నాలుగు గంటలకే, బంగారు పంజరాల్లో తిరుగాడే శుకపికాదులు భూపాలం ఆలపించక ముందే, చల్లిగాలి మలయ మారుతంగా మారక మునుపే లేచే కృష్ణుడు తొమ్మిది గంటలయినా లేవలేదు. లోకైక దైవాన్ని లేపటానికి ఎవరు సాహసిస్తారు? నేను లేపగలనా అని రుక్మిణి అన్నది. నేనా లేపటం అని సత్యభామ అనుకొన్నది. చివరికి అందరూ మేము కాదంటే మేము కాదన్నారు.

కాంభోజ దేశాన్నుంచి వర్తకులు మంచి ముత్యాలు అమ్మకానికి తేగా కృష్ణునికి చూపి విలువ కట్టించుదామని దేవకీదేవి కొడుకు అభ్యంతర మందిరానికి వచ్చింది. కోడళ్ళు పరిచారికలు అల్లకల్లోలంగా వుండటానికి కారణం కృష్ణుడు ఇంకా లేవక పోవటం అని గ్రహించింది. మేల్కొలుపుదామని వీపుపై తట్టిన దేవకీదేవి హస్తానికి




జ్వరంతో సలసల కాగుతున్న కృష్ణుని దేహం తగిలింది.

రాజవైద్యులు వచ్చారు. భిషగ్వరులు చూశారు. మణి చూర్ణాలు మూలికాలేహ్యాలు ఇచ్చారు. రాచారు. జ్వరం తగ్గలేదు. అష్ట మహిషులు, పదార్వేల భార్యలు నారదాది భక్తులు పడిగాపులు కాచారు. ఒక రోజు-రెండు-వారం దాటింది. జ్వరం తగ్గలేదు. అందరూ కొంతవరకైనా తమతమ అంతఃపురాల్లో దైనందిన కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు కాని ఒక్క నారదుడే అహర్నిశలు కృష్ణుని కనిపెట్టుకు వున్నాడు. మగతనుంచి మాధవుడు తేరుకొనడం చూసి ఈ జ్వరం తగ్గడానికి ఏదైనా మార్గం చెప్పమని నారదుడు ప్రాధేయపడ్డాడు. బలవంతం మీద కృష్ణుడు ఒకే మార్గం వుందని, తన భక్తుల పాద ధూళి నీటిలో రంగరించి తనచే త్రాగిస్తే వెంటనే నెమ్మదిస్తుందని అన్నాడు. ఈ మాట చెప్పి నారదుని పాదధూళి అమాయకంగా అడుగగా, నారదుడు నిర్ఘాంతపోయి "జగన్నాటక సూత్రధారీ! నీకు నా పాద ధూళి యిస్తే నా గతేమవుతుందో ఆలోచించావా? రౌరవాది నరకాలు నా నివాసాలు అవుతాయి మహాప్రభో! అంతటి పాపానికి నేను ఒడిగట్టలే"నని ఘోషించాడు. సరే మరెవరిదైనా తెమ్మని కృష్ణుడు పంపగా, రుక్మిణిని పూజా మందిరంలో వుండగా జగన్నాథునికి పాదధూళి కావాలని. కారణాలు చెప్పి నారదుడు అడిగాడు. నాథునికి స్వస్థత కలిగించమని చేస్తున్న దేవీపూజ ఆపి, రుక్మిణి "ఇదేమి ఘోరం నారదా! లోకానికి పిత, నాకు పతి సర్వప్రాణి కోటి నియంతకీ, అటువంటి మహాపురుషునకా నా పాదధూళి?" అని బాధతో చెవులు మూసుకొన్నది. కంటతడి పెట్టుకున్నది. దేవీ పూజలో మరుక్షణమే నిమగ్నమైనది.

జ్వరగ్రస్తుడైన నాథునికి చల్లని పరిమళాల వలన, శీతల లేపనాలవలన ఉపశమనం కలిగించటానికి వట్టివేళ్ళు ఉడకబెట్టిన వేన్నీళ్ళతో తాను స్నానంజేసి శ్రీగంధపు చెక్కను స్వయంగా అరగదీసి, పచ్చ కర్పూరపు పొడి అందులో రంగరించి, వదులుగా వేసిన జడలో మల్లెల చెండు ధరించి మనస్సుకు ఆహ్లాదం కలిగించే లేతనీలిరంగు చీర కట్టుకొని ఒకే ఒక మంచి ముత్యం, కెంపేడు కాయంపడి వెండి త్రాడుతో కట్టిన మెడలో ధరించి ఒక మధుర శీతల స్వప్నంలా శ్రీకృష్ణుని శయన మందిరానికి పయనమవుతున్న సత్యభామకు నారదుడు ఎదురుపడి కథంతా యేకరువుపెట్టి పాద ధూళి అడిగాడు. చెప్పతిన్న త్రాచులా నిలువునా లేచి. అరి రక్త సిక్త కరవాలాగ్రంలా ఆకర్ణాంత నయనాలను ఎరుపుతో మెరిపించి. మతిభ్రమతిలో వున్నదా నారదా అని ప్రశ్నించి. వెంటనే ప్రలాపాలు చాలించి వెనుదిరుగకపోయిన మంచిపని జరగదని ఝళిపించి ఆ మునిని మానిలా తిరిగి పంపివేసింది, సత్య.

వేరే గత్యంతరంలేక, శ్రీకృష్ణుని పనుపునే నారదుడు బృందావనానికే వెళ్ళి గోపి



కలనే అర్థిస్తాడు. మాడు మాడుగోపవారు ఆలిచిప్పతో తమ పాదాలను రాచి ఆ ధూళి ఇవ్వడానికి సంసిద్ధులయ్యారు. నారదుడు ఉండబట్టలేక 'దీనికి ప్రతిఫలంగా మీకు ఎటువంటి నరకయాతన ప్రాప్తిస్తుందో తెలుసా' అని వారి నడిగాడు. ఆ గోపికలు "నారదా! మేము ఆ నల్లని వాడంటే పల్లవించిన ఆ ప్రేమ చూపేది ప్రతిఫలం కోరి కాదు. ఒకవేళ ప్రతిఫలమే కోరినా, ద్వారకకు రాజైన చిన్నవాడు మమ్మల్ని భక్తులని తలచాడన్న మాటకన్న మరింకేమి ప్రతిఫలం వున్నదీ ప్రపంచలో? దీనివలన మాకు కీడు సంభవించి జరిగినా మా శాస్త్రికి మరో నరకమే సృష్టింపబడినా మా పిల్లనయ్యకు విమ్మళిస్తుందంటే మేమేమైనా చేస్తాము. వాడు చల్లగా వుండాలేకాని, మేమే మయితేనేం" అని తిరిగి ప్రశ్నించారు, హిత బోధ చేశారు. అతనికి జ్ఞానదాతలయ్యారు. నిష్కల్మషమైన ప్రేమకన్న, ప్రతిఫలాపేక్షలేని ఆరాధనకన్న, స్వార్థంలేని అనురాగం కన్న యేదీ కాదుమిన్న అని నిరూపించేశారు.

ఆ ధూళి సేవనం ఆ తర్వాత పిల్లవాడికి జ్వరం తగ్గడం, జ్వరం తగ్గడం, ఆ భక్తి, నల్లవాడు మెచ్చుకోవడం, గుణకీర్తన, ఆ దరికి ... భక్తితో పాపం తెలియడం తరువాత జరిగిన సంఘటనలు.

ఆ నాటి గోపికా భక్తిలో వున్న మాధుర్యమే ఈ నాటి కృష్ణ శబంలో మూర్తీభవించింది అంటే లోపల మధురిమమే ఈ నాడు కృష్ణనామంలో లభించింది. అందుకనే ఈ నాడూ ఆ కృష్ణ పదంలో ఎంతో తీయదనం వుంది. వుంటుంది. ఆనందాన్వేషకులకు యీ నామోచ్చారణ నిరంతర కరణీయం. పవిత్ర హృదయాలకు ఆ భావం ఒక నవనీతమయ ప్రపంచం. విజ్ఞులైన జనావళికి శ్రీ కృష్ణ ప్రేమ పయనించదగ్గ ఒకే ఒక జీవన మార్గం.





మనమందారం గజదొంగాలం

అవసరాల రామకృష్ణారావు

"అమ్మలూ! ఏమేవ్ చిన్నమ్మలూ!!"

పట్టబోయే కునుకులోంచి కొట్టినట్టు లేచి కూచుంది తాయారు. ఆప్యాయమైన ఆ పిలుపుకి ఆమె గుండె దడదడలాడింది. ఏ నాలుగింటికో తెల్లారుఝామున లేస్తే మళ్లీ రాత్రి పదకొండు గంటలదాకా ఆమెకి క్షణం తీరిక ఉండదు. అలాంటిది ఎప్పుడూ లేంది ఆ రోజు మధ్యాన్నం అత్తగారూ మావగారూ పక్క వీధిలో భాగవతం చెప్పించడం మొదలెట్టేరుట, వెళ్లేరు.

శ్రీవారు మేటనీకి దయచేశారు. పిల్లలు అప్పుడే అన్నాలు తిని మళ్ళీ స్కూలికి వెళ్ళిపోయారు. మీనాక్షి పొమ్మన్నదురై పలకరించే వేళకిగాని తిరిగి రారు. బట్టలు ఆరెయ్యడం అయిపోయింది. కూర తరుగుదామా అంటే రాత్రికి ఏం వండడమో అత్తగారు పురమాయించి వెళ్ళలేదు మరి. ఊరికే కూర్చోడం అలవాటు లేని తాయారుకి పోనీ బియ్యమైనా బాగుచేసుకుందామా అనిపించింది. ఇలా నాలుగు రాళ్ళు ఏరిందో లేదో ఇంట్లో చడీ చప్పుడూ లేక కాబోలు. ఎక్కణ్ణుంచి వచ్చి పడ్డాయో పెట్లు పెట్లు కువికిపాట్లు.... 'తలుపు తీస్తావా, ఇక్కణ్ణుంచి ఇలాగే వెళ్ళిపోమన్నావా చిన్నమ్మలూ!' ఒళ్ళంతా పులకరింపజేస్తున్న ఆ పలకరింపు ఎవరిదా అని చూస్తూ తాయారు లేచి నిలబడింది. కదలిక అంటూ ఏనాడో మరచిపోయినా కడగంటా ఎండిపోని కాసారంలా తయారయింది తన మనసు. అందులోకి మళ్ళీ ఎవరో రాయి విసిరేరు. తన ఆత్మీయులు, తన పుట్టింటివారు మాత్రమే పిలిచే, సూటిగా గుండెలకు తాకే పిలుపు అది. అయిపోయిందనుకున్న జీవనమాధుర్యాన్ని అలలు అలలుగా మళ్ళీ లేపేందుకు ఎవరు, ఎవరొచ్చారు?

ఆ పిలిచినావిడ కిటికిటాల తలుపు లోంచి స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. ఎవరో పెద్దావిడ. వెలిసిపోయిన పట్టు చీరా, నెరిసిపోయిన జుట్టు ముడి. పీటి మాటకేం, ఆ ముఖ కవళికలు పరిశీలించి చూస్తే ఎంతాలోచించినా ఎవరో జ్ఞాపకం రాలేదు తాయారుకి. ఎవరైతేనేం. తనకి కావలసిన మనిషి! వీధి తలుపు తీసి, ముసిలావిడ చేతిలో జిప్ బేగ్ అందుకుంది. 'రండి....లోపలికొచ్చి కూచోండి.'

'ఊహూఁ, నేను అనుకున్నంతా అయిందన్నమాట. కాటికి కాళ్ళు జాపుకు కూర్చున్నదాన్ని, కొత్త మబ్బులేస్తే కళ్ళు కనపడవు. అలాంటిది నేనే గుర్తుపట్టేను గాని ఇంకా వయస్సులో ఉన్నదానివి నువ్వే ఆనవాలు కట్టలేకపోయావన్న మాట.... ఈ కాలపు మనుషులు ఏం మనుషులర్రా! అయితే నేనెవరో నీకింకా నిజంగా బోధపడనే లేదటే చిన్నమ్మలూ!'

ముసిలావిడ ప్రశ్నకి తాయారు అడ్డంగా తలాడిస్తూ జవాబిచ్చింది.

'పోనీ నీకు మా రుక్మిణమ్మ కక్కా గుర్తుందా?'

లేకేం. తాయారు తల్లికి పినతల్లి కూతురు ఆవిడ. ఆ మాటే చెప్పింది.

'ఆ రుక్మిణమ్మకి స్వయంగా పిన్నత్తగార్ని.... పోనీ ఇంకోలా చెబితే నీకు తెలుస్తుందేమో మీ సీతారాం మావయ్య రెండో బావమరిది లేడూ.... అతనికి....'

తాయారుకి ముసిలావిడ ఎలా బంధువో తెలుసుకోవాలని ఏంలేదు. పుట్టింటివారికీ తనకీ ఏనాడో బంధుత్వాలు పుటుక్కున తెగిపోయాయి. నా అన్న మనిషి

ఇన్నాళ్ళకి మళ్ళీ తన గడప తొక్కిందీ. ఏదో ఒకటి అనకుండా పనికట్టుకుని ఎందుకొచ్చి పలకరిస్తారు మనుషులు.... ఎవరైతేనేం తన పుట్టింటి తరపు మనిషి. 'నీకు మూడేళ్ళున్నప్పుడు మీ అమ్మ నిన్ను తీసుకుని రామతీర్థాలు వచ్చింది. అప్పుడు మేం అక్కడే ఉండేవాళ్ళం. వస్తూనే మీ అమ్మ బయట చేరింది. ఆ మూడురోజులూ నువ్వు నా పక్కలోనే పడుకున్నావు. అమ్మమ్మా అమ్మమ్మా అని నన్ను క్షణం ఒదుల్తేనా? అంతా మరచిపోయి ఉంటావు. ఎప్పటి మాట! మళ్ళీ నీ పెళ్ళికి కాబోలు వద్దామని అంతా సిద్ధం చేసుకున్నాం. తెల్లారు ఝామున బయల్దేరుదామనుకుంటే ముందు రోజు రాత్రి మా తాతగారికి నూట నాలుగూ. ఇంకేం వస్తాం చెప్పు? అన్నట్టు సుబ్బలక్ష్మి పెళ్ళికి నువ్వు రాలేదేమె అమ్మలూ?'

ఆ మాటకి జవాబు చెప్పలేక వచ్చిన మనిషికి ఏదైనా కలిపి తెద్దామన్నట్టు వంటింటి వైపు మొహం తిప్పుకుని ఇవతలికి వచ్చేసింది తాయారు. సుబ్బలక్ష్మి తనకి మరీ దగ్గిరది కాకపోవచ్చు. కాని ఆమె పెళ్ళి జరుగుతున్న సాలూరుకీ తన ఊరికీ రూపాయి పావలా బస్సు టిక్కెట్టే దూరం. అవుగాక పెళ్ళికి తామందరం బయల్దేరుతున్నామనీ, లగ్గం వేళకైనా రమ్మనీ, అమ్మ మరీ మరీ కబురుచేసింది. ఈవిధంగానైనా తన వాళ్ళనందర్నీ ఓసారి కళ్ళతో అయినా చూసుకోవచ్చునని సరదా పడింది తాయారు. ఆ కారణంచేతే. అదెంత మాత్రం వల్లకాదని కొట్టిపారేశారు అత్తారి తరుపువారు. ఇదే ఎనిమిదేళ్ళ క్రితం అయితే రెండ్రోజులు భోజనం మానేసి ఏడుస్తూ కూర్చునేదితాయారు. మనసు చేసే మారాముని మాత్రం అప్పుడప్పుడు ఆరికట్టలేక పోతోందిగాని గృహ నిర్వహణలో మునిగిపోయి కష్టాలు పైకి కనబడకుండా లోలోనే ఖైదుచేయడం ఎప్పుడో నేర్చుకుంది తాయారు. అందుకే ఎంత ఉన్న వాళ్ళయినా వంటమనిషిని పెట్టుకోవ్వలేము.

'అయితే సుబ్బలక్ష్మి పెళ్ళి చూసుకుని మీరిలా వస్తున్నారన్న మాట.'

'ఊ. మరే నువ్వింత దగ్గర్లో ఉన్నావని మీ అమ్మ చెప్పగానే మరి నాకుండబట్టింది కాదు సుమా!''

'దొంగ' అని అనగలుగుతున్నాము కానీ, అర్థం తెలిసిన వాళ్ళెంత మందివున్నారు మనలో? అవుసరాన్ని బట్టి దొంగతనం చేసే వ్యక్తికంటే నిలువు దోపిడీ చేసే మనుషుల్ని ఏమనాలి?

'మిమ్మల్ని చూస్తూ మీ మాటలు వింటూంటే మా వాళ్ళందర్నీ మళ్ళా కలుసుకున్నట్టే ఉంది అమ్మమ్మగారూ! ఇదండి. కాఫీ తీసుకోండి.'

'వద్దు చిన్నమ్మలూ.... మరోలా అను కోకు. మా సుందరరాముడికి నెలలు నిండేయి. ఇది అయిదో కానుపు. ఇదివరకు నలుగురూ ఆడపిల్లలే. 'ఈసారైనా కుల దీపకుణ్ణి యియ్యి తండ్రీ. నీ పేరు పెట్టు కుంటాం' అని ఆ వెంకన్న పేర ఉగ్ర శనివారాలు చేస్తున్నాను. కాఫీ, అన్నం. రొట్టె ఇలాంటి వేవీ ముట్టుకోను. కాఫీ చల్లారి పోతుంది. నువ్వు తాగెయ్యి అమ్మా....'

ముసలావిడ భోజనం పేరెత్తగానే తయారుకి దైవికంగా ఎంత ఆపద తప్పిందో జ్ఞాపకం వచ్చి గుండె గతుక్కు మంది ఎప్పట్నుంచో రాకపోకలు లేవనే మాట అటుంచి అరునెలలపై బొత్తిగా తన పుట్టింటి వారికి పచ్చగడ్డి వేస్తే భగ్గు మంటోంది. అన్నీ ముందు ఏర్పాటు చేసు కున్నట్టు ఈవిడగారు శనివారం, అందులో ఇంట్లో ఎవరూ లేనివేళా రావడం ఎంత అదృష్టం?! అయినా ఊరుకోలేక అంది:

'మీరిలా అంటే నేనేం చెప్పను అమ్మమ్మగారూ! ఈ వీధి చివర మంచి అరటిపళ్ళు దొరుకుతాయి. తెస్తాను. పోనీ అవైనా తిని ఇన్ని మంచి నీళ్ళు తాగండి. పెద్దవారు అభిమాన పడి వచ్చారు.'

'బాగుందే. ఇంత దూరం వచ్చాక నిన్ను చూడకుండా వెళ్ళడానికి నా మనసు ఒప్పుద్దా? పళ్ళు కూడా నిషిద్ధమేగాని ముసిలి ముండని. ఉండలేను. వెళ్ళే టప్పుడు తిని మరీ వెడతానులే!"

'అదేమిటి, అప్పుడే వెళ్ళిపోతారా?'

"లేదే అమ్మలూ. నాకూ ఉండాలనే ఉందిగాని అయిదింటికి అక్కడ ఉంటా నని చెప్పి మరీ వచ్చాను. రాత్రిరైలు అందుకోవాలి మళ్ళీ.... మన వాళ్ళతో కలిసి వెళిపోతే సుళువుగాని మళ్ళీ నేనొక్కర్తెనీ అంతదూరం రైలు ప్రయాణం చెయ్యగలనా? ఇప్పుడు మూడున్నరకి ఏదో బస్సు ఉందిట కదూ!'

తాయారు గోడ గడియారం చూసింది. మూడు దగ్గిర నాలుగులోగా ఎలాగా తన అత్త మామలు వచ్చేస్తారు. ఈ లోగా ఈవిడగారు వెళ్ళిపోవడమే నయం.

ముసలావిడ పెరట్లోకి వెళ్ళి వచ్చి, చేడెడు నీళ్ళు తోడుకుని మొహం కడు క్కుని, కడుపు పట్టినన్ని మంచి నీళ్లు తాగేసింది. ఈ లోగా ఆవిడకి అరటిపళ్లు తెప్పిద్దామని తాయారు డబ్బులకోసం తెగ వెతికింది, మొగుడి కోటుజేబులో ఎప్పుడూ చిల్లర ఉంటుంది, ఆ కోటేలేదుగాని! అత్త గారి గదిలో డ్రాయర్లో కొంతయినా దొరక్కపోదు, ఆ గదికే ఆవిడ తాళం వేసిందిగాని. ఇంటికొచ్చిన తనవాళ్ళ మనిషికి చేతిలో ఓ అండయినా పెట్టిపంపని తనదుస్థితికీ అస్వతంత్రతకీ తలకొట్టేసి నట్టయింది తాయారుకి.



"ఎంతసేపూ నాగురించేగాని నీ మాటే అడగలేదు. నీ మొగుడికి ఆ మధ్య మలేరియా వచ్చిందనుకున్నారు. ఇప్పుడు కులాసాయేనా? మీ మామగారికి కంటి చూపూ వినికిడీ బాగున్నాయా? మీ అత్తగారు నిన్ను సరిగ్గా చూసుకుంటుంది కదూ? అవునూ, మీ పిన్నత్తగారి అమ్మాయి కిప్పట్లో పెళ్ళిచెయ్యరా యేం? అన్నట్లు మీ ఆయన....' అడ్డూఆపులేని ముసలావిడ మాటలకి అవునూకామూ అని ఏదో యాంత్రికంగా జవాబు చెబుతోందేగాని - ముసలావిడ ద్వారా తనకి తెలియవలసిన భోగట్టాలు చాలా ఉన్నాయి మరి.

'కేటరేక్ ఆపరేషన్ అయ్యాక నాన్న ఎడంకన్ను సరిగ్గా కనబడుతోందా? మునపట్లా కొన్ని గంటలయినా పేపరు చదువుకోగలుగుతున్నారా? రెండో వదిన కొంచెమైనా మారి ఒక్కపూటయినా ఇంట్లో పనులు చక్కబెడుతుందా? అన్నట్టు అమ్మ కీళ్ళ నొప్పులు సర్దుకున్నాయా? బుచ్చెన్నయ్య ఇంటర్వ్యూ ఏమయింది? పెద్ద చెల్లికి పురుడొచ్చే ఉండాలే ఈపాటికి? ఏం పిల్ల? ఎవరి పోలిక? చిన్నచెల్లిని అత్తారి వాళ్ళు వచ్చి చూసుకున్నారు. నచ్చిందో లేదో రాశారా? మా యింట్లో దొడ్డి దగ్గరికి పున్నాగచెట్టు ఉండాలి. ఎప్పట్లా గుత్తుగుత్తుల పువ్వులు పూస్తోందా? మా వీధి చివర సుబ్బారావుగారింట్లో నెమలిని పెంచేవారు. ఇంకా ఉందా? మా ఊళ్ళో నేనున్నప్పుడు రెండు సినిమా హాల్సు ఉండేవి. ఇప్పుడెన్నున్నాయట? మా ఊరికవతల....'

ఇలా వెళ్ళిపోయింది ప్రశ్నల పరం పర. ముసలావిడటి కొన్నికే జవాబులు చెప్పింది

'ఏ నాడయింది చిన్నమ్మలూ నేనా ప్రాంతాలకు వెళ్ళి? ఏదో ఆయిన వాళ్ళం కనుక పెళ్ళిలో కలిసినా ఉన్న కాసేపూ ఓ చోట కూచున్నాం. మీ అమ్మప్రాణం పెట్టిందనుకో... ఏమిటో అప్పటి అభిమా నాలే వేరు!'

తాయారుని ఉన్నట్టుండి ఓ అనుమానం కలవర పెట్టింది. తన యీ అత్తింటి కోత మాటవరుసకయినా అమ్మ చెప్పలేదా? మళ్ళీ అంతలోనే జవాబు చెప్పుకుంది. అమ్మ విందుకుందలాంటి మనిషి. ఎందుకు చెప్తుంది? తను కూడా ఫలానావారి అమ్మాయి అనిపించుకోవాలి. అందుకనే పైకి తెలకూడదు ఇన్నాళ్ళకి తన కష్ట సుఖాలు చెప్పుకునే మనిషి ఒకర్తి దొరి కినా, ఆ కారణంచేతే. ఏ చికాకులూ లేనట్టే తప్పించుకుని జవాబులు చెప్పింది. తను. అడిగాక యీ ముసలావిడ మళ్ళీ అమ్మని తలుసుకుంటోంది. తన పరిస్థితి బొత్తిగా హీనమై పోతోందని తెలుసు కుంటే ఆ తల్లి ఎంత తల్లడిల్లిపోతోందో! ఆవిడకి ఉన్న బాధలు చాలకనా? 'మీ వాళ్ళందర్నీ చూపి, నాలుగు రోజులు నర దాగా గడపి మరీ వెళ్ళాలకుంటిగాని ఇప్పుడు కుదరదే అమ్మలూ! మళ్ళీ ఎప్పుడేనా వస్తాను. నీ పిల్లలు బళ్ళోకి వెళ్ళారనికదూ చెప్పేవ్? అప్పుడే అంత పెద్ద వాళ్ళయ్యా రంటే గుండకక్కాగట్టాలు! ఇదిగో ఇలా మీ అమ్మమ్మ వచ్చిందని చెప్పి ఇద్దరి చేతిలో నా పేరుగా చెరో రెండ్రూ పాయిలూ పెట్టు''

తాయారు వద్దంటున్నా వినకుండా ముసిలావిడ నాలుగు రూపాయి కాగితాలు ఆమె చేతిలో పెట్టింది. సంచీ పట్టుకు లేచి నిలబడింది 'వేళ అవుతున్నట్టుంది. ఇంక నే వెడతానే చిన్నమ్మలూ.... ఈ వీధి చివరే రిక్షాలు ఉన్నాయి. ఎక్కి బస్ స్టాండ్ కి పోతాలే' డబ్బు చేతిలో పడగానే లేని ధైర్యం వచ్చింది.

'బాగుంది అమ్మమ్మగారూ! ఇలా వచ్చి అలా వెళ్ళిపోయారంటే మా ఆయ నకీ అత్తగారికీ నేనేమని జవాబు చెప్పను ఉండమంటే ఉండరు గదా! పోనీ ఏదైనా వేడివేడిగా చేసి పెడదాం అంటే వచ్చి మంచి నీళ్ళయినా ముట్టుకోనంటున్నారు. పెద్దవారు. మీకు నేనేం చెప్పను! ఒక్క పదినిమషాలు అలా ఆ పడక్కుర్చీమీద కూచోండి. ఇలా పెరట్లోంచి వెళ్ళి పక్కింటి పిల్లాణ్ణి కేకేసి, పళ్ళు తెప్పి స్తాను. వినకుండా వెళితే నా మీద ఒట్టే' తాయారు పెరటి తలుపు తీసుకుని రోడ్డె క్కింది. ఇదివరకు ఒక పావలా దొరు కుతే చాలు అనుకుంది. ఇప్పుడు నాలుగు రూపాయిలు చేతిలో పడింది. బాగుండదని అలా అందిగాని తనకి సాయంచేసే పక్కింటి కుర్రాడెవరు గనక! ఎండమండి పోతోంది. ఎక్కడా చీమ చిటుక్కుమనడం

లేదు. ఇంటా బయటా తనే నౌకరు. తన మాట కడుపున పుట్టిన పిల్లలే వినరు! అదృష్ట వశాత్తూ పెరటి రోడ్డున ఓ ఖాళీ రిక్షా కనబడితే దాన్లో ఎక్కి కూచుంది తాయారు. పెద్ద బజారుకు రానూ పోనూ రూపాయికి మాట్లాడింది. అక్కడ పళ్ళ దుకాణంలో ఒక ఏపిలూ రెండు మామిడి పళ్ళూ కొంది. రెండున్నర అయింది. ఇంకా అర్ధరూపాయి మిగిలింది. ముసలావిణ్ణి బస్‌స్టాండ్‌కి చేర్చడానికి అర్ధ రూపాయి యిస్తానని రిక్షావాణ్ణి ఒప్పించి అరగంటలో పళ్ళతో ఇల్లు చేరింది తాయారు. ఈసారి వీధి గుమ్మాన వచ్చింది'

'అమ్మమ్మగారూ తలుపు తీయండి!'

తలుపు తీసే ఉండడం చూసి తాయారు గతుక్కుమంది. లోపలికి వెళ్ళి చూస్తే పడక్కుర్చీ మీద ముసలావిడగాని పక్కని సంచీగాని లేవు! రెండు నిమషాలు ఇల్లంతా వెతికి ఆవిడ ఎక్కడా కనబడక. ఏమయిందో అంతుపట్టక, రిక్షావాడికి ఏదో చెప్పి పంపేసి. పెరటి తలుపూ వీధి తలుపూ వేసి పడక్కుర్చీలో ఇలా కూలబడిందో లేదో ఏదో అనుమానం ఆమెని వేధించి లేచి నిలబడింది.

దూరంగా ఉంది గనుకా.ఆ ప్రాంతాల్లో పగటిను దొంగతనాలు మామూలే గదా.

ఇంట్లో ఉండి వీధివైపు కూచున్నా సరే. వంటింటికి తాళం వేసుకోవడం వాళ్ళకి మామూలు దానికి తాళం వేశానో లేదో అని పరిగెత్తి చూసింది తాయారు. కాఫీ కలిపి ఇవతలికొచ్చాక అలవాటు ప్రకారం తను వేసేసింది నయమే! లేకపోతేబిందెడు వెండి సామాన్లు! బంగారపు పూజా విగ్రహాలు! ఇక గాద్రెజ్ అల్మారా, పట్టుబట్టల కావిడి పెట్టే మావగారి గదిలో ఉంటాయి అదృష్ట వశాత్తూ ఆ రోజు అత్తగారు ఆ గదికి కూడా తాళం వేసింది. ఇక తాళం లేనిదీ అందుబడిలో ఉన్నదీ శ్రీవారి గది ఒక్కటే! తాయారు పరుగు పరుగున ఆ గది చేరింది. అంతే ఆమెకి నోట మాట రాలేదు! తననీ నమ్మించినట్టే ఏ దూరపు బంధువునో అని చెప్పుకుని ముసిలావిడ సుబ్బులక్ష్మి పెళ్ళికి హాజరయి ఉంటుంది. అక్కడ తన వివరాలన్నీ నేర్పుగా సేకరించి ఉంటుంది. ఎవరూ లేనప్పుడూ ప్రవేశించి ఈ విధంగా కొంపముంచింది. ఎవరైతేనేం. మహాకావిమనిషి! టేబిల్ మీద ఉండవలసిన ట్రాన్సిస్టరు లేదు.

చెయిన్ తెగిపోయిందని ఆయన డ్రాయర్లో పడేసిన వాచీ లేదు.

వదులయిందని పై డ్రాయర్లో ఉంచిన అరతులం ఉంగరం లేదు.

లాల్చీకి ఉండవలసిన నాలుగు బంగారం గుండీలూ లేవు.


దానికి ఎప్పుడూ తగిలించి ఉండే పార్కరు పెన్నూలేదు! ఇంకా ఏమేం ఉండాలో నెమ్మది మీద జ్ఞాపకం చేసుకుంటే క్రమంగా తెలియవచ్చునేమోగాని తాయారుకి వెంటనే గుర్తుకు వచ్చిన పోయిన వస్తువుల లిస్టు అంతే. నిప్పులు కురుస్తున్న ఎండలో కాళ్ళకి జోడైనా లేకుండా అంత పొడుగు వీధిలో అటూ ఇటూ పరిగెత్తింది తాయారు. అడగడాని

కోల్డ్ ఎఫెక్ట్

మొదటివాడు: కాశ్మీరులో చలి చాలా ఎక్కువగా ఉంటుంది. క్రిందటిసారి నేను కాశ్మీరు వెళ్ళినప్పుడు సిగరెట్ కాల్చుదామంటే చలికి అవి వెలిగి చచ్చేవికాదు'' అన్నాడు

రెండవవాడు: దానికేముంది. నేను వెళ్ళినప్పుడు, మేము మాట్లాడుకునే మాటలు మా నోట్లోంచి మంచు రూపంలో వచ్చేవి మా మాటలు తెలుసుకోవాలంటే, మేము మళ్ళీ ఆ మంచుని నెప్పబెట్టి కరిగిన తరువాత ఆ మాటలు తెలుసకొనే వాళ్ళం.

—రంకిరెడ్డి రాము, కాకినాడ-౩.



కైనా పిట్ట పురుగులేదు. ఆ ముసిల్ది ఆ చుట్టు పక్కల లేదు. ఎవరైతేనేం, మా చలాకీ మనిషి!

ఆముసిలావిడ ఎదురుగుండా తాగుతే ఏం బాగుంటుందని వదిలేసింది. ఆ బల్లారి పోయి మీగడ కట్టిన కాఫీ తాయారు ఎప్పుడో పారబోసేసింది. తలనొప్పి బుర్ర బద్దలై పోతోంది. ఎండలో రెండు సార్లు తిరిగి వచ్చిందేమో కనీసం మొహం కడుక్కుని ఇన్ని మంచినీళ్ళు తాగితేగాని ఆమె ప్రాణం నిలబడేటట్టు లేదు. అయినా తాయారు ఆ పడక్కుర్చీలోంచి కదల్లేదు. పైన ఫేన్ మాత్రం ఫుల్ స్పీడ్‌లో పెట్టేసింది. తన బుర్రలో ఆలోచనలు అంత కంటె ఎక్కువ వేగంతో చిత్రంగా తిరుగు తున్నాయి. తన మొగుడి ఖరీదైన వస్తువులు పోయాయనే చింతకంటె తనెలా సంజాయిషీ యిచ్చుకోవాలనే చింతే ఆమెకి ఎక్కువై పోయింది. కుర్చీలో మేకుకి పట్టుకుని చీర చింపుకుంటే తన అశ్రద్ధకి మూడు రోజులు సాధించింది అత్తగారు. గాజు గ్లాసు చెయ్యిజారిపోతే వీపు చిట్ల గొట్టేడు మొగుడు గారు. ఎంత లేదన్నా పోయిన సరుకు విలువ రెండు వేలు దాటు తుంది తనని బతకనిస్తారా వీళ్లు? 'వీధి గది తీసి ఉంది, అన్నీ పైన ఉన్నాయి.

జాగ్రత్త' అని హెచ్చరించి మరీ సిని మాకి వెళ్ళేదే తన పెనిమిటి—ఇంట్లో దొంగ పుంచి పైన రిక్షాలో తిరిగేనని చెబితే తన ప్రాణాలు దక్కేనా? అదృష్ట వశాత్తూ మంచి ఎండవేళ అయి....ఎవరూ చూడ్డం జరగలేదు. ఇలా ఎవరో తన పుట్టింటి మనిషినని చెప్పి పుట్టి ముంచిందని చెప్ప వలసిన అవసరం ఏముంది? వీధి తలుపు పొరపాటున వెయ్యడం మరచి పోయా ననీ, నిద్ర పట్టేసిందనీ బొంకి సులువుగా నమ్మించవచ్చు. ఎలాగా తనకి శిక్ష తప్పదు గనక. వాళ్ళు హృదయంలేని వాళ్ళు గనక ఏం చెప్పినా తప్పులేదు. ఇంతకీ ఆవీధిలో దొంగతనాలు అరుదు గనకనా.... మొన్న మొన్న ఏమయిందని... ఆపక్క ఇంట్లోనే.

మళ్ళీ పదేళ్ళయి ఇంట్లో పనిచేస్తున్న మనిషి. పొక కాలి పోయిందనీ వంద రూపాయిలు అడ్వాన్సు ఇమ్మనీ కడుపూ కాళ్లూ పట్టుకు బతిమాలింది. వాళ్లు ఇవ్వ లేదు. ఇంటావిడ తలంటు కుందామని దుద్దుల జత తీసి ఎక్కడో పెట్టిందిట. మరి కనపడలేదు పనిమనిషే తీసి ఉంటుందని తన్నింవారు. పోలీసులకి అప్ప చెప్తామని బెదిరించారు పని మాని పించేశారు. పోయిన వస్తువు మాత్రం దొరకలేదు. ఇంకా పరిశోధిస్తున్నారు.

జ్ఞాపకం వచ్చిన పక్కింటి దొంగ తనం కథ-ఎందుచేతోగాని తాయారు మన సులో అనేక అనుబంధపు ప్రశ్నలన్నీ లేవ దీసింది వారం రోజుల పాటు కన్నీళ్ళు పెట్టుకున్న తోటి ఆడమనిషి పిల్లాపాపల్తో చూరులేక అల్లలాడి పోతున్నామని చెప్పినా పక్కింటావిడ మనసు కరగలేదు. పోనీ చేతిలో సొమ్ము లేదా అంటే ఆ వారం లోనే నూట ఏభై పెట్టి కొత్తరకం 'కాలీ సింథ్' చీర కొనుక్కుంది. పనిమనిషే దుద్దుల జత దొంగిలించి ఉంటుందని తాయారు నమ్మకం దొంగతనం ఎంత తప్పయినా పనిమనిషి దొరకకుండాఉంటే ఎంతో బాగుణ్ణు అని తాయారు వెయ్యి

14కారెట్

ఎర్ర బంగారం

● (ఇది ప్రజల దగ్గర ఎంత వుంటే అంత గొప్ప.)

దేవుళ్ళకి మొక్కుకుంది. ఆ తీగెతో డొంకంతా కదిలింది. ఎంత అవసరం లేకపోతే, పాపం మసిల్ది, ఎండవేళ, ఎన్నిటికి తెగించి, ఎంతో నేర్పు ప్రదర్శించి, ఇంత సాహసానికి వొడిగడుతుంది?-అనే ప్రశ్న ఆమెని నిలదీసింది. అయితే అవసరం ఉన్నంత మాత్రాన అక్రమ మార్గాన సొమ్ము సంపాదించడం నేరం కదా? కాక పోవడమేం. తప్పకుండా నేరమే! కాని. అవసరం లేకపోయినా అక్రమ మార్గాన సొమ్ము సంపాదించడం అంతకంటె పెద్ద నేరం కాదా?

రెండు వేల పైచిలుకు సొమ్ము—తన భర్తది-క్రమంగా తన పిల్లలకి సంక్రమించేది-తన కళ్లెదురుగా చెయ్యి జారి పోతే తనకెందుకు సానుభూతి కలగలేదో తాయారుకి క్రమక్రమంగా అర్థ మౌతూ వచ్చింది. అత్త మామలకి తన భర్త ఒక్కడే కొడుకు. శ్రీవారికి - పిత్రార్జితం రెండు ఇళ్ళు కాక-ముప్పై అయిదేళ్ళు రాకుండానే-నెలకి పదిహేను వందలు తెచ్చే ఉద్యోగం. తనకో ఆడపిల్లా మొగ పిల్లాడూను. రెండో పురిట్లోనే తనకి ఆప రేషన్ చేయించేశారు యింకేటి సరిచూపి కన్ను చెదరగొట్టుకున్నాడు గనకనే తన తండ్రి ఆఫీసులో లంచం తిని, ఆ పదివేలూ కట్నంగా ఇచ్చి అల్లుణ్ణి కొనుక్కున్నాడు. నిజానికి ఆఫీసరు తినే లంచానికీ అబ్బాయి పుచ్చుకునే కట్నానికీ ఏం తేడా ఉంది? అసలు అక్రమ మార్గంలో ధనం సంపా దించగల వాళ్ళే పెద్ద ఎత్తున కట్నాలు పోసి భారీ ఎత్తున పెళ్ళిళ్ళు చెయ్యగలుగు తున్నారు. ఇంతకీ తన తండ్రి అమ్ముడు పడ్డాడే గాని కొనుక్కున్నది ఎవరని? పెళ్ళిళ్లు చెయ్యవలసిన మొగపిల్లలూ యింకా గంపెడు సంతానమున్నా ఉన్న పాటున తమ యావదాస్తీ నాన్న రాసి ఇచ్చినా అత్తమామల దాహం తీరదు.

దొంగ అనేవాడు రాత్రిపూట వచ్చి దోచుకుంటాడు. సొమ్ము పోయిన వాళ్ళు

22కారెట్

పచ్చ బంగారం

● (ఇది ప్రజల దగ్గర ఎంత ఎక్కువుంటే అంత ముప్పు.)

నెత్తీ నోరూ బాదుకుంటారు. దొరక్క పోతే ఒక్క ఏడుపు ఏడ్చి ఊరుకుంటారు. అల్లుడనే గజదొంగ బాధ ఒక్కరాత్రి దోపిడీతో, ఒక్క ఏడుపుతో తీసేది కాదు. నిద్ర ఒవలని సంఘం ముద్రవేసిముందుకు పంపే పెద్దలంతా హర్షించి అక్షింతలు వేసే పట్టపగటి పబ్లిక్ బడాచోరు అల్లుడు గారు. ఆ విధంగా పెళ్ళయిన దగ్గర్నుంచీ నాన్న కష్టాలు ప్రారంభమయాయి.

'మాకు ఒక్కకొడుకు. ఏ ముద్దూ ముచ్చట్లూ తీరినా వాడివల్లనే' అన్నారు అత్తగారు. 'మీకు ఒక్క కూతురు. ఏ వ్యాపారం చేయించినా దాని ద్వారానే' అన్నంత తేలికగా.

ఇంత లక్షాధికారీ పాపం తన భర్త అంతకుముందు పెసనలుతోనే రాసుకునే వాడేమో తనవాళ్ళు పార్కురు పెన్నిస్తే గాని గతిలేకపోయింది. అంతకు పూర్వం మరి చొక్కా విప్పుకు తిరిగే వాడేమో ఒకళ్ళు బంగారు గుండీలు బహూకరిస్తే గాని దిక్కుతోచినట్టు లేదు. పాతికేళ్ళు వచ్చినా ఏనాడూ టైం చూసే అవసరం స్వయంగా కలగలేదు కాబోలు తన వాళ్ళ చేతిమీదుగా వాచీ దానం పడితేగాని అలక తీరలేదు. ఉంగరం అందుకుంటేగాని పెద్ద పండుగకు వెళ్ళలేదు. వెయ్యి రూపాయిల పైగా సంపాదిస్తున్నా తనకి తానుగా ట్రాన్సిస్టరు కొనుక్కోలేనివిదరిద్రుడాయన. ఇష్టమైతే వేడుకలు.... కాకపోతే ఏడుపులు ఏ పిల్లనిచ్చిన వాడయినా ఎన్నాళ్ళు ఈ విలువు దోపిడీ అంగీకరిస్తాడు? అదేమంటే విప్లవం... ఎదిరిస్తే విద్రోహం. అందు కనే తన వాళ్ళకీ వీళ్ళకీ యిటీవల యింతటి విరోధం.

ఒక రకం దొంగాట ఉంది. దొంగ ఎవరైతే ముట్టుకుంటాడో వాళ్ళందరూ కూడా దొంగలై పోయి. మిగిలిన వాళ్ళని పట్టుకోడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. అందర్నీ దొంగలుగా మార్చందే ఈ ఆట ఆగదు. అలా ఉంది నేటి సంఘం. దొంగల్ని ఎదిరించలేక, వాళ్ళకి దొరికి పోయిన తనలాంటి వాళ్లు కూడా దొంగలు కాక ఏమౌతారు?—అనుకుంది తాయారు. ఆమె గడియారం వైపు చూసింది. వాళ్లొచ్చే వేళయింది ఆమె తనువు ఏడుస్తోంది. మనసు నవ్వుతోంది.... ఆ చిత్ర పరిస్థితిలో ఆమెకాముసిలావిడ గుర్తు వచ్చింది.

పాపం ఆవిణ్ణి అనుకోడందేనికి! తన మొగుడు తన తండ్రి దగ్గిర ఏవేవి కొట్టే వాడో యించుమించు అవే కొట్టేసింది. ఎలాంటి దైతేనేం ఆ ముసిల్ది తన ఆత్మీయురాలు!



కె. రామలక్ష్మి

(గతసంచిక తరువాయి)

"అన్నం వద్దు పడుకుందాం!" అంటూ పడక గదికేసి నడిచాడు. తూలు తున్న అతగాడిని నడిపించుకు వెళ్ళింది స్వర్ణముఖి.

పనిపిల్ల గబగబ గది సర్దేసింది. లైట్లు ఆర్పేసింది.

గేటు దాటి కార్లు వెళ్ళేసరికే—మేడ హాలు చీకటిపడిపోయింది.

మంచంమీద బలవంతాన కూర్చోపెట్టి అన్నం కలిపి తీసుకొచ్చింది. తినే మూడ్‌లో లేడు రావు. తాగిన అతని మనస్సు ఎప్పుడో మూసుకు పోయి వున్న మనస్సులోని కిటికీలని తెరుస్తూంది. ఏవేమిటో మాట్లాడుతున్నాడు. వాటికి బదులు చెప్తూనే అన్నం తినిపించాలని చూసింది స్వర్ణముఖి. చివరికి అతగాడికి ప్రాణం విసిగి 'పెళ్ళాంలాగే నువ్వు పీడిస్తే ఎలా స్వర్ణా. రా, ఆ కంచం అలా పారెయ్" అంటూ ఆమె చేతిలోని కంచం లాక్కుని గిరాటువేశాడు. ఖంగుమన్న ఆ చప్పుడు విని పరుగెత్తి వచ్చింది సుబ్బ లక్ష్మి.

సీరియల్

"కంచం తీసెయ్. అన్నీ శుభ్రంగా ఎత్తు'' అంది స్వర్ణముఖి.

సుబ్బలక్ష్మి కంచం ఓ చేత్తో పట్టుకుని నేలమీద చిందరవందరగా పడిన మెతుకులన్నీ ఏరింది రెండో చేత్తో.

మంచంమీద వాలిపోయాడు రావు. అతని కాలి జోళ్ళు విప్పి, చొక్కా విప్పి స్టాండుమీద వేసింది స్వర్ణముఖి. "నాకూ ఏం అక్కరలేదు. వెళ్ళి తలుపులు వేసుకో" అని పనిపిల్లని పంపేసింది స్వర్ణముఖి.

పెద్ద లైట్ ఆర్పి చిన్న లైటు వేసింది. ఆ చిరు చీకటి వెల్గులలో స్వర్ణముఖి పడక గది ఎంతో ప్రశాంతంగా అందంగా ఉంది.

తెల్లని దుప్పటితో పడక పాల కడలి లాగా వుంది. రెస్ట్‌లెస్‌గా కదులుతూ దాని మీద రావు విశ్రాంతి నెరుగని కెరటంలాగా ఉన్నాడు.

నవ్వుకుంటూ లేచి స్వర్ణముఖి పిగ విప్పింది. పొడుగాటి జుట్టు చిక్కు తీసుకుని వాలుజడ వేసుకుంది, కట్టిన చక్కని చీర విప్పి స్టాండుమీద వేసి బీరువాలోంచి నైట్‌గౌన్ తీసుకుని బాత్‌రూంలోకి వెళ్ళింది.

హాయిగా స్నానం చేసి నైట్‌గౌన్ వేసుకుని వచ్చేక కూడా రావు యింకా నిద్రకి ఒరగలేదు.

అతని పక్కలో కూర్చుంటూ "ఏం యీ రోజు యింకా నిద్ర రాలేదా?'' తల సవరిస్తూ అడిగింది.

"ఏదీ నువ్వు నా పక్క లేందే నిద్ర ఎలా వస్తుంది? నీ గుండెలమీద తల పెట్టుకుని నీఉచ్ఛ్వాసనిశ్వాసాలు వింటూ హాయిగా నిద్రపోతాను రా. స్వర్ణా ' అంటూ చేయి పట్టి లాగి పక్కమీదకు పడతోశాడు.

''ఉండండి యిప్పుడే వస్తాను." విదిలించుకుని లేచి వెళ్ళి తలుపులు వేసి వచ్చింది స్వర్ణ.

ఆమె నడచి వస్తూంటే అద్దంలో ఆమెని చూస్తున్నాడు రావు. పడక గది చుట్టూ ఉన్న అద్దాలలో వేయి స్వర్ణముఖులు వయ్యారంగా నడిచి వస్తున్నట్టుంది. రమ్మంటూ రెండు చేతులూ జాపాడు రావు. అలాగే అతని కౌగిట ఒడిగిపోయింది స్వర్ణముఖి ఆవేశంతో గట్టిగా కౌగలించుకుంటూ ఆమె తలమీద మెడమీద ముద్దులవర్షం కురిపించాడు రావు.

''యింక చాలు, పడుకోండి" అంది స్వర్ణ.

"అన్నిటికీ చాలు, చాలు అంటావేం స్వర్ణ! యీ జీవితం చాలదు—అనుకున్న ఆనందాన్నంతా అనుభవించడానికి. అసలీ లోకంలో పగటి పూట ఎందుకు— దండుక్క. అంతా రాత్రే వుండాలి.... అంతా యిలా నీ చెంతనే గడపాలి...." మళ్ళీ గట్టిగా కౌగిలి బిగించాడు.

"సరే—అంతా రాత్రే ననుకుంటే సరిపోదా?" అతని ముక్కుమీద ముద్దు పెట్టుకుంటూ అంది స్వర్ణముఖి

"అంటే రేపటినుంచి రేసులూ వద్దు, పేకాటా వద్దు యిలాగే నీ దగ్గిరే ఉండి పోమ్మనా?" చెవులు రెండూ పట్టుకుని స్వర్ణముఖి ముఖం ముందుకి లాక్కున్నాడు రావు.

గలగల నవ్వేసింది స్వర్ణముఖి.

"ఆడదానివంటే నువ్వు. చెప్పక ఆజ్ఞలు జారీచేస్తావు. వేయక చేతులకి సంకెళ్లు వేస్తావు. పడక కాళ్ళకి అడ్డు పడతావు."

"కావాలని మిమ్మల్ని మీ ఆనందం నుంచి దూరం చెయ్యడం లేదుగా. నా ఆనందాన్ని నాకు దగ్గిర చేసుకోవాలని తాపత్రయపడ్డం తప్పు కాదుగా?" అతగాడి జుట్టు తన చూపుడువేలు చుట్టూ మెలి వేస్తూ అడిగింది.

"స్వర్ణా!" గట్టిగా కౌగిలించుకుని చెవిలో అన్నాడు రావు.

"ఏం. దగ్గిర వుండే ఎందుకంత బెంగ?" చిలిపిగా అడిగింది—చెవి పెదవులతో అందుకుంటూ.

"లేదు స్వర్ణా. నువ్వు ఎంత దగ్గిరగా వున్నా యింకా దగ్గిరగా చేర్చుకోవాలని

వుంటుంది. నేను అన్నీ వుండీ లేనివాణ్ణి అనిపిస్తుంది. యీ డబ్బూ, యీ పార్టీలూ, యివన్నీ లేకపోతే నాకు స్నేహితులూ లేరు. ప్రేమా లేదు అనిపిస్తుంది. అలాంటప్పుడే యింకా యింకా తాగాలనిపిస్తుంది." నిట్టూర్చాడు రావు.

"మీరివాళ బాగా అలసిపోయారు. ఎంత వద్దు అనుకున్నా మీ మనసు పోగొట్టుకున్న డబ్బుని గురించి ఆలోచిస్తోంది. అరె గుర్రం తోక్కి కట్టిన ఆ డబ్బుతో నా స్వర్ణకి డైమెండ్ నెకలెస్ చేయించి వుండవచ్చునే అనుకుంటున్నారు అవునా?" అతగాని గుండెమీద తలాన్చి పడుకుంటూ అడిగింది స్వర్ణ

ఆమె వీపు నిమురుతూ అలాగే వుండిపోయాడు రావు పల్చని నైట్ గౌనులోంచి ఆమె చర్మం నున్నగా వెచ్చగా చేతికి సన్నని ఎలక్ట్రిక్ షాకులా తగులుతోంది.

"నువ్వు అడగాలే గాని ఆ డబ్బే కావాలేమిటి నీకు నెక్లెస్ యివ్వాలంటే, రేపు వుదయం జ్ఞాపకం చెయ్యి-సుబ్బారావుకో చెప్పి ఆర్డరు చేయిస్తాను" అన్నాడు రావు.

అంతంగా అతనిపై వంగి గట్టిగా పెదవులని ముద్దుపెట్టుకుంది. "యింత ప్రేమ కురిపించకల్గే యీ పెదవులకి ముద్దే బహుమతి" అంది

"అంతేనా? నేను చాలు అనేదాకా పెట్టుకోవాలి నువ్వు." ఛాలెంజిగా అన్నాడు రావు.

"భారతనారిలా మీరు చాలు అనకపోతే?" నవ్వుతూ అడిగింది స్వర్ణ.

"పోనీ హాయిగా నీ ముద్దులోనే ప్రాణం విడిస్తాను. నీవప్పుడు విషకన్యవి. నేను నీ వలలో. నీ అధరాల మధువులో చిక్కి కూలిపోయే మధుపాన్ని అవుతాను. సరేనా, రా, ఏదీ?"

నవ్వుతూనే ముందుకి వంగింది స్వర్ణ.

యింతలో ఆ నిశ్శబ్దాన్నీ ఆనంద సన్నివేశాన్నీ చీల్చుకుంటూ ఫోను మ్రోగింది. విసుగ్గా లేవబోయింది స్వర్ణ.

"వద్దు తియ్యకు. అదే మ్రోగిమ్రోగి వూరుకుంటుంది." అంటూ ఆమెను బంధించాడు తన చేతుల్లో.

కాని ఫోను ఆగలేదు. మ్రోగుతూనే వుంది.

అతని మీదనుంచి వంగి మంచం పక్క బల్లమీద ఉన్న ఫోను అందుకుంది స్వర్ణ.

"హల్లో, ఎవరు?" విసుగ్గానే అడిగింది

"రావుగారితో మాట్లాడాలి. వారికి యీ లైను అందివ్వండి" అన్నాడు ఫోనులో సుబ్బారావు.

"అయ్యగారు నిద్రపోతున్నారే? ఏమేనా చెప్పాలా?" కుతూహలంగా అడిగింది. నిజానికి అయ్యగారు నిద్రెక్కడ పోతున్నారు? స్వర్ణ మెళ్ళో ముత్యాలతో



ఆడుకుంటున్నారు అతని చేతిని వారిస్తూనే ఫోనులో మాట్లాడుతూంది స్వర్ణ.

ఫోనులో గొంతుక చెప్తున్నది శ్రద్ధగా వింది స్వర్ణ. ఫోను మౌత్‌పీసు ఓ చేత్తో మూస్తూ ''యింటినుంచి ట్రంకాల్‌ట ఆ వైపు యివ్వనా అని అడుగుతున్నాడు మీ సెక్రటరీగారు'' అంది.

''ఇప్పుడా?'' అంటూ ఫోను స్వర్ణ చేతిలోంచి లాక్కున్నాడు.

''హల్లో. రావు హియర్'' అన్నాడు.

''నేను సార్. అమ్మగారి ఫోను. పొద్దుటినుంచి ప్రయత్నిస్తున్నారట యిప్పటికి వచ్చింది యివ్వనా?'' సుబ్బా రావు అడిగాడు.

"చూడు సుబ్బారావు! నేను అలసిపోయాను. అమ్మతో ఆర్గుమెంటు మైగాడ్! యిప్పుడు వినలేను. అంచేత నువ్వు ఏం చెప్తావో చెప్పేసెయ్ ఏం కావాలో చూడు. అంతేగాని యీ అపరాత్రి నాకు తలనొప్పి తెప్పించకు. గుడ్ నైట్!" జవాబుకోసం ఎదురుచూడకుండా ఫోను రెస్టుమీద పెట్టేశాడు రావు.

అదే చేత్తో స్వర్ణని దగ్గిరకి లాక్కొంటూ రెండో చేత్తో బెడ్ లైటు కాస్తా ఆర్పేశాడు. అతగాని భుజంమీద తల ఆన్చుకుని ఒదిగి దగ్గిరగా పడుకుంది స్వర్ణ.

"అమ్మకేం తొందరో. అర్ధరాత్రి ఎందుకో ఫోను!" అనుకున్నాడు సగం స్వగతంగా.

"అలా అని రాత్రంతా ఏమై వుంటుందని ఆలోచిస్తూ వూహిస్తూ గడిపే బదులు ఓసారి మాట్లాడేస్తే పోయేదికా!' చెప్పింది స్వర్ణ.

భుజంమీది ఆమె తలని గుండెలదాకా తెచ్చుకుంటూ—"నేనిక్కడ వున్నానని అమ్మకి తెలిస్తే ఏం బాగుంటుంది చెప్పు!" అన్నాడు.

"అయితే తెలియదనా?"

"అలా అనుకుంటే నాకు తృప్తి" అన్నాడు రావు.

"మీ అమ్మగారు మీకు మళ్ళీ పెళ్ళికి పిల్లని చూశారేమో!' నవ్వింది స్వర్ణ

"నేను మళ్ళీ పెళ్ళి చేసుకోను. నా కా బంధాలు నచ్చవు స్వేచ్ఛగా రెక్కలు విచ్చుకున్నాయి. అలాగే సువిశాలమైన యీ ప్రపంచంలో అన్ని అందాలూ ఆనందాలూ చవిచూస్తూ గడిపేస్తాను. మళ్ళీ పెళ్ళి వద్దు, పిల్లలూ వద్దు, ఊపిరి సలపని స్తబ్ధతా వద్దు."

"మరి ఉన్నవాళ్ళు?"


"వాళ్ళకేం! ఆస్తి వుంది. హోదా వుంది. ఆదుకుందుకు అమ్మ వుంది. యింకేం కావాలి?"

"లాలించే తల్లి వద్దా?"

"ఏం, నువ్వా స్థానం భర్తీ చేస్తావా?"

"నా కంతటి అదృష్టం వుంటే యిలా మీతో ఆరేళ్ళుగా గడుపుతానా?" బాధ ధ్వనిస్తూ అంది.

"గుడ్. అలాంటి పిచ్చి వూహలు పెట్టుకోకు. నువ్వూ పెళ్ళానివైపోతే 'తాగకండీ! డబ్బు తగలేయకండీ' అంటూ ప్రాణాలు తీస్తావు. నువ్వు పెళ్ళానివి కావు. ప్రియురాలివి. అందుకే ఆనందం యిస్తావు. పుచ్చుకుంటావు. మత్తు ఎక్కిస్తావు. మత్తు దింపుతావు. ఆనందతరంగాలలో వువ్వెత్తున లేపి విరుచుకుపడకలవు. నువ్వు దాహ సముద్రానివి. నీ మూడ్ అర్థంకాదు. అదే మంచిది. లేకుంటే చలనం లేని కొలనులో చేపల వేటలా—అసహ్యం పుట్టిస్తుంది. రా స్వర్ణా, రా ప్రియా, అనే నిన్ను యింకోలా వూహించుకోలేను



వేమ....'' ఆవేశంగా అన్నాడు రావు.

''పోనీలెండి, గడిచినన్నాళ్లు యిలాగే గడిచిపోనియ్యండి. నా కింతే చాలు'' అంటూ అతనిలో కలిసిపోయింది స్వర్ణ.

ఆ ప్రశాంతమైన రాత్రిలో, ఆ పడక గది స్వర్గ ద్వారాలు తెరచి ఆనంద తోరణాలు కట్టింది. ఇంకా పూర్తిగా అలసి సొలసిపోతుండానే తొలి కోడి కూసింది.

వాడిన పువ్వులాగా స్వర్ణ పడుకుంది. ఒక చెయ్యి నిర్లక్ష్యంగా ఆమె వక్షస్థలం మీద పడేసి తన పంతం నెగ్గిన పసివాడిలా పడుకుని నిద్ర పోతున్నాడు రావు.

తెల్లవారి ఎనిమిది గంటలైనా అమ్మగారు లేచి రాకపోవడంతో చప్పుడు చేయకుండా మేడమీద పడకగది దగ్గరకి వెళ్ళింది స్వర్ణ పనిపిల్ల సుబ్బలక్ష్మి. నెమ్మదిగా తలుపు కొంచెం తెరచి సందులోంచి లోపలికి తొంగి చూసింది.

రావు ఒత్తిగిలి పడుకుని వున్నాడు.

అతని వీపున బల్లిలా కరచుకొని పడుకుని గాఢంగా నిద్రపోతోంది స్వర్ణ.

సుబ్బలక్ష్మి చిరునవ్వు నవ్వుకుని తెరచినంత నిశ్శబ్దంగానూ తలుపు జారవేసి కిందికి దిగి పోయింది.

2

ఉదయం పూట శాంతి వనంలో పని పాటలు చురుకుగా సాగుతున్నాయి. పని వారితోపాటు పెదపిల్లలు కూడా పనులు చేస్తూ తిరుగుతున్నారు తొమ్మిది గంటలకి కాని స్కూలు ప్రారంభం కాదు. ఈలోగా పని పాటలు ముగించి క్లాసులో హాజరు కావడానికి సిద్ధంకావాలి పిల్లలంతా అందుకని స్వామీజీ సర్వసాధారణంగా ఆశ్రమంలా వున్న వనంలోనే ఉపధ్యాయి వర్గానికి చిన్న చిన్న యిళ్ళు కట్టించారు. చూడడానికి పాకలే అయినా చాలా సదుపాయంగా ఉంటాయి. ప్రతి యింటి ముందూ చిన్న తోటా, వెనక చిన్న బావీ ఉన్నాయి. పైనుంచి వచ్చే ఉపాధ్యాయులు తక్కువే అని చెప్పుకోవచ్చు. వీలైనంత వరకు గురుశిష్యుల మధ్య సాన్నిహిత్యం పెంపొందాలంటే ఒకేచోట ఉండడం కూడా అవసరం అని నమ్మారు స్వామీజీ.

కుటీరంలా వున్న తన యింట్లో గోడకి చేరబడి కూర్చుని ఒళ్ళో పుస్తకాలు పెట్టుకుని ఒక్కొక్కటే దిద్దడానికి ప్రయత్నిస్తుంది వసంత.

వసంత శాంతివనం స్కూల్లో టీచరుగా ప్రవేశించి అప్పుడే రెండేళ్ళు దాటిపోయింది. అందరికీ తల్లో నాలుకలా అయిపోయింది. పిల్లలు సహితం అక్కా అక్కా అంటూ వసంతని వదలక తిరుగుతారు వసంత ఎంత అల్లరి చేయినిస్తుందో అంత క్రమశిక్షణకి కట్టుబడేలా చేస్తుంది పిల్లలని. ఆమె క్లాసులో ఎంత అల్లరి చేస్తారో అంత బాగానూ చదువుతారు పిల్లలు. 'మేమంటే టీచరుకి కోపం వస్తుంది' అని వాళ్ళకి బాగా తెలుసు.

ఆ రోజు ఉదయం పూట విశ్రాంతిగా కూర్చొని కాంపోజిషన్ పుస్తకాలు దిద్దాలని ప్రయత్నిస్తూంది వసంత, తల్లిమీద పిల్లలు రాసిన రకరకాల వ్యాసాలు చూసి ఒక పక్క నవ్వు ఒక పక్క దుఃఖం ముంచుకు వస్తున్నాయి వసంతకి. చాలా మట్టుకు అనాధలైన పిల్లలున్న ఈ స్కూల్లో యిలాంటి వ్యాసం రాయిమనకుండా ఉండవలసింది అనుకుంది. తల్లి అంటే ఏమిటో తెలియని వారి మనస్సులో తల్లి అంటే ఉన్న వూహాలు చదువుతూంటే ఆశ్చర్యం వేస్తూంది వసంతకి. "నేను తలుచుకోకపోయినా నా మనస్సంతా నిండి వుంటుంది నా తల్లి" అని ఒకడు రాస్తే "వసంతా టీచర్ నా తల్లి" అని యింకొకడు రాశాడు.

వళ్ళో పుస్తకాలు ఒకటీ అవా కదిలాయి-కాని కాలం మట్టుకు ఎక్కువే గడిచిపోయింది. ఊహల్లో విహరిస్తూ అలాగే కూర్చుండి పోయింది వసంత.

వసంత కూడా పదో ఏటనుంచీ తల్లి లేని పిల్లే. తండ్రి చాటున పెరిగి డిగ్రీ తెచ్చుకుంది కాని తండ్రి ఎప్పుడూ వేదాంతగ్రంథాలు చదువుతూ. ఆ యా విషయాల మీద ప్రముఖుల ఉపన్యాసాలు వింటూ యీ జీవితాన్ని తామరాకుపై నీటి బొట్టులాగా భావిస్తూ కాలక్షేపం చేసేవాడు.

(సశేషం)

బ్రతుకు పంజరంలో సామాన్యుడు!!!

గరళాన్ని మింగిన శివయ్య
దేవుడై నిలిచాడు।
మూడు కళ్ళ పార్వతీ ప్రియుడు
విటలాక్షుడై వెలిగాడు।

* * *

బ్రతకలేని దానయ్యలు
బ్రతుకులేని పోదెయ్యలు
విషం మింగి చస్తున్నారు।
ఆత్మహత్యా నేరంలో
చిక్కుకుంటున్నారు।

* * *

అనేకమంది వింత శిశువుల్ని
కంటున్నారు।
మూడు కళ్లూ, నాలుగు చేతులూ
వున్నవాళ్లు దేవుళ్ళు
కాలేక పోతున్నారు।

* * *

మనుషుల్లా బ్రతకలేక
పురిటి సంధిలో ప్రాణాలు
వదులు తున్నారు।

* * *

సామాన్యుని గుండె
లయ తప్పక నృత్యం చేస్తూంది।
ఆకలి సంగీతం మీటుతూ
ఈ పాడులో ిన్ని శపిస్తూ।

* * *

నిండు గోదావరికి ధడిసి
దూరంలో బ్రతుకు భద్రంగా
వుంచుకొన్న సామాన్యుడు
ఎండిన గోదారి ఇసుక
పర్రపై చెడుగుడు కూస్తున్నాడు।

పొరకాయలో - దోసకాయలో
కోస్తున్నాడు - కవీనం
నగటు జీవిలా జీవితం
కవిపించాలని।
కవి, పెంచినవారికి
బ్రతికేవున్నా అనిపించాలని

* * *

ప్రియురాలి పమిట రెక్కలో
కోర్కెలు ఆడుకోవాలని
వయసు వెర్రిగా చూస్తూంటే,
ఎండిన గుండెల ఎముకలు
గరుడ పురాణం వినడానికి
దున్నపోతు వాహనం ఎక్కడానికి
ఆయాషంగా 'ఇష్టం-అంటూంది।

* * *

సామాన్యుని బ్రతుకు, విమర్శల
పంజరంలో చిక్కుకని
అప్పుల కార్ఖానాలో
నమ్మెట దెబ్బలు తింటూంది।


* * *

సామాన్యుని బ్రతుకు
పంజరంలో విరాశ
ఆశగా చూస్తూంది।

* * *

దురాశాపరుల పన్నాగాల
పన్నాగాలఫణి నీడలో
అడవిలా ఆవలిస్తూంది।
చిక్కిన చిపికిన సామాన్యుని
ఈ ప్రతిపంజరం।
నేటి "సామాన్యుని"
బ్రతుకు పంజరం।।

ఎల్లోరా



(గత సంచిక తరువాయి)

"అబ్బబ్బ వుండమ్మా! పెళ్ళి కూతురికి పూసలదండ గుచ్చుతున్నాను. ఇప్పటికే చాలా ఆలశ్యం అయిపోయింది ఇంకా చాలా పని మిగిలిపోయింది." విసుగ్గా అంది జ్యోతి.

"అబ్బబ్బ! ఇప్పుడు కూడా బొమ్మల పెళ్ళిళ్ళేటే నీ పిచ్చిపాడుగానూ. ఈ రెండు రోజులూ ఆ ఆటలు కట్టి పెట్టు."

జ్యోతి



"అదెలాగమ్మా? పెళ్ళి యేర్పాట్లన్నీ పూర్తి అయిపోయాయని మగపెళ్ళివాళ్ళు కబురు పెట్టారు! నేనిక్కడ ఒక్కదాన్ని. కాస్త సాయం చెయ్యమ్మా అంటే 'ఓ చెంప అల్లుడొస్తూంటే అసలే పని తెమలక చస్తూంటే నీవో దానివి' అంటూ విసుక్కుంటివి ''

జ్యోతి బొమ్మల పెళ్ళిళ్లు చేయిస్తోనే వుందా! హాయ్ భగవాన్....ఆ గొంతు జ్యోతిదే....'నే వచ్చానని కాస్త కూడా సంతోషం లేదా ఆ పిల్లకి. నా కంటే బొమ్మల పెళ్ళే ముఖ్యమా....ఈ పిల్ల బహుశా యెప్పుడూ బొమ్మల్లో ఓ బొమ్మ లాగానే వుంటుందా? ఇంతసేపు అయా నేను వస్తే ఒక్కసారైనా కన్పించలేదు. ఆ....చూసేదేంటిలే....నాన్నగారి మాట

తీసేయలేక రావటమేగాని ఈ జ్యోతికోసం నేరాలేదు.' నిట్టూర్చాడు గోపీ.

''ఈ టిఫిను తినుబాబూ. మీ మామ గారెక్కడికో వెళ్ళినట్లున్నారు.'' అత్త గారు టిఫిను ప్లేటు అందిచ్చి వెళ్ళింది లోపలికి. బైటనించి నలుగురు ఆడపిల్లలు దాదాపు జ్యోతి వయస్సు వాళ్ళే పరుగుతో వచ్చి గోపీని చూడగానే శాస్త్ర వెనక్కి పరుగెత్తారు. అలా వెళ్ళినవాళ్ళు పూర్తిగా వెళ్ళకుండా సన్నజాజి పొద మాటున దాగి ఒకరితో ఒకరు చెప్పుకుంటూన్నారు.

''జ్యోతి మొగుడు బాగానే వున్నాడు కదూ!''

''అమ్మో చాలా పొడుగ్గా వున్నాడు కదూ.''

''జ్యోతి మొగుడు నల్లగా వుంటాడని చెప్పింది. పచ్చి అబద్ధం కదుటే. తెల్లగా పొడుగ్గా అందంగానే వున్నాడు కదూ. అచ్చంగా నాగేశ్వరరావులా వున్నాడు.''

''కోపం కూడా యెక్కువే అందిగానీ ఈ ముఖం చూస్తే అలా కన్పించటం లేదే!''

''ఇంతకీ జ్యోతిని తీసికెళ్ళేందుకు రాలేదు కదా! జ్యోతి వెళ్ళిపోతే అస్సలిక్కడ యేం తోచనే తోచదు. పట్టి అరణ్యం కాదుటే.''

అత్తగారు కాఫీ కప్పు తెచ్చేసింది. అల్లుడు ఫలహారమే తిన లేడింకా. సన్న జాజి పొదచాటున దాగిన పిల్లలు పారిపోయారు.

* * *

తెల్లవారి ప్రసాదరావు డ్యూటీకి వెళ్ళాడు. అత్తగారు కొన్ని తెలుగూ ఇంగ్లీషూ పత్రికలు తెచ్చి అల్లుడికిచ్చి వంటపనిలోకి వెళ్ళింది."

రాత్రి భోజనం చేసేటప్పుడు తండ్రి ప్రక్కన కూర్చుంది కానీ ముఖం సరిగ్గా కన్పించనేలేదు. అసలు ఆ పిల్లని పరీక్షగా చూడాలనే కోర్కె తనకి లేమూలేదు. పత్రికలు ఓ అర్ధగంట చదివి విసుగెత్తి కళ్ళు మూసుకు పడుకున్నాడు. ట్రాన్సిస్టర్ ఆన్ చేశాడు.

"మనసున మనసై బ్రతుకున బ్రతుకై తోడొకరుండిన అదే భాగ్యమూ!'' ఘంటసాల పాట విన్పిస్తోంది. ఈ పాట అంటే తగని ఇష్టం గోపీకి. ఎన్నిసార్లు విన్నా తనివితీరదు. ఆ పాటలోని అర్ధం అతని గుండెని కదిలించేస్తోంది. ఆ పాట అయి ఎల్లారీశ్వరి గొంతువిని టక్కున ఆపు చేశాడు. మళ్ళీ ఇల్లాంతా నిశ్శబ్దం. జ్యోతి ఎక్కడుందో యేం చేస్తోందో కూడా తెలియదు. అత్తగారు వంట ఇంట్లో చేస్తూన్న తీపి పిండివంటల తాలూకు ఘుమాయింపు వాకిలి వరకూ వస్తోంది

నేనంటే అత్త మామలకంత అభిమానం యెందుకు? ప్రతి అత్త మామలూ అల్లుడిని ఇంత గౌరవంగా అభిమానిస్తారా

లేక తమ పదేళ్ళ బొమ్మలాంటి కూతుర్ని చేసుకున్న నా చవట తనానికి జాలి పడటమా ఇది. గోపీకి పెళ్ళి గుర్తు కొచ్చి పుద్రేకం వచ్చేసింది.

ప్రపంచంలో నాకు జరిగినంత అన్యాయం మరెవ్వరికీ జరిగి వుండదు అనుకుని నిట్టూర్చాడు. యెక్కడనుంచో నలుగురైదుగురు ఆడ పిల్లల గొంతులు 'పెళ్ళి వారమండీ! మగ పెళ్ళి వారమండీ! శ్రావ్యంగా విన్పిస్తున్నాయి. గోపీ కుతూహలంగా ఆ పాట వినవచ్చిన వైపు వెళ్ళి కిటికీలోవించి బైటకి చూశాడు.

జాకెట్టు కణుమంచు నీలం పట్టు పరికిణీ దానిమీద పెద్ద పెద్ద పువ్వుల వోణీ తల్లో ఓకిలో చామంతి పువ్వులు పెట్టుకుంది. ముఖాన పెళ్ళి వారు పెట్టిన కుంకుమ నుదరంతా అయింది. మరీ చిక్కిపున్న జ్యోతి ముఖం చూస్తే గుర్తు కొచ్చింది. రెండు మూడు నెలల క్రితం మామ గారు జ్యోతికి జ్వరం వస్తోందనీ ఓ సారి వచ్చి చూసి వెళ్ళమనీ రెండు మూడు వుత్తరాలు రాశాడు. కానీ వాటికి తను జవాబు కూడా రాసిన గుర్తులేదు. పాపం వీళ్ళంతా యేమనుకున్నారో! యేమను

మూడు ముళ్లు - వైవాహిక జీవితానికి పవిత్ర సూచన!
వయస్సులో తేడావున్నా, అయిష్టతకు దారితీసినా వారిరువురూ భార్యా భర్తలే!!

అక్కడ బొమ్మలపెళ్ళి మహా ఆర్భాటంగా జరుగుతోంది. జ్యోతి పెళ్ళికూతురు బొమ్మనెత్తుకుని పెళ్ళి వారమండీ ఆడ పెళ్ళి వారమండీ "అంటూ పాడుతోంది. అడవిలోని రకరకాల పువ్వులూ ఆకులతో కల్యాణ మంటపం తయారు చేశారు. పసుపూ కుంకుమా అక్షింతలూ. నిజంగా జరిగే పెళ్ళి యేర్పాట్లకేమీ తీసిపోవటం లేదీ బొమ్మల పెళ్ళి.

జ్యోతి పెళ్ళినాటికంటే మరీ సన్నగా అయింది. పుల్లల్లాంటి చేతులూ లాజు

కున్నా పోయింది లేదులే. ఈ పిల్లకింత కంటే ఏం చెయ్యక్కరలేదు.

తనని తనే సమర్థించుకున్నాడు.

బొమ్మలపెళ్ళి పూర్తి అయింది. పిల్లలంతా చాలా అలసి పోయారు. పెళ్ళి మేళం (బూరాలు) వూదుతున్న కుర్రాళ్ళు జ్యోతీ ఆకలి అంటూ గొడవ పెటారు. పెళ్ళి కొడుకు తల్లి కూడా 'ఇంక ఆట చాలించేద్దాం ఫలహారం పళ్ళెం పట్టుకురా జ్యోతీ' అంది కాళ్ళు చాచుకుని కూర్చుని.

"అయ్యో! ఫలహారం పళ్లెం ఆగదిలో

పెట్టానే ఇప్పుడెలా." జ్యోతి రెండడు గులు వేసి ఆగిపోయింది.

"ఏ గదిలో?"

"అదే....ముందు గదిలో...."

ఔను అన్నట్లు తల యెగరేసింది జ్యోతి.

"అయితే నువ్వే వెళ్ళి తీసుకురా. ఒరే సీను జయా పీలూ ఆకులు పెట్టుకుని కూర్చోండర్రా."

"అమ్మో నేనా! నాకు భయం బాబూ" జ్యోతి గుండె పట్టుకుంది.

"అబ్బ మరేం పర్వాలేదులేవే. నేనిం దాక చూశాను. అతను నిద్రపోతూన్నాడు మెల్లగా వెళ్ళి పట్టుకురా.... అయినా నీ మొగుడు వున్న గదిలోకి ఇంకెవ్వరెడ తారు?"

"నా మొగుడికి కోపం యెక్కువే శాంతా. అందుకే భయం నాకు."

జ్యోతి ఇలా అనేసరికి కాస్త పెద్దగా వున్న పిల్లలు ఫక్కున నవ్వారు.

వాళ్ళనే చూస్తూన్న గోపీకి నవ్వు వచ్చింది.

"ఎలాగూ నిద్ర పోతున్నాడుగా మెల్లగా మంచం క్రిందనించి దూరి అవ తలకి వెళ్ళి అల్మారు యెక్కి త్వరగా తీసుకురా."


జ్యోతి ఇష్టంలేకున్నా తప్పనిసరిగా ముఖం నల్లగా పెట్టుకుని మెల్లిగా గదిలోకి వస్తూంటే గోపీ గమ్మునవచ్చి మంచం మీద పడుకుని కళ్ళు మూసుకున్నాడు. జ్యోతి పరికిణీ పైకి పట్టుకుని మెల్లిగా అడుగులో అడుగు వేస్తూన్నా కాలి గజ్జల పాంజేబులు గల్ గల్ మని చిరుశబ్దం చేస్తూనే వున్నాయి. ఆ శబ్దంలయ బద్ధంగా యెంతో హాయిగా వినిపిస్తోంది గోపీ చెవు లకి. నెచ్చెలులు ఇచ్చిన సలహా పాటించి మంచం క్రింద దూరింది. గోపీకి గిలిగిం తలు పెట్టినట్లయింది. కాస్త కళ్ళు తెరిచి చూశాడు. పిలకజడకి ఆరెంజ్ కలర్ రిబ్బన్ కుచ్చు అందంగా వ్రేలాడుతోంది.

జ్యోతి వూపిరి బిగపట్టి మంచంక్రింద

క్రేడిట్

- పాఠకురాలు: వంటలూ వార్పులమీద మీ రచన అద్భుతంగావుంది.

రచయిత్రి: ఈ క్రెడెట్ అంతా మా వారిదే. ఆయనే నాకు వంటలో రోజూ గురుత్వం వహిస్తూంటారు.



నించి అవతల ప్రక్కకి వెళ్ళి గోపీ నిద్ర పోతూన్నాడా లేదా అని ఓసారి పరీక్షగా చూసి అల్మారాపైకి యెక్కి పలహారం అందుకుని క్రిందికి దిగి మరోసారి గోపీ వైపు చూసింది. గోపీ తల క్రింద రెండు చేతులూ పెట్టుకుని తననే చూస్తూన్నాడని గ్రహించేసరికి చేతులు వణికి పళ్ళెం క్రింద పడేందుకు సిద్ధమైంది.

భయంగా అలా చూస్తూ నిల్చిపోయింది.

"దొంగ దొరికింది" అంటూ లేచి పట్టుకోబోయాడు. జ్యోతి ఛంగ్న ముందుకు దూకేసింది కానీ పిలక జడకున్న రెండు మీటర్ల రిబ్బన్ మాత్రం అతని చేతిలో చిక్కుకుంది. ఆ జడపట్టుకుని దగ్గరికి లాక్కున్నాడు.

జ్యోతి ముఖం యెర్రబడి పోయింది. ఒకరి ముఖంలోకి ఒకరు క్షణం అలా చూస్తూ వుండిపోయారు. కిటికీ ప్రక్కన జేరిన కోతి మూకలాంటి పిల్లలు "ఇహిహిహీ...." అనటంతో ఇద్దరూ ఒకేసారి తల తిప్పి చూశారు. గోపీ ముఖం నల్లబడిపోయింది. జ్యోతి జడ గుంజుకుని పారిపోయింది కానీ రిబ్బన్ కుచ్చు గోపీ చేతిలో చిక్కుకు పోయింది.

* * *

సాయంకాలం అయిదు గంటలయింది లోపల జ్యోతిని తల్లి గద్దిస్తోంది.

"ప్రొద్దున జడకి పెట్టిన కొత్త రిబ్బన్ యేమైపోయిందే. నల్లరాయిలా మాట్లాడవేం. అతను రాకరాక వచ్చాడు ఈ రెండు రోజులూ బొమ్మల పెళ్ళిళ్ళు కట్టి

పెట్టమన్నాను. ఎప్పుడు చూసినా ఈ కోతి మూక నేసుకుని తోటలూ దొడ్లూపువ్వులూ కాయలూ తిరుగుతా వెప్పుడూ. అతను చూస్తే యేమను కుంటాడె?

నీకు చదువు రాదనే బోలెడంత బాధ పడిపోతున్నాడు.

మాష్టర్ని పెట్టి చదువుకోవే తల్లీ అంటే ఒక్క రోజన్నా పాఠం అప్పగించావా. ఆయన్ని చూడగానే కడుపునొప్పి తల నొప్పి యెన్ని రోగాలో అన్నీ రోగాలే. ఆయన అటువెళ్ళగానే ఇటుగెంతేస్తావు. యెన్ని బొమ్మల పెళ్ళిళ్ళు చేయించమన్నా విసుగూ విరామం లేదు. ఇంతకీ రిబ్బన్ యేదీ అంట.''

గోపీ చదివే నవల ప్రక్కన పెట్టి జ్యోతి యేం జవాబిస్తుందో అని చెవులు రిక్కించాడు. ''మాట్లాడవేం.''

''పోయిందమ్మ.''

''ఎక్కడ? ఎక్కడని అడుగు తున్నాను.''

''తెలియదు.''

''నీ కెందుకు తెలుస్తుందీ'' ఆవిడ నెత్తిన మొట్టి లేచి పోయినట్లుంది.

''ఇదిగో ఈ కాఫీ అతనికిచ్చిరా. మాట మాటికీ నే వెళ్ళా. అంటే అసహ్యంగా వుంటుంది.''

జ్యోతి యెంత నిరాకరించినా వదల్లేదు తల్లి. జ్యోతి ట్రే పట్టుకుని మెల్లగా వచ్చింది గదిలోకి తలవంచుకునే టీపాయ్ మీద పెట్టేస్తూన్నా గోపీ గమనించనట్లు పుస్తకంలో తలదూర్చి గోడవైపు తిరిగి పడుకున్నాడు జ్యోతి వెళ్ళిపోతోంది అరె అనుకుని ఇటు తిరిగి ''జ్యోతీ'' అన్నాడు. తన గొంతు తనకే యెంతో మృదువుగా విన్పించి విస్తుపోయాడు. జ్యోతీ అనిపేరు పెట్టి అసలా పిల్లతో మాట్లాడటం ఇదే మొదలు.

అప్పటికే దర్వాజా దగ్గరకి వెళ్ళిన జ్యోతి అలాగే ఆగిపోయింది. వెనక్కి వస్తే ప్రొద్దున తన చేతికి చిక్కిన రిబ్బన్ ఇచ్చేయాలని షర్టు జేబులోనే పెట్టుకుని సమయం కోసం చూస్తూన్నాడు. రెండు

చెక్ బుక్

● గర్వి

(బ్యాంక్ లో డబ్బువున్నా లేకపోయినా మానవుని విలువని పెంచి, అప్పులవాళ్ళకు తాత్కాలికంగా కళ్ళనీళ్ళు తుడిచే డిపాజిటర్ స్నేహితుడు)

విమషాలు అలాగే నిల్చుని గోపీ మరేం మాట్లాడకపోయేసరికి మెల్లిగా వెళ్ళిపోయింది.

ఎంత నిర్లక్ష్యం? ఇంత చిన్న పిల్లకి ఎంత పొగరు? గోపీ వళ్లు భగ్గుమంది. వెధవ కాఫీ తాగనే లేదు.

కాస్సేపటికి నౌకరు కుర్రాడొచ్చి చల్లారిన కాఫీ కప్పు తీసుకు వెళ్ళిపోయాడు. అత్తగారు జ్యోతిని యేదో మందలిస్తోంది గొంతు తగ్గించి. ఆవిడే తెచ్చి ఇచ్చింది కాఫీ. త్రాగక తప్పలేదు.

సాయంకాలం చల్లగాలికి అలా షికారుగా వెళ్ళాడు. ఆ ఇంటికి ఓ ఫర్లాంగు దూరంలో పెద్ద చెరువు. దానిలో రకరకాల కలువపూవులూ యెంతో హాయిగా వుంది. చెరువు మెట్లమీద కూర్చుని అస్తమిస్తున్న సూర్య బింబాన్ని తదేకంగా చూస్తూ ఆలోచిస్తున్నాడు.

జ్యోతి ఈ అడవిలో పెరగటంవల్లనేమో మనస్సు యెదగలేదు. అయినా పన్నెండేళ్ళు కూడా లేని పిల్ల మనస్సు ఇంకెలా వుంటుంది. ఏది ఏమైనా పెంకెతనం మాత్రం చాలానే వుంది. ఈ జ్యోతిని గురించి ఆలోచించడం అనవసరం. రేపే వెళ్ళిపోయి మామయ్యకి వుత్తరం రాస్తాను. నీవు నాకు కట్టినపిల్ల "అందాల బొమ్మ" అన్నావుగా వెళ్ళి ఓ సారి చూసిరా, కడుపు నిండిపోతుంది. జుట్టంతా కూడా మాడిపోయి పిచ్చికలు పీకేసినట్లుంది ఛీ ఛీ....ఈ పిల్లని జాలి తలచ కూడదు. అంతే....దృఢ నిశ్చయంతో ఇంటికి మరునటిరోజే ప్రయాణమైనాడు.

మామగారు ఖరీదైన సూటు బట్టలతో బాటు జరీ అంచు పంచలిచ్చి పెట్టుకునే వరకూ వూరుకోలేదు. బండీలో యెక్కి స్టేషనుకి వచ్చేస్తూకూడా వెనక్కి చూస్తూనే వున్నాడు. జ్యోతి కనిపిస్తుందేమో అని. ఎవరెవరో ఆడపిల్లలు తొంగి తొంగి తననే చూస్తున్నారు. కానీ వాళ్ళలో జ్యోతిలేదు ఆ పిల్లకి బాధలేనప్పుడు తనెంతగా యెందుకు ఆలోచించాలి?

అత్తగారి ఇల్లు కనుమరుగవుతూండగా పెరటిగోడ ప్రహరీ మీద ఓ ఆడపిల్ల తల కన్పించి జ్యోతేనా అని పరీక్షగా చూస్తూండగానే బండీ మలుపు తిరిగి

పాస్‌బుక్

● నిగర్వి

(డిపాజిటర్ విరివిగా దొంగ చెక్కులు అప్పులవాళ్ళకు ప్రసాదించిన మరుక్షణం "హల్లో మిస్టర్ (మిస్) డిపాజిటర్ నన్ను ఒక్కసారి చూడు అని బలపంతాన బేలన్సు చూపి డిపాజిటర్ తాత్కాలిక అనందాన్ని అరికట్టే డిపాజిటర్ అంత రంగిక మిత్రుడు.)

పేషను వైపు నడిచింది. గోపీ దీర్ఘంగా నిట్టూర్చి తల తిప్పేసుకున్నాడు అంతే. అలా వెళ్ళిపోయిన వాడు మరి మూడు సంవత్సరాలు అత్తవారింటి ఛాయలకి రాలేదు. జ్యోతిని చూడలేదు.

పండగలకి రమ్మని మామగారి దగ్గర నుంచి యెన్నోసార్లు వుత్తరాలు వచ్చినా తీరుబడి లేదని ఓ కవరు రాసేసేవాడు. తల్లిమాత్రం అప్పుడప్పుడూ కోడల్ని పండక్కి తీసుకు వచ్చాం. నోములు నోపిస్తున్నాం నువ్వూ తప్పక రావాలి అని యెన్నోసార్లు రాసింది. తను వెళ్ళలేదు. తండ్రి రమ్మని రాసినా వెళ్ళలేదు. ఇక టెలిగ్రాం వచ్చేసరికి భయపడి ఇంటికి వచ్చేశాడు. ఇంటినిండా వున్న బంధువులని చూసివిస్తుపోయి కారణం యేమిటని తల్లినడిగి ఆవిడ చెప్పింది అర్ధం కాక తర్వాత రామన్న చెప్పినదాన్ని గ్రహించి చరచరా లేచి తల్లి దగ్గరకెళ్ళి కారాలూ మిరియాలూ నూరుతూ.

''నే నిలాంటి వాటిని వప్పుకోను వీల్లేదు. మీరు చేసే యే పనీ జరగదు'' అన్నాడు గొంతు చించుకుని.

''అలా అంటే యెలారా! రజస్వలైన పిల్లనెన్నాళ్ళు పుట్టింట్లో వుంచుతాం. మరి రజస్వలైన నక్షత్రం మంచిదికాదు శాంతి కావాలట పీటల మీద కూర్చోకుంటే యెలా!'' తల్లి నచ్చ చెప్పబోయింది.

''వెధవ అర్ధంలేని ఆచారాలు. నే వచ్చినా పీటల మీద కూర్చోను. అయినా ఆ పిల్ల రజస్వలైతే నే నెందుకు శాంతి చేసుకోవాలి? పీటల ముందు కూర్చోవాలి?''

''ఒరే గోపీ నీ పెళ్లాం ప్రక్కన నువ్వు కూర్చోటోతే నే కూర్చోనా.''

మేనమామ మోటు హాస్యానికి వళ్ళు మండిపోయింది గోపీకి.

''మామయ్యా నా కిప్పుడు చాలా కోపంగా వుంది అనవసరంగా మాట్లాడితే జవాబు ఘాటుగా చెప్పవల్సి వస్తుంది. మీ రెవ్వరూ మాట్లాడద్దు నా కిప్పుడిలాంటి అవసరాలు యేంలేవు నాకిష్టంది హోటల్ తిండిపడకపోవటమే అమ్మమ్మని నాతో పంపేయండి. వంట చేస్తుంది మరింకేం అవసరం లేదు. చెప్తున్నాను'' ఖచ్చితంగా చెప్పేశాడు.

''అయ్యో అయ్యో! వాళ్ళని రేపు రాత్రికి బయలుదేరి రమ్మని వుత్తరం కూడా రాశాం. ఇక్కడ యేర్పాట్లన్నీ చేసుకున్నాం. ఇప్పుడు నువ్విలా అంటే యెలాగురా. అయినా కోడలు పుట్టింట్లో ఒక్కక్షణం వుండానికి వీల్లేదు. ఇప్పటికే ఆలశ్యం అయింది. కార్యం కాకుండా పిల్లనెలా పంపుతారు. మేమేం ముఖం పెట్టుకుని వాళ్ళకి చెప్పం. తల్లి గొడవ పెట్టింది.

'నోరుమూసుకుని నే చెప్పినట్లు

చెయ్యి. ఇంకా నాలుగురోజులు శలవు పెట్టు. వెళ్ళేప్పుడు కోడల్ని వెంట తీసు కెళ్లు. మరోమాట పీల్లేదు.''

తండ్రి గద్దించాడు.

''నాకా పిల్ల అక్కరలేదు. కావా లంటే మీదగ్గరే వుంచుకోండి.''

కామేశ్వర్రావు ఆవేశం యెక్కువై పోయింది. తల్లి శాంతమ్మ కొడుకుని సర్ది లేక భర్తకి చెప్పలేక చుట్టాలంతా వింటు న్నారని భయపడి 'ఒరే తమ్ముడూ వుపాయంగా మమ్మల్ని గట్టెక్కించరా' బ్రతిమి లాడింది.

''ఒరే గోపీ సరే నీ మాటే వింటాం. ఆ పిల్లని నువ్వు వెంట తీసుకు వెళ్ళద్దు. కానీ నువ్వెళ్ళి ఆ పిల్లని తీసుకొచ్చి ఇక్కడ దించేయి. అమ్మమ్మని తీసుకు వెళ్ళి నువ్వు కాపురంపెట్టి అన్నం వండిం చుకో నీ మాటేవింటాం. అయితే కార్యం లేకుండాపిల్లని పంపండని మేం అడగ లేం. నీకి ఆచారాలు ఇష్టంలేదని మీ మామగారికి చెప్పి వాళ్ళనిద్దరినీ రాన వసరం లేదని జ్యోతిని తీసుకొచ్చేసెయ్యి. నీ కిష్టంలేకుండా పెళ్ళి చేసినందుకు ఆ కోడల్ని నీతల్లిదండ్రులే వుంచుకుంటారు

ఈ ఒప్పందం నువ్వు వింటేనే నీ మాట మేం వింటాం.''

''సరే.... నేనే వెళ్ళి తీసుకొచ్చి ఇక్కడ పారేసి వెళ్ళిపోతాను. నాకేం భయం లేదు.'' విస్సురుగా వెళ్ళిపోయాడు.

• • •

వుత్తరం రాయకుండా రైలు దిగిన అల్లుడికి స్వాగతం యెవరు చెప్తారు? పాపం ప్రసాదరావు తలవంచుకుని తన రూములో కూర్చుని యేదో రాసుకుంటు న్నాడు. గోపీకృష్ణ స్టేషను గేటుదాటి బైటకి వచ్చేశాడు అప్పటికి సాయంత్రం అయిదుగంటలు దాటివుంటుంది. దాహంతో

నోరెండి పోతోంది. ఓ వంద గజాలు నడిచేసరికి తను అంత క్రితం షికారుగా వచ్చి కూర్చున్న చెరువు కన్పించి గబగబా కట్టదగ్గర కొచ్చి ఒక్కొక్క మెట్టూ దిగుతూ నీళ్ళ వైపు చూశాడు. అది వరకు లానే నీళ్ళ నిండుగా కలువ పువ్వులు అందంగా వున్నాయి. చల్లటిగాలి అల్లడవి తోటోలు స్వాగతం చెప్పి రివ్వున వెళ్ళిపోయింది. ఆ పరిసరాలని చూస్తూ పరవశుడై దాదాపు ఆఖరు మెట్టువరకూ వచ్చి హఠాత్తుగా చూశాడు. నీళ్ళల్లో రెండు కాళ్ళూ పెట్టుకుని రెండు చేతులూ గడ్డం క్రింద పెట్టుకుని ఓ పదహారేళ్ళ అమ్మాయి దీర్ఘంగా ఆలోచిస్తూ తను నీళ్ళకోసం తెచ్చుకున్న బిందె నీళ్ళమీద తేలుతూ చెరువులో చాలా లోపలికి వెళ్ళిపోవటం కూడా గమనించకుండా అందాల బొమ్మ ఆలోచనల్లో తేలిపోతోంది.


వూదా రంగు అఫ్ వాయిల్ చీరె ఆదే రంగు జాకెట్టు వేసుకుని తలలో డిశంబరు పువ్వులు పెద్దమాలగా పెట్టుకుని వూదా రంగు గాజులు చేతినిండుగా వేసుకుంది. తెల్లటి అందమైన శరీర రంగుకి వూదా గాజులు భలే అందాన్నిస్తున్నాయి. బెత్తెడు వెడల్పున్న బారెడు జడ క్రిందకి జారివుంది. చెవులకి మాత్రం ఎర్ర రాళ్ళ జూంకీలు సన్నగా వూగుతున్నాయి. నీటి మీదనించి వచ్చే పిల్లగాలులు ఆ అమ్మాయి ముంగురులని చెదరగొట్టి పోతున్నా ఆ పిల్ల బాహ్య ప్రపంచంలోకి వూడి పడలేదు. బిందెని చూసుకోలేదు.

''అబ్బ! ఏం అందం! ఎవరీ అందాల బొమ్మ." అనుకుంటూ మెల్లిగా నీళ్ళలో దోసిలి కడిగి ఆ పిల్ల వైపు మరోసారి చూశాడు. అప్పటివరకూ బొమ్మలా కూర్చున్న ఆ పిల్లలో కదలికకల్గి వులికి పడి నీళ్ళుతాగే యువకుడివైపు చూసి వెంటనే లేచి నిలబడింది

ఎవరీ కొత్త వ్యక్తి అనుకొని ముఖం తిప్పుకోబోయి మరోసారి తల యెడం ప్రక్కకి వంచి పరీక్షగా చూపింది. ఈ కళ్ళు యెక్కడో చూసినట్లున్నాయి అని

ఫర్ గాట్

● ఒకతను ఎడమచేయి పైకెత్తి వడివడిగా నడుస్తున్నాడు. కొంత దూరంలో మరొకతను కుడిచేయి అంతే ఎత్తు పైకెత్తి నడుస్తున్నాడు.
ఇదంతా గమనించిన ఒక లోభికి అర్ధం కాక వారిద్దరి మధ్య రెండు చేతులు పైకెత్తి నడవసాగాడు
''ఇంకా ఎంత దూరం వెళ్ళాలి. ఇంతకీ మనకువచ్చే లాభమేమిటీ?',
విసుగెత్తి అడిగాడు లోభి.
''ఇదేమిటీ నిచ్చెన తీసుకురావటం మరచిపోయాం!" అంటూ నే వెను తిరిగాడు మొదటివ్యక్తి.



గోపీ మరీ పరీక్షగా చూశాడు. ఆ అమ్మాయికి కళ్ళల్లో భయం, పెదవుల్లో వణుకు. తల కుడి ప్రక్కకి వాల్చి మరోసారి చూపించి. గుర్తించేసింది. సన్నగా వణికి నవ్వింది. అంతలోనే తెల్లబోయినా వెంటనే తన వెడల్పాటి కళ్ళుమరీ వెడల్పు చేసి గోపీని కిందనుంచి పైకి మరోసారి చూపి ఇంక పరుగుతీసింది.

గోపీలో సంతోషం ఆశ్చర్యం. సందేహం ముప్పిరిగొనగా ఈ అమ్మాయి.... ఈ అందాలబొమ్మ ....ఈ జ్యోతినా భార్య. .జ్యోతి. మై వైఫ్..నాఅర్ధాంగి.... జ్యోతి నిజంగానే ఇంత అందంగా తయారవటమా....నా భార్య. ఆ పుల్లలాంటి కాళ్లూ చేతులూ పీచుజుట్టూ జ్యోతి, యీ జ్యోతే.

అల్లుడు నిశ్శబ్దంగా రైలుదిగి ఇంటి కెళ్ళాడనే వార్త ఎలా చేరిందో ప్రసాదరావు రొప్పుతో వచ్చేశాడు: అత్తగారు నోరు తెరిచేసింది. తమరే జ్యోతిని తీసుకుని ఈ రాత్రికే ప్రయాణమవల్సి వుంటే హఠాత్తుగా అల్లుడిలా వూడి పడేసరికి ఆవిడకి మతిపోయింది.

కాఫీ స్నానం. భోజనం అయిపోయిం తర్వాత ప్రసాదరావు విషయం మెల్లగా కదిలించాడు.

"నాన్నగారూ. అమ్మా అర్ధంలేని బాధ స్తూలు పోతున్నారు. చూడండి నా కిలాంటివి ఇష్టంలేదు. నాకు ఎక్కువ శెలవు లేదు. రేపే జ్యోతిని తీసుకు వెళ్ళిపోవటానికే వచ్చాను" క్లుప్తంగా చెప్పేశాడు గోపీ.

అల్లుడు మొదట జ్యోతి అంటే విముఖుడుగా వున్నాడు. పిల్లకాపురం యేమైపోతుందో అనుకున్న అత్తమామలు స్వయంగా తీసుకువెళతా నన్నందుకు సంతోషపడినా కార్యం కాకుండా పిల్లని అల్లుడి వెంట పంపటానికి బోలెడంత బాధపడిపోయారు. 'వీల్లేదు పంపం' అని చెప్పలేరు పంపం అని అంటే అల్లుడు కోపం వచ్చి వెళ్ళిపోతాడేమో అని లోలోపల భయపడిపోతూ ఎలా అల్లుడికి నచ్చచెప్పి ఆ కాస్త అడ్డంకి తీర్చేసి పంపటమో ఆ రాత్రి అంతా ఆలోచిస్తూ వుండిపోయారు.

గోపీకి జ్యోతిని మళ్ళీ ఒకసారి చూడాలనీ కబుర్లు చెప్పాలనీ యెన్నెన్నో కోరికలు త్వరపెడుతున్నాయి. జ్యోతి నావైపు అలా భయంగా చూస్తుందెందుకు? బహుశా పెళ్ళప్పుడూ తర్వాత కఠినంగా ప్రవర్తించినందుకు గాయపడి వుండవచ్చు అభయాన్ని పోగొట్టాలి. జ్యోతిని నాదాన్ని చేసుకోవాలి. యెన్నెన్నో ఆలోచనలు! కంటి మీద కునుకు రావటంలే...

జ్యోతి తమలపాకుల చిలకలు పట్టుకొని వచ్చి గోపీ కుర్చీ దగ్గర పళ్లెం పెట్టి మెల్లగా వెళ్ళిపోతుంటే చటుక్కున చెయ్యి పట్టుకొని ఆపాడు.

'జ్యోతీ....నీతో మాట్లాడాలి కూర్చో'
జ్యోతి చెయ్యిమెల్లగా విడిపించుకోవాలని ప్రయత్నిస్తున్నా గోపీ వదల్లేదు. మెత్తగా వున్న ఆచేయి స్పర్శే అతనిలో యెన్నో కోర్కెలని రేపుతోంది ఈజీచైర్‌లో లేచి కూర్చుని తన ప్రక్కనే మరో కుర్చీలో కూర్చోమన్నాడు జ్యోతి తల వంచుకొని బొమ్మలాగా కూర్చుంది. జ్యోతి ముఖంలోకి తనివితీరా చూస్తూ "జ్యోతి నిన్ను తీసుకు వెళ్ళటానికే వచ్చాను. నాకు హోటల్ భోజనం పడటంలేదు మరి నీకు వంట చెయ్యటం వచ్చా?'

జ్యోతి తలెత్తి చూడలేదు. జవాబు చెప్పలేదు.

"పోనీలే— మనవెంట అమ్మమ్మని తీసుకు వెడదాం. నీకేం ఇబ్బందిలేదు. సరేనా"

"............ ....."

ఎల్. డి. సి.

ఆఫీసులోని ఫైళ్ళకు ఈయన్ని చూస్తే అత్యంత అభిమానం. గడియారం మాత్రం ఈయన చూసినప్పుడల్లా వెనక్కు తిరుగుతుంది.

జ్యోతి మౌనం అతనిలోని హుషారుని చంపేస్తోంది. అయినా కొంతం తెచ్చుకుంటూ మళ్ళీ అన్నాడు. "నాదగ్గరికి రావటం నీకు ఇష్టంలేదా? నోటితో చెప్పాలి".

"......................"

"నాకు జవాబు కావాలి. నువ్వు చెప్పకుంటే ఇక్కడే వదిలేసి వెళ్ళిపోతాను."

"......................"

"మాటలురావా!" కోపాన్ని అణుచుకుంటున్నాడు.

"......................"

'బొమ్మల పెళ్ళి చేయిస్తూ పెళ్ళివారమండీ అంటూ పాటలు పాడగలవుగానీ నాతో ఒక మాట మాట్లాడ లేవా? పోనీ నీ బొమ్మలు కూడా తెచ్చుకో. అక్కడ పెళ్ళిళ్ళు చేయొద్దువుగానీ." కచ్చిగా అన్నాడు.

"మానేశాను" మెల్లిగా అంది.

అమ్మయ్య అంట పలికింది. ఇంక పర్వాలేదనుకుని "అయ్యో యెందుకు మానేశావ్" సానుభూతి కురిపించాడు.

"నేపెద్దదాన్ని అయ్యానుగా అందుకు. ఇంక గోపీ అడిగిన ప్రతి మాటకీ జవాబి చ్చేసింది. జ్యోతిని దగ్గరగా లాక్కుని హృదయానికి హత్తుకున్నాడు.

గోపీ వెళ్ళాలన్నట్లుగా మరునటిరోజు వెళ్ళలేకపోయాడు. మూడో రోజు రైలుకి బయలుదేరాడు. అయితే తల్లిదండ్రులు దగ్గరికి కాక తన ఉద్యోగం వూరికే సరాసరి టికెట్టు తీసుకున్నాడు.

రైల్వే స్టేషనుకి అత్తమామలు జ్యోతి స్నేహితులూ వచ్చి వీడ్కోలిచ్చారు. రైలు కదులుతోంది. జ్యోతి కళ్ళ నుంచి కన్నీటి ముత్యాలువర్షిస్తున్నాయి. అందరూ కళ్ళు తుడుచుకుంటూ వీడ్కోలిస్తుంటే గోపీ మనస్సు మూలిగింది. "ఇందరి ఆత్మీయుల మధ్యనుంచి వేరుచేసి దూరంగా తీసుకు వెళ్ళిపోతున్న నేను ఎంత కఠినుడిని. అనుకుంటూ జ్యోతి దగ్గరగా వచ్చి కూర్చున్నాడు. జ్యోతి వెక్కి వెక్కి యేడుస్తూ ముఖం రెండు చేతుల్లోనూ కప్పు

యు. డి. సి.

● ఆఫీసులోని కొన్ని ఫైళ్ళను మాత్రమే యీయనంటే ఇష్టం. పట్టుకున్నాయా వదిలిపెట్టవు. ఈయన చూసినప్పుడల్లా గడియారం కొంచం త్వరగా తిరుగుతున్నట్లనిపిస్తుంది.

కుంది. ఆమెని దగ్గరకి తీసుకుని ప్రేమగా "జ్యోతీ! ఇంక ఒక్కరోజు కూడా నువ్వు దగ్గర లేకుండా వుండను. వుండలేను. మరి నువ్వు ఇంక ఏడుపు మానేసి కబుర్లు చెప్పు. వూ....సిగ్గు నిన్న రాత్రితోనే పోయింది. ఇటువైపు చూడు. మన సంసారంలో ఎలావుండాలో 'శెలవుల్లో ఏఏ సినిమాలూ షికార్లూ వెళ్ళాలి లిష్టు తయారు చెయ్యి' అంటూ జ్యోతిని దగ్గరగా హత్తుకున్నాడు. జ్యోతి అతని పరిష్వంగంలో మైమరచి పోయింది.

ఇంక గోపీకృష్ణ తల్లి శాంతమ్మ తండ్రీ మేనమామా గోపి కోసం ఎదురు చూస్తున్నారు. కోడలికోసం ఆతురత పడి పోతోంది శాంతమ్మ. మేనమామ మాత్రం అర్థంకాక కాలుగాలిన పిల్లిలా వాకిలీ ఇల్లూ తెగ తిరుగుతున్నాడు. కొడుకు కోసం యెదురు చూస్తుంటే అతను కాక అతను రాసిన వుత్తరం అందింది. మేనమామ కంగారుగా చింపాడు కవరు.

మామయ్యా!

ఇక్కడికొచ్చి జ్యోతిని చూసేసరికి నా అభిప్రాయలూ ఆలోచనలూ తల్లక్రిందులయాయి. ఈ అందాల బొమ్మని తీరా మీ దగ్గరికి తీసుకొస్తే నీవు నన్ను యేడిపించి యేడిపించి వదులుతావు అని తెల్సు. నా వెంట పంపరనీ తెల్సు. నేవద్దన్నానన్నందుకు నాకు గుణపాఠం చెప్తారనీ తెల్సు. అందుకే నీ యెత్తుకి పైయెత్తు వేసి మామగారి మనస్సుకి బాధకలక్కుండా ఆ కాస్త అడ్డంకూ తీర్చేసుకొని జ్యోతిని నావెంట వుద్యోగం వూరు తీసుకు వెళ్ళిపోతున్నాను. మరి అమ్మకి నాన్నగార్కి నచ్చ చెప్పే బాధ్యత నీదే. అమ్మ కోపం పోగానే వెంటపెట్టుకుని నా దగ్గరికి తీసుకురా. ఏం....వస్తావుగా అమ్మకి నాన్నగార్కి ముఖ్యంగా అమ్మమ్మకి నమస్కారాలు. మరి నీకేం చెప్పాలో తెలియదు.

ఇట్లు నీ మేనల్లుడు గోపి

వుత్తరం సాంతంగా విన్న శాంతమ్మ తండ్రీ ఆ....అంటూ నోరు తెరిచేశారు.

"అక్కయ్యా! బావగారూ వాడు నా మేనల్లుడండీ ఆ ... మేనల్లుడు" అంటూ గర్వంగా మీసం మెలేస్తూ పెద్దగా నవ్వేశాడు మేనమామ.

హనీమూన్ యట్లాంశెట్టి

— సాయి

(గత సంచిక తరువాయి)

"త్రేలు పిల్లి! నువ్వలా వరిగెత్తా వెందుకు?"

"బల్లేమో అనుకొన్నాను! చిన్నప్పట్నుంచీ బల్లులంటే చచ్చేంత భయం నాకు!" అన్నాడు. ఇద్దరం ఆ తేలుని చీల్చి చెండాడాము.

"చాలా నొప్పిగా ఉంది!" అన్నాను వ్రేలిని నొక్కి పట్టుకొంటూ. వాడు ఓ తాడు తీసుకొచ్చి వేలికి క్రింద గట్టిగా కట్టే శాడు. ఛస్తే విషం యిక దిగలేదన్నాడు. "కుట్టినచోట బ్లేడుతో కొద్దిగా గీయాలని సైన్సులో చదివాం కదా! కోద్దామా?" అన్నాడు

ఛస్తే ఆ పని చెయ్యడానికి వప్పుకో లేదు నేను.

మనవంట్లో అసలే రక్తం అంతంత మాత్రంగా ఏడ్చింది. ఇక అడ్డమయాన తేళ్ళ కాట్లకీ, పాము కాట్లకీ కోపి పడే స్తుంటే ఇక ప్రవహించడానికేమీ ఉండ దన్జెప్పాను.

ఇంకా తేళ్ళు ఉన్నయ్యేమోనని పెట్టడుగున్న ఉన్న కాగితం పైకిలాగాము. అడుగున వంద రూపాయల కాగితం కనిపించింది. ఇద్దరికీ స్పృహతప్పేంత పనయింది.

"మా ఆవిడకూడా ఈ మాత్రం జ్ఞానం ఉంటేచాలు! హాయిగా డార్జిలింగ్ వెళ్ళివచ్చేయచ్చు!" అన్నాడు వాడు. ఆ నోటు ఉన్నదున్నట్లు పెట్టేసి పెట్టె సర్దేసి అక్కడనుంచి లేచాం! వాడింటికి నడిచి హాలు తలుపుగడ బెట్టి వాళ్ళావిడ పెట్టె వెతకబోయాము. మూత తెరచేసరికి పైనే ఓ కాగితం ఉంది. దానిమీద "దొంగ

పెద్ద కథ

తనంగా ఆడాళ్ళపెట్టెలు వెదకడానికి సిగ్గుండాలి!'' అని వ్రాసి ఉంది.

ఇద్దరం ఉలిక్కిపడి గదంతా చూశాం వాళ్ళావిడ ఎక్కడయినా దాక్కొని మమ్మల్ని ఫూల్ చేస్తుందేమోనని.

''దానికి అతి తెలివి ఉందిలే! దాని పెట్టె ఎప్పటికాయినా సోదా చేస్తామని అలా వ్రాసి పెట్టుంటుంది!'' అన్నాడు సారథి. పెట్లో అక్కడక్కడ బోలెడు గాంధీగారి అర్ధరూపాయలూ, నెహ్రూగారి రూపాయలూ దొరికినయిగాని నోట్లేమీ కనిపించలేదు.

'అంటే మనకున్న సంపదల్లా మన కొచ్చే జీతాలేనని తేలిపోయింది!'అన్నాడు సారధి.

''మరి మిగతా నాలుగొందలు ఎక్కడ్నుంచి తేనటం?'' అడిగాను.

ఎవర్నయినా అప్పడిగుదామన్నాడు. వెంటనే ఇద్దరం 'ఎవర్నయినా' దగ్గరకు బయల్దేరాం. 'ఎవర్నయినా' అంటే మా భాషలో మూర్తన్నమాట. సైకిళ్ళు బయటకు తీసుకొస్తూండగా చూస్తే నా సైకిల్లో గాలి లేదు.

''వెధవసైకిల్! ఈ డొక్కుసైకిల్ అయిదో, పదికో అమ్మేసి క్రొత్త సైకిల్ కొని పారేస్తాను! డార్జిలింగ్ మాని పారేస్తాను!'' అన్నాను కోపంగా.

సారధిగాడు బ్రతిమాలాడు

''సైకిల్మీద కోపం డార్జిలింగ్ మీదెందుకు చూపిస్తావ్? పాపం మధ్యలో అదేం చేసింది నిన్ను?'' అన్నాడు.

ఇద్దరం వాడి సైకిల్మీదే 'డబుల్స్' వెళ్దామని నిర్ణయించుకొని రోడ్డు మీద కొచ్చాం. నేను వెనుక ఎక్కి కూర్చున్నాను ఎక్కగానే వాడి హాండిల్ ప్రక్కకు తిరిగిపోయింది గాని. వీల్ తిరగలేదు. ఇద్దరం భూమ్యాకర్షణశక్తికి తీవ్రంగా లోనయ్యాం.

"ఇక్కడ భూమికి ఆకర్షణ చాలా ఎక్కువ. కావాలంటే చూడు బోలెడు మంది ఊరికే పడిపోతూంటా రిక్కడ!'' అన్నాడు.

''అదీగాక నీ సైకిల్ హాండిల్బార్ లూజయింది!'' అన్నాను.

వాడి తెల్లనిపాంటు మాసిన పాంటులా తయారయింది.

వళ్ళుమండి ఆ సైకిల్ కూడా ఇంట్లో పడేసి నడిచే బయల్దేరాం. టైము తొమ్మిదయింది. మూర్తి పదిదాటితే ఇంట్లో ఉండడు. ప్రతాదివారం పదింబావు బస్సుకి దగ్గర్లో ఉన్న అత్తగారింటికి వెళ్ళిపోతాడు పెళ్ళాం పిల్లలతో, ఎందుకూ వెళ్ళటం అంటే ఎకానమీ డ్రైవ్ అంటాడు. నాలుగురోడ్లు దాటేసరికి సోంబాబు కనబడ్డాడు. వాడలా కనబడడం నాకేమాత్రం నచ్చలేదు.

''ఈ వారం పత్రిక చదివేరా?'' అన్నాడు.



లేదంటే అంతా చదువుతాడేమోనని ''చదివాం! ఇప్పుడే అలా చదివి, ఇలా వీధిలో పడ్డాం! కదురా సారధీ!'' అన్నాను.

''అవునవును!'' అన్నాడు సారధి.

''నా రచన ఎలా ఉంది?'' అనడిగాడు.

''అద్భుతంగా ఉంది! ఆఖర్లో హీరోయిన్ పాత్ర చదువుతోంటే ఏడ్చేశాను. చూడండి కళ్ళెర్రగా లేవూ?'' సారధి అన్నాడు.

''హీరోయినా?'' అన్నాడు సోంబాబు ఆశ్చర్యంగా.

ఇద్దరం ఉంగారు వద్దాం.

''కాంపదీసి వీడు రాసిన కథలో అసలు హీరోయిన్ లేదేమో నని.''

''నువ్ చెప్పేది సోంబాబు వ్రాసిన కథ కాదురా! జీడిలక్ష్మి సీరియల్!'' అన్నాన్నేను.

నరాలని ప్రయత్నిస్తూ.

''అసలు నేను కథ వ్రాయలేదీసారి! ఉత్తరాల శీర్షికలో రెండో ఉత్తరం నేను వ్రాశాను! ఎలా ఉంది?''

''తెలుసులే గురూ! ఆ ఉత్తరం శైలి చూస్తుంటేనే తెలుస్తుంది నువ్వని. ఆ ఉత్తరం అద్భుతంగా ఉందంటూ ఇంకో ఉత్తరం వ్రాసి పోస్టులో కూడా వేశాం!''

''బహుశా వచ్చేవారం! ఇంకో ఉత్తరం కూడా ప్రచురిస్తారనుకొంటాము.... మొత్తం ఆరుత్తరాలు వ్రాశాను పత్రిక్కి. ఒకటి తిరిగొచ్చింది. మిగతావన్నీ అంగీకరింపబడినట్లే!....''

''ఓ! కంగ్రాట్యులేషన్స్!....వస్తాము మాక్కూడా ఉత్తరాల్రాయడం నేర్ప కూడదూ? ఇప్పుడు కాదులే! ఓ మంచి రోజు జూసుకొని అర్ధరాత్రి వస్తాం!''

మరి వాడిమాటలు వినిపించుకోకుండా అక్కడినుంచి దూసుకుపోయాము, మూర్తిల్లు చేరుకొని నాలుగుసార్లు పిలిస్తే వాడి భార్య బయటికొచ్చింది తలుపు తీసుకొని.

''ఆయన లేరు!'' అంది. మా గుండెలు ఆగిపోయినయి.

''ఎక్కడికెళ్ళారు?''

''ఇప్పుడే రేడియో మాట్లాడ్డం మానేస్తేనూ, దాన్ని తీసుకొని రిపేరింగ్ షాపు కెళ్ళారు. ఎంతో సేపు కాలేదు. అయిదు నిముషాలవుతుందేమో!....''

వాడు రేడియో బాగు చేయించే షాపు మాకు తెలుసు.

''సరే. అక్కడికే వెళ్దాం! దగ్గరే కదా'' అన్నాడు సారథి. ఇద్దరం పది నిముషాల్లో ఆ షాపు చేరుకొన్నాం. అది మూసేసి ఉంది. ఆ షాపు మీద 'ప్రతి మంగళవారం శెలవు' అని వ్రాసి ఉంది.

''మరి ఆదివారం ఎందుకు మూసేసి నట్లు?'' కోపంగా అడిగాడు సారథి.


''ఎందుకయినా చావనీ! ఇప్పుడు మనం మూర్తి నెలా పట్టుకోవటం!'' అన్నాను.

''ఇద్దరం కాసేపు ఆలోచించాము.

''షాపు లేదు కాబట్టి వాడింటికి వెళ్ళిపోయుంటాడు.'' అనుకొని ఇద్దరం మళ్ళీ మూర్తి ఇల్లు చేరుకొన్నాం. తలుపులు తీసే ఉన్నాయి. వాళ్ళావిడ మమ్మల్ని చూసి ఆశ్చర్యపోయింది.

''అరె! ఆయన మీకు ఇప్పుడు ఎదురు పడలేదా?'' అనడిగింది.

''లేదు!'' అన్నాడు సారథి ఏడుపు స్వరంతో.



"బాగానే ఉంది!" అంటూ నవ్వింది దామె.

"ఇందాక మీరటు వెళ్ళగానే. షాపు మూసేసి ఉందని ఆయనిటు వచ్చారు. మీ రొచ్చి షాపు కెళ్ళారని తెలిసి. మిమ్మల్ని కలుసుకొంటానన్జెప్పి యిప్పుడే మళ్ళీ షాపు కెళ్ళేరు!"

"మనం రోడ్డుమీదనుంచి రాకుండా సందుల్లోంచి వస్తే కనబడేవాడు!" అన్నాడు సారధి. వాడే తిరిగొస్తాడని చెప్పి ఇద్దరం వాడింట్లోనే కుర్చీల్లో కూలబడ్డాం. అరగంట అయినాగాని వాడు వచ్చే జాడేమీ కనిపించలేదు.

"మళ్ళీ షాపు దగ్గరకెళ్దామా?"

"అదే! మంచిది. వాడు మనకోసం అక్కడే నుంచున్నాడేమో?" అన్నాడు సారధి.

ఈసారి ఇద్దరం చెరోదారీ బయల్దేరి షాపు చేరుకొన్నాం. అక్కడ మూర్తి లేడుగాని షాపు తెరచి ఉంది.

"మూర్తి వచ్చాడా?" అనడిగాము షాపు యజమానిని.

"వచ్చారు సార్! ఇప్పటివరకూ ఎవరో ఇద్దరు ఫ్రెండ్స్ వస్తారని కూచుని. కూచుని యిక రారేమో అని వెళ్ళిపోయారు...."

"మేమే ఆ ఫ్రెండ్ వెధవలం! ఇంతకూ వాడెటువెళ్ళాడూ?" అడిగాడు సారధి.

"మార్కెట్ వేపు వెళ్ళారండి!"

''ఇప్పుడేం చేద్దాం?'' అడిగాను.

''పద! ఇంటికి పోదాం!'' అన్నాడు విసుగ్గా.

ఇద్దరం యింటికి బయల్దేరాం. ఇల్లు చేరుకొనేసరికి మూర్తివసారాలో కూర్చుని ఉన్నాడు.

''మీకోసం ఎదుర్చూడలేక ఛస్తున్నాను. అయినా అలా ఎలా మాయమయిపోయార్రా?'' అన్నాడు కోపంగా.

ఇంకెప్పుడూ అలా మాయమవ్వమని హామీ ఇచ్చాడు సారథి.

''అది సరేగాని. అర్జంటుగా యాభై రూపాయిలుంటే సర్దండి. రెండ్రోజుల్లో ఇచ్చేస్తాను. ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టాల్సొచ్చింది!'' అన్నాడు వాడు. మా గుండెలు గుభేల్ మన్నయి.

''ఏడ్చినట్లుంది! మేమే నీ దగ్గరకు బయల్దేరాం నాలుగొందలు ఇస్తావేమోనని!''

''అట్లయితే నిజంగానే ఏడ్చినట్లుంది! రెండ్రోజులు పోయాంతర్వాత నాలుగొందలు ఇస్తాను. ముందు ఎవడి దగ్గరయినా సరే అప్పుతెచ్చి త్వరగా యాభై రూపాయలు అప్పివ్వండి!'' నాకు ఛటుక్కున మా ఆవిడ పెట్టెడుగున ఉన్న వంద రూపాయల నోటు గుర్తుకొచ్చింది. వెంటనే వెళ్ళి పెట్టె తీసి వెదికాను. అక్కడేమీ కనిపించలేదు. ఖంగారుగా నా భార్యని పిలిచి అడిగాను వందరూపాయల వైనం.

''బాగుంది. ఎదురింటి పిన్నిగారు దాయమని ఇచ్చిందది. ఇందాక వచ్చి మళ్ళీ కావాలని పట్టుకెళ్ళిపోయింది! మన మొఖాలకు వందరూపాయలు దాయటం కూడానా?''

''ఇద్దరూ వట్టి వెధవల్రా! దమ్మిడీ ఉపయోగం లేదు!'' అని కోప్పడి వెళ్ళిపోయాడు మూర్తి.

సోషల్ పిక్చర్

● 'రాధా' (బాధగా)
'బావా' (జీరపోయిన స్వరంతో)
''మన పెళ్ళి ఈ జన్మకు జరగదు. ముసలితల్లి, కుంటి చెల్లెలి జీవిత గమనమే నా ధ్యేయం. కట్నంకొరకు మరొకరిని పెళ్ళాడక తప్పదు.'
'పోనీలే బావా! ఈ జన్మకు కాకపోయిన మరో జన్మకయినా మనిద్దరం భార్యాభర్తలం అయి తీరుతాం!' (కళ్ళ నీళ్ళు తుడుచుకుంటుంది)
'నన్ను అపార్థం చేసుకోకు రాధా' (గుండె చెత్తు పట్టుకొని)
'లేదు బావా.... లేదుబావా....'' (చివ్వునవెనుదిరిగి నడకలాటి పరుగు)

''మిగతా కార్యక్రమం సాయంత్రం ఆలోచిద్దాం లేరా। ఆకలేస్తూంది। అన్నం తిని ఓ కునుకు తీస్తాను।'' అన్నాడు సారధి. లోపలికెళ్ళబోతూంటే మెట్లదగ్గర మేము లెఖ్ఖలు వేసుకొన్న కాగితం ముక్కలు ముక్కలుగా కనిపించింది.

''ఇది తప్పకుండా మా చిన్నిగాడిపనే। ఆ రాస్కెల్‌ని విరగ్గొడతాను।'' అంటూ లోపలికెళ్ళాడు సారధి. ఆ తరువాత కొద్ది సేపట్లోనే చిన్నిగాడి గొంతు మా రెండిళ్ళూ ఎగిరిపోయేలా ఏడుస్తూ వినిపించింది.

జీతాలు అందగానే మేము ప్రయాణ సన్నాహాలు ఆరంభించాం మూర్తి కూడా నాలుగొందలు సర్దేశాడు. వెంటనే మేము ప్రయాణానికి ఏమేం వస్తువులు తీసుకెళ్ళాలో నిర్ణయించడానికి మా యింట్లో సమావేశమయ్యాం.

'బట్టలకు రెండు సూట్ కేసులు' అన్నాడు సారధి.

ఒప్పుకొన్నాను.

''రెండు బెడ్డింగులు।'' అన్నాడు

''అవసరమంటావా?''

'బావుంది. డార్జిలింగ్‌లో చచ్చేంత చలని వినలే। బెడ్డింగ్‌లు లేకుండా తిరిగి వద్దామనేనా?'' అంది మా ఆవిడ.

"నువ్ నోర్మూసుకో। నీబోడి సలహా ఎవరూ అడగలేదు।'' అని లోపల అనుకొని బయటకు "సరే। రెండు బెడ్డింగులు।'' అన్నాను. ఆ మాట కాస్తా పైకంటే ఏమవుతుందో నాకు బాగా అనుభవం.

ఓసారిలాగే మాట మీద మాటొచ్చి "నోర్మూసుకో।" అన్నాను. అంతే

క్రైమ్ పిక్చర్

● ''ఎవరు నువ్వు?''
బాండ్ ...జేమ్స్‌బాండ్ ....'' (తెలుగు పిక్చరైతే మరోపేరు)
''ఎందుకొచ్చావ్?'' (వయ్యారంగా చూస్తూ వుంటుందామె)
''నిన్నరాత్రి ఎక్కడున్నావ్?'' (సైలెన్సర్‌ని పాంటు జేబులోంచి తీస్తూ)
''అదంతా నీకనవసరం'' (ఉరిమి చూస్తుంది.)
"చూడు మిస్ నేను దేశం కోసం ఈ పరిశోధన సాగిస్తున్నాను మీరు నాతో తప్పక సహకరించాలి'' (ఓరగా చూస్తూ)
''నేనేమిటీ... దేశమేమిటీ?। (ఆశ్చర్యం)
'మిస్. విమల. అబద్ధమాడకు.' (చిరునవ్వు)
'నేను మిసెస్ కమల. ప్రక్కింట్లో విమలవుంది'
'సారీ'। (తలుపు తెరుచుకొని ఒకే పరుగు)

ఆవిడ నోరు మూసుకుపోయింది. ఒకటి కాదు-రెండు కాదు-నాల్రోజులు అన్నం చిమిడిపోయి పప్పు మాడిపోయి-కూరలో కారంలేక-ఏమిటంటే మాట్లాడదు. నోటి వంక చూపిస్తుంది. 'మీరేగా మూసుకో మన్నారు' అని సంజ్ఞ చేస్తుంది. అప్పట్నుంచీ అలాంటి పదాలన్నీ లోపలే అనడం అలవాటు చేసుకొన్నాను. సారధి గాడు అసలు లోపలికి కూడా అనుకోడట వాళ్ళావిడ మరీ ఘటికురాలు. పెదాల కదలిక నుబట్టే లోపల ఏమనుకొంటోందీ గుర్తిం చేస్తుందట. ఓసారిలాగే ఏదో తగాదావచ్చి నోట్లోనే 'ఏడుపుమొహం' అనుకున్నాట్ట. అంతే 'నన్నేడుపుమొహం' అంటారా అని ఏడుస్తూ కూర్చొందిట.

'రెండు టిఫిన్ బాస్కెట్లు' అంది సారధి వాళ్లావిడ.

''రెండు వంటిళ్లు!'' అన్నాడు సారధి.

''ఊహూ! పెద్ద వెక్కిరింపు తట్టొచ్చు-అనలేమీ అక్కర్లేదులే పొండి!'' అంటూ ఆవిడ విసురుగా ఇంట్లోకి వెళ్ళిపోయింది.

నిరసన సూచకంగా మా ఆవిడకూడా అక్కడినుంచి వాకౌట్ చేసింది.

సారధిగాడే వెళ్ళి వాళ్ళని బ్రతిమాలి తీసుకొచ్చి కూర్చోబెట్టాడు.

అందరం రాజీకొచ్చి ఒఖ్ఖ టిఫిన్ బాస్కెట్ లిస్టులో వేశాం.

''ఫ్లాస్కు ఒకటే!''

సరేనన్నాం.

"ఒక ఎయిర్‌బాగ్!'' గుర్తు చేశాను.

ఒప్పుకొన్నాం

"సామానింతకంటె ఎక్కువుంటే ఓ గూడ్సుబండి .మాట్లాడుకోవాల్సిందే!'' అన్నాను

ఇక సూట్‌కేసుల్లో బట్టలెన్ని తెచ్చుకోవాలన్నది ప్రశ్న.

'మగాళ్లు నాలుగు జతలు, ఆడాళ్ళు నాలుగు జతలు' అన్నాడు సారథి.

వాళ్ళావిడ ఏమాత్రం వప్పుకోలేదు

"అవి కూడా ఎందుకు? అసలు బట్టలేమీ అవసరం లేదంది.

"ఛ! ఇంత పెద్దాళ్ళం బట్టల్లేకుండా రైలెక్కితే చూసేవాళ్ళు ఏమయినా అనుకొంటారేమో!" అన్నాను.

''ఛీ! పాడు! మీతో మాట్లాడ్డం నాదీ బుద్ధి తక్కువ!'' అంది ఆవిడ నవ్వుతూ.

"మరి నా పువ్వుల చొక్కా....''

అన్నాడు చిన్నిగాడు ఏడుపు మొదలెడుతూ.

''నోర్మూసుకో వెధవా! ప్రతిదానికీ ఏడుపు!అన్నీ తండ్రిపోలిక లొచ్చినయ్!'' అంటూ కసురుకొందామె.

కేలండరు తీసుకొచ్చి మంచి రోజు చూశాము.

''శుక్రవారం చాలా అద్భుతమయిన రోజని తెలిసిపోయింది.

(సశేషం)

సానెట్

తమిదీయని మూగతలపు మనస్సదస్సులకు
గమియించిన పురాస్మృతుల పిలువనంపినపుడు
లేమిగాంచినిట్టూర్చెద, కన్నకలలకొరకు
పాతవెతల కొత్తరొదల తరుగు పుణ్యకాలమపుడు
స్రవించుటే ఎరుగని కంటిని ముంపెత్తగలను
అనంతమృత్యునిశీధిలో అణగిన ప్రియహితులకొరకు
బెడిసినగతప్రణయవ్యధ మళ్ళీరోదించగలను
దుఃఖించెదమాయమైన దృశ్యాలపణమ్ముకొరకు
వెడలినవేదనలంటే శోకంలో స్రుక్కగలను
గడచినవ్యధలూ, సొదలూ బరువుగనే చెప్పగలను
వాపోయినవిషాదాన్కి పద్దులు నే వేయగలను
ముందుతీర్చనట్టు ఋణంక్రొంగొత్తగ తీర్చగలను

నిమిషమైన ప్రియమిత్రమః నీతలపేచాలు
సమయును నష్టాలు సుమ-తరుగునుదుఃఖాలు.

యం. రామకోటి

(మూలం: షేక్స్పియర్)



బాబు ఏడుస్తున్నాడు. గుక్కపెట్టి మరీ ఏడుస్తున్నాడు. బాబు ఎందు కేడుస్తున్నాడో నాకు తెలుసు. ఆకలివేసి పాలకోసం ఏడుస్తున్నాడు. ఆయా సముదాయిస్తున్నా వూరుకోవటం లేదు.

నేను నా గదిలో డ్రెస్సింగ్ టేబిలు ముందు కూర్చున్నాను. గదికిరుప్రక్కలా అమర్చిన ఎయిర్ కూలర్స్ నుంచి చల్లని గాలి సరఫరా అవుతోంది. రివాల్వింగ్ కుర్చీలో కూర్చున్న నన్ను మిస్ రీటా అటూ ఇటూ త్రిప్పుతూంది. ఆమె నాకు హెయిర్ డ్రస్సింగ్ చేస్తోంది ఆమె సిటీ బ్యూటీ క్లినిక్ నుండి వచ్చింది. ఆమె నాకు హెయిర్ డ్రస్సింగ్ చేసి. నేను దుస్తులు ధరించటానికి సహాయ పడుతుంది. నా వంటికి ఏ రంగు చీర సరిపోతుంది? ఆ చీరకు ఏ బ్లౌజు సరిగ్గా అమరుతుందో ఆమె సలహాలిస్తుంది. ఆ చీరకు 'మేచ్' అయ్యే ఇతర ఆభరణాలు అంటే గాజులు. ఇయర్ రింగ్స్. స్లిప్పర్స్ మొదలైనవి ఆమె సెలక్టు చేస్తుంది ఒక మాటలో చెప్పాలంటే ఆమె నన్ను ఒక అందాల బొమ్మగా తయారు చేస్తుంది. అందుకుగాను ప్రతి ఒక గంటకు ఏభై రూపాయలు ఆ కంపెనీ చార్జి చేస్తుంది అదిగాక ఆమెకు టాక్సీ చార్జీలు కూడ ఇవ్వాలి. ఆమె చేసిన అలంకరణ మా వారికి బాగా నచ్చితే (నాకు నచ్చటం, నచ్చక పోవటం అనే ప్రసక్తేలేదు—) వారు ప్లీజయి ఆమెకు పదిరూపాయలు తక్కువ కాకుండా 'టిప్' ఇస్తారు. మిస్ రీటా ఫారెన్‌లో ట్రైనింగు అయివచ్చింది. ఆమెకీ వృత్తిలో డిప్లమాలున్నాయి సర్టిఫికెట్లు కూడ వుండే వుంటాయి ఆమెకు ఆ కంపెనీ వాళ్లు నెలకు రెండువేల రూపాయలు జీతమిస్తారు ఆ విషయాలన్నీ ఆమే చెప్పింది.

(....బాబు ఇంకా ఏడుస్తూనే ఉన్నాడు. బాబు ఏడుపు నా చెవుల్లోంచి నా గుండెల్లోకి గుచ్చుకుంటుంది. కాని నేనేం చేయగలను? ఆ ఏడుపును మాన్పే శక్తి లేదు నాకు. నేను నిర్భాగ్యురాలను. వాడు గొంతెత్తి ఏడుస్తుంటే ఆ ఏడ్పును చూచి నేను లోలోపల కుమిలి కుమిలి ఏడుస్తాను. నా ఆఏడుపు ఎవరికీ వినిపించదు. నా గుండెలకే తెలుసు ఆ ఎడుపు)

నా ముందున్న డ్రస్సింగు టేబులు మీద ఎన్నో 'బ్యూటీ' ఎయిడ్స్ ఉన్నాయి. క్రీములు, లోషన్సు. పౌడరు స్నోలు. లవెండర్సు....ఎన్నెన్నో రకాలు. ఇవి ఎలా లేదన్నా కనీసం రెండు, మూడు

నవనాగరికపు మైకంలో పిల్లలయెడ తలితండ్రుల బాధ్యత ఎంతవరకుంది ?

భార్య అందవిహీనానికి పిల్లలు కారకులా? అటువంటి వారికి సంతానమెందుకు ? సంతానంపై వాత్సల్యాన్ని చూపటంలో మనుషులకంటే పశువులు నయం !

వందల రూపాయలకు తక్కువ వుండవు. వీటితో నాకుగా నేను మేకప్ చేసుకో వచ్చును. కాని మా వారికి నేను చేసుకునే మేకప్ గిట్టదు. నవ్వుతారు ఎగతాళి చేస్తారు. మీ నూజవీడులో దసరా పండు గకు వచ్చే బుట్ట బొమ్మలాగా వున్నానని వెక్కిరిస్తారు. ఇలా ఏదైనా ప్రత్యేకమైన పార్టీలకెళ్ళేటప్పుడు ప్రత్యేకమైన అలం కరణ కోసం ఈ బ్యూటీ 'స్పెషలిస్టు'కు ఫోనుచేసి పిలిపిస్తారు ఎందుకండి డబ్బులు దండుగ అంటే వినరు.

"నేను ఆడదాన్ని కానా. నా తల నేను దువ్వుకోలేనా? నా చీర నేను కట్టుకోలేనా? తల దువ్వి చీర కట్టినందుకు ఆ ముండకు గంటకు ఏభై రూపాయలా?" అని మొదటి పర్యాయం నేను గుండెలు బాదుకున్నాను.

"డోంట్ బీ సిల్లీ రత్నా! నీవు ఎవ రవు? ఆ దర్టీ నూజివీడ్లో కోనేటి నుంచి బిందె చంకన పెట్టి నీళ్లు తెచ్చుకునే ఆ.... రామ రత్నానివి కావు! నీవు ఇప్పుడెవ్వ రవు? మిసెస్ రావ్! ఈ సిటీలోనే వున్న పెద్ద పెద్ద కంపెనీలు సగానికి పైగా మనవి. ఆ మాట కొస్తే ఈ స్టేట్‌లో వ్రేళ్ళమీద లెక్క పెట్టకలిగిన ధనవంతుల్లో మనము ఒకళ్ళం! అలాటి రావుజీ మిసెస్ ఇలా మాట్లాడటం—నో నో—ఐహేట్—"

ఇలా మాటాడి నా నోరు మూయించే స్తారు ఆయన చాలా గొప్ప ధనవంతులే! ఆయనకు డబ్బు విలువ తెలియదు. ఆయ నకు తెలిసిందల్లా నా అందం. ఆ అందాన్ని నలుగురు ముందూ ప్రదర్శించటం. పరుల ప్రశంసల కోసం అయనెంతయినా ఖర్చు చేస్తారు—ఏమయినా చేస్తారు!


నా అలంకరణ పూర్తి అయింది. కాని బయట బాబు ఏడ్పు ఆగకుండా సాగు తూనే వుంది.

"యు ఆర్ రియల్లీ ఫైన్ మిసెస్ రావ్! అబ్బ. మీరీ మేకప్‌లో ఎంత అందంగా వున్నారు—కళ్ళు చెదిరి పోయే బ్యూటీ—నిజంగా మిమ్మల్ని 'కిస్' చెయ్యాలనిపిస్తుంది—"

ఫైర్ ___

- కస్టమర్ : అయ్యా గంటనుంచి మంచినీళ్ళు అడుగుతున్నాను. ఒక్కరూ యివ్వరేంటి?

  హోటల్ యజమాని: మంచినీళ్ళంటే మా వాళ్ళకు అర్థం తెలియదు. ఫైర్ అని అరవండి



ఇలా నోటి కొచ్చినట్లు వాగి, నేను యిచ్చిన చెక్ తీసుకొని, 'టిప్' కింద మరో అయిదు రూపాయలు సమర్పించు కున్న తర్వాత రీటా పోయింది.

బాబు చేతుల్లో నిలవకుండా ఏడుస్తు న్నాడు, బాబు అలా ఏడుస్తుంటే వీళ్ళంతా ఏం చేస్తున్నట్లు? ఆయా ఏమయిందో?

నేను కోపంగా విసురుగా బయటికి వచ్చాను. ఆయా బాబు నెత్తుకునే వుంది. టెర్రస్‌లో బాబును సముదాయిస్తూపచార్లు చేస్తూంది నా కోపం చల్లబడింది.

మెల్లిగా అడిగాను. "ఎందుకు ఆయా. బాబు అలా ఏడుస్తున్నాడు?" ఎందు కేడు స్తున్నాడో నాకు తెలుసు—అయినా అడి గాను.

"పాలకోసం అమ్మగారు! బిస్కట్లు పెట్టినా ఏడుస్తున్నారు. పాలుత్రాగే వేళ అయింది." అంది.

"ఆ సీతమ్మ ఇంకా రాలేదా?"

"రాలేదమ్మగారూ—"

"ఈ సీతమ్మ రోజూ ఇలా ఆలస్యం చేస్తుందే! లాభం లేదు. ఈవిడ్ని మాని పించేసి, ఇంకెవర్నయినా చూడాలి—" చిరాకుగా అన్నాను ఈ సీతమ్మను మాని పించేస్తే బాబుకు పాలిచ్చే వాళ్ళెవరూ దొరకరని నాకు తెల్సు.

"బాబూ—నాన్నీ—చూడు—చూడు" అని నేను బాబును సముదాయించటానికి ప్రయత్నించాను. బాబు ఒక్కక్షణం ఏడుపుమాని, నా వంక చూచి మొగం

ప్రక్కకు త్రిప్పుకొని మళ్ళీ ఏడవటం మొదలు పెట్టాడు. బాబుకూ తెలుసు, ఈ అమ్మ తన ఆకలి తీర్చే అమ్మకాదని— (వృత్త బొమ్మవి) అందుకనే నా వంక కేర్‌లెస్‌గా చూచి, నా ఏడుపు ఏదో నన్నే ఢ్వనీ అన్నట్లు మొగం ప్రక్కకు తిప్పు కొని మళ్ళీ ఏడ్వటం మొదలు పెట్టాడు.

అయినా నా 'అమ్మ' మనస్సు వూరుకో లేదు. జరిగిన అవమానాన్ని పట్టించుకో కుండా "ఇదిగో చూడు బాబు, ఇదిగో ఇది తీసుకో—'' అని నా చేతిలో వున్న చెక్‌బుక్‌ని వాడికిచ్చాను. వాడు దాన్ని చేతితో విసిరి కొట్టాడు. అయ్యో! అవన్నీ బ్లాంకు చెక్కులురా.... మీ నాన్నగారు సంతకాలు చేసిన చెక్కులు. వాటన్నిటితో కొన్ని లక్షలు రూపాయలు బ్యాంకునుండి డ్రా చెయ్యవచ్చును వృత్త పిచ్చి నన్నాపివి లాగున్నావేరా? దబ్బంటే లెక్క లేదు—విసిరి పడేశావు. అన్నీ మీ నాన్న గారి పోలికలే వచ్చాయిరా!

వంగొని క్రిందపడ్డ చెక్‌బుక్‌ను తీసుకుని మరల గదిలోకి వెళ్ళాను. చెక్‌బుక్‌ను అలమరలో పెట్టుతుండగా అనిపించింది—చెక్‌లు, లక్షలు, డబ్బులు— బాబు ఆకలి తీర్చలేవు. వాడి ఆకలి తీర్చే ''అమృత ధారలను'' పిండలేవు. వట్టిపోయిన ఆవు పొదుగు పిండితే పాలు వస్తాయా? అలాగే! తరగని ధనసంపదా, కార్లు, మేడలు, కళ్ళు చెదరగొట్టే అందం ఎయిర్ కండిషన్డు రూంలు, నౌకర్లు, చాకర్లు, నగలు, చీరలూ, పేరు ప్రతిష్ఠలు ఇన్ని వున్నాయి. ఇన్ని వున్నా నేను బికారిని. నా కన్నబిడ్డ కడుపాకలి దీర్చలేని కటిక దరిద్రురాలను. వాడాకలితో ఏడ్చినప్పుడు త్రాగరా తండ్రీ అని 'రొమ్ము' కుడుపలేని పాపిష్టిదాన్ని!

నా గుండెల్లో కుదుళ్ళు కదులుతున్నాయి. నా మనస్సులో కుళ్ళగింపు మొదలయింది. నాకేడుపు ముంచుకొస్తోంది. నా కనుకొలకుల్లో కన్నీరు వుబికింది.

సేల్స్‌టాక్స్—

* అమ్మకంమీద పన్ను

(వస్తువులు కొన్నవారి దగ్గరనుంచి అమ్మినవారి ద్వారా ప్రభుత్వం అతి సునాయాసంగా మర్యాదగా వసూలుచేయు పన్ను (నోటీత్, అలా అయితే ప్రతి వ్యక్తి దగ్గర ముప్పైరెంకు పాల్లే వసూలు చేయగలరు).

అవి అక్కడే ఆగిపోవాలి. అక్కడే ఇంకి పోవాలి. అక్కడ్నుంచి ఒక్క బొట్టు కూడ క్రింద పడకూడదు. నా బుగ్గల్ని తడుపకూడదు నా మేకప్‌ను చెరప కూడదు. నా భర్త నొచ్చుకుంటాడు. వెళ్ళబోయే పార్టీలో అందరూ 'చిన్న చూపు' చూస్తారు. అది నా భర్త సహింపరాని విషయం.... నేను ఏడవ కూడదు. కన్నీరు కార్చ కూడదు. అయ్యో. నేనెంత దౌర్భాగ్యురాల్ని. చాటుగా కన్నీరు కార్చేటందుకు కూడ స్వేచ్ఛలేని జానినను....ఛీ. ఛీ.- నేను ఏడవ కూడదు. ఎక్కడయినా బొమ్మలు ఏడుస్తాయా? కన్నీరును మళ్ళీ వెనక్కి గుండెల్లోకి లాక్కోవాలి? ఎలా?

....ఇంతలో ఫోన్ మ్రోగింది. వారు చేశారు. "రీటా వచ్చిందా? నీ మేకప్ అయిపోయిందా? ఈ మేకప్‌లో నీవు ఎంత అందంగా వున్నావో? ఎలా వున్నావో నాకు చెప్పవా. రత్నా! "అని ప్రశ్న వెంట ప్రశ్న అడిగారు. 'అరగంటలో వస్తున్నాను. ఈ లోపల 'బాబిగాడ్ని' ఎత్తుకొని మేకప్ అంతా పాడుచేసుకోవద్దు." అని మరీ మరీ చెప్పారు.

అబ్బ. ఈయనకు నేనంటే ఎంతఇంటరస్టు ఇదంతా నా మీదనా? లేక నా అందం మీదనా?....ఎక్కడ్నుంచో నా హృదయం లోకి మెల్లమెల్లగా బరువు దిగుతుంది__ బరువెక్కిన హృదయపు లోతుల్లోంచి ఆలోచనలు మెల్లగా పైకి తేలాయి.... తల దిమ్ముగా వుంది. ఫ్రిజ్‌లోంచి డ్రింకు తీసికొని త్రాగాను. కాస్త రిలీఫ్‌గా వుంది. సోఫాలో కూర్చొని. కళ్ళు మూసుకున్నాను.

—నాలుగు నెలల క్రితం జరిగిన ఆ సంఘటన కళ్ళముందు మెదిలింది. ఆ రోజు ఇంకా నాకు బాగా గుర్తు వుంది. ఆయన కంపెనీ పనుల మీద బొంబాయి వెళ్ళారు. నాకు ప్రసవ నొప్పులు వచ్చాయి. డాక్టర్ మాధవి నర్సింగ్ హోంలో రాత్రి ఏడుగంటలకు బాబును కన్నాను. డాక్టరు మాధవి అప్పటి కప్పుడే బొంబాయికి ట్రంక్‌కాల్ బుక్ చేసి ఈ విషయం

ఇన్‌కంటాక్స్

※ పన్నుపై పన్ను

(ప్రతి వ్యక్తిని సంవత్సరానికోసారి గట్టిగా పళ్ళూడగట్టి పన్ను కట్టించుకొనే పద్ధతి యిది. ధనార్జనాపరులను తమ ముప్పయ్యో ఏటనుండి ముప్పైరెండు మార్లు వరుసగా పళ్ళూడగొట్టుంది ప్రభుత్వం. ఆఖరి పన్ను వూడగొట్టేసరికి పన్నూడగొట్టుకుంటున్న వ్యక్తి వుండనూ వచ్చు లేక పూర్తిగా వూడిపోనూ వచ్చు)

వారికి చెప్పింది. ఆయన ఎంతో సంబర పడి పోయారట. బొంబాయిలో ఆయన కున్న ఎంగేజ్‌మెంట్లు అన్నీ కట్ చేసు కొని రేపు మార్నింగ్ ప్లేన్‌లో వస్తున్నా నని చెప్పారట. మాధవి చెప్పింది. రాత్రి పదకొండు గంటలకు సూకు మగతవిడి మెలకువ వచ్చిన తర్వాత.

''మీరంటే మిష్టర్ రావు కెంత ప్రేమండీ'' అంది. (నలభై ఏళ్ళు వచ్చినా ఇంకా మిస్ గానే వుండిపోయిన మిస్ ఢాక్టరు మాధవి. ఒక విధమైన 'జెలసీ' తో.)

తెల్లవారకుండానే ఆయన వచ్చారు. ఎయిర్ పోర్టునుండి బంగళాకు కూడ వెళ్ళకుండా నేరుగా అక్కడికే వచ్చారు. వుయ్యాల తొట్టిలో వున్న బాబును చూచి ఈయన చిన్నపిల్లవాడిలా సంబర పడి పోయారు. నా మనస్సులో తీపిగా ఏదో వులికింది.

తర్వాత ఏదో గుర్తు వచ్చినట్లు కంగా రుగా. ''అన్నట్లు నీవు బాబుకు పాలి చ్చావా?'' అని అడిగరు ఇంకా ఇవ్వ లేదన్నాను. ఆయన తేలిగ్గా గాలి పీల్చి ఇవ్వొద్దు సుమా అని నన్ను హెచ్చరించి డాక్టరు మాధవి రెసిడెన్సీ వయిపు హడా వుడిగా వెళ్ళిపోయారు. డాక్టరు మాధవి రెసిడెన్సీ కూడ ఆ కాంపౌండులోనే ఉంది.

ఒక గంట పోయిన తర్వాత సిస్టరొచ్చి నాకు ఇంజెక్షన్ ఇచ్చి. ఏవో టేబిలెట్సు మింగించి వెళ్ళింది. విన్నట్నుంచి మాటి మాటికి ఏవో ఇంజెక్షన్లూ టేబిలెట్సూ ఇస్తూనే వునార్ను. ఇవి కూడ ఆ బాపతే అనుకున్నాను. కాని మర్నాడు తెల్సింది. ఈ ఇంజెక్షన్సు టేబిలెట్సు సహజ సిద్ధంగా నా బాబుతో పాటే నాలో పుట్టిన పాల వూటను ఎండ కట్టటానికి ఇచ్చిన మందు లని. నా మనస్సు వికలమయింది.

ఎంత పనిచేశారు? అసలెందుకిలా చెయ్యవల్సి వచ్చింది? నా బాబు నోటి దగ్గర పాలను తియ్యవల్సిన అవసరం వీళ్ళకెందుకు? ఇంత నీచానికెందుకు వది గట్టారు?

ఆ దుఃఖంలో నా ఆలోచనలు దేముడి వయిపు మళ్ళాయి. నిజంగా ఆయన ఎంత దయామయుడు? నారుపోసిన వాడే నీరు పోస్తాడన్నట్లుగా పుట్టిన ప్రతి పసిగ్రుడ్డు మొదటిసారిగా నోరు తెరచి తెరవగానే. ఆ పసిగ్రుడ్డు గొంతు తడపడటానికి. ఆ బుజ్జిపొట్ట ఆకలి తీర్చటానికి తల్లి వక్షోజాల్లో పాలచుక్కలు నింపి 'నీ ఆహార మిదిగోరా బుజ్జిగా!' అంటాడు. భూమి మీదకు తీసుకొచ్చావు. ఆకలి తీర్చుకోవ టానికి దారి చూపలేదనే నిందను ఆయన తన మీద వుంచుకోడు ఇలా ఆయన తన విధిని ఎంతో నేచురల్‌గా నిర్వహిస్తాడు. నిజంగా. ఇది ఎంత సహజంగా, సున్ని తంగా నిర్వహింపబడే ప్రకృతి కార్యం? కాని, 'పొదుగులు' కోసే ఈ మనుషులు


ఆ విధాత పెట్టిన నోటి దగ్గర ఆహారాన్నే తీసేస్తారు.

రెండో రోజు తర్వాత నా భర్తనిఅడిగాను. "ఎందుకిలా చేశారని?"

ఆయన నవ్వారు. నవ్వి, అన్నారు:

"నీ కోసమే, వాడు పాలతోపాటు నీ బ్యూటీనీ తాగేస్తాడు.... నీవు ముసలి దొక్కువు అయిపోతావు... నీవు ఎప్పుడూ ఫ్రెష్‌గా, నలగని పువ్వులాగా అందంగా వుండాలి. నేను గర్వించే నీ బ్యూటి చెడకూడదు. చెదిరి పోకూడదు."

నా మనస్సు ముక్కలు ముక్కలయింది. ఎప్పుడూ నలగని పువ్వులా వుండాలి అనుకునే ఆయన అసలు నన్ను తాకకుండా వూరుకో వచ్చుగా! వూరు కున్నాడా? మరి, ఈ బాబు ఎందుకు పుట్టాడు? ఆయన గర్వంకోసం, ఆయన ఆనందం కోసం, నా కిష్టమున్నా లేక పోయినా ఎన్నో చేశాను. చేతులు లేని రవికలు తొడిగాను. వళ్ళంతా ఎక్స్ పోజు చేసే బట్టలు కట్టాను. పెదాలకు రంగు పూసుకున్నాను. కిట్టమున్నా చీర కట్టాను. క్లబ్బుల కెళ్ళాను; పార్టీలకెళ్ళాను; బాల్సు కెళ్ళాను. ఇది హైక్లాస్ సొసైటీలోని హైక్లాసు నాగరికత అంటే ఆయన ప్రోత్సాహించుకుంటారని నేను లోలోపల సంతోషించి, అడ్డమైన వెధవలతో కలిసి డాన్సులు చేశాను. పేదయింట్లో పుట్టి పెరిగిన ఆడపిల్లనయి వుండికూడ ఆయన నాగరీకమన్న ప్రతిదాన్ని అలవర్చుకున్నాను. నా యిష్టా యిష్టాలతో ప్రమేయం లేకుండా, ఆయన కోసం, ఆయన డిగ్నిటీకోసం - ఆయన కోరిన విధంగా ఆయన మనసుకు నచ్చిన తీరులో షో కేసులోని బొమ్మలాగా బ్రతుకుతున్నాను. ఇన్ని....ఇన్ని చేశానే ఈ ఒక్క చిన్న విషయంలో నా కన్న బిడ్డకు తల్లిగా నేను నా పాలిచ్చుకునే పాటి స్వతంత్రం కూడ నాకు లేకుండా పోయింది. ఇన్ని వుండి ఏం లాభం? నాది బానిస బ్రతుకు కదా! పంజరపు బ్రతుకు కదా?—మళ్ళీ ఏం అంటు



Bensons-2141 TEL

· ర చూడు— నా కోసం—నా కోసం
నా దుఃఖం కట్టలు త్రెంచుకుంది.

నాకోసం కాదు—మీ కోసం—మీ కోసం....'' ఇంక ఆ పైన మాట్లాడలేక పోయాను. దిండులో తలదూర్చి ఏడుస్తూ పడుకున్నాను

ఆ తర్వాత బాబుకు పోతపాలు పడ లేదు. వాంతులు. విరోచనాలు అయ్యాయి. జ్వరమొచ్చింది. బొద్దుగా బంతిలాగా వుండేవాడు చిక్కిపోయాడు. తర్వాత డాక్టరు సలహామీద బాబుకు పాలు ఇవ్వటానికి యీ సీతమ్మను కుదర్చటం జరిగింది. రోజూ మూడు పూటలా సీతమ్మ వచ్చి బాబుకు పాలిచ్చి పోతుంది. మిగతా వేళల్లో ఏ ఫారెక్సో, గ్లూకోజు నీళ్ళో పట్టుతాము.

తర్వాత తర్వాత సీతమ్మ బాబుకు పాలివ్వటానికొచ్చినప్పుడల్లా నా మనస్సు పడే చిత్రవధ, నా గుండెల్లోని కోత, మూగగా ఏడ్చే నా హృదయ బాధ వగ వారికి కూడ వద్దని భగవంతుని ఎన్నో సార్లు రెండు చేతులూ జోడించి ప్రార్థించాను

బాబును మొదట్లో నేను ఎత్తుకున్నప్పుడల్లా వాడు పాలకోసం నా పమిట చెంగుని ఆ బుల్లి చేతులతో లాగి పారేసి నా వక్షస్థలంకేసి వాడి మొగాన్ని రాస్తూ ఆ బుల్లినోరును తెరచి ''ఆ. ఆ'' అని అన్నప్పుడల్లా నా నవనాడులు కృంగిపోయేవి. ఎందుకురా నాయనా అంత కవ్వర్లాడి పోతున్నావు? ఏమి కావాలనిరా? అలా దేవుల్లాడుతున్నావు? నా దగ్గర ఏముందిరా? నీ ఆకలి తీర్చేపాలు నా దగ్గర లేవురా? రాతి బొమ్మనురా తండ్రీ! కావాలంటే నా రక్తాన్ని బొట్లు బొట్లుగా రాలుస్తాను. కానీ నీ గొంతు తడిపే పాల చుక్కలను రాల్చలేని పాపిష్టిదాన్నిరా అని నాలో నేను కుమిలిపోయేదాన్ని.


చిన్నప్పుడు మేము బొమ్మలాట లాడుకునేటప్పుడు నేను 'అమ్మ'లాగా పమిట వేసుకొని చెక్కబొమ్మను వళ్ళో పెట్టు

కార్టూన్స్

● కార్టూనిష్టులకు ప్రత్యేకం.

'జ్యోతి'కి పంపే కార్టూనులు యిండియన్ ఇంక్‌తో వేసినవే అయి వుండాలి. అలా కాని పక్షంలో స్వీకరింపబడవు.

—మేనేజర్.



కొని పాలిస్తున్నట్టుగా అనుకున్న ఆ ఆటలన్నీ నాకు మనోఫలకం మీద ప్రతిబింబించేవి. నా మనస్సు తూట్లు తూట్లు పడేది. అప్పుడు చిన్నప్పుడు వుత్త బొమ్మలకు వుత్తుత్తి పాలు యిచ్చాను. తీరా యిప్పుడు నిజంగానే నా పిల్లవాడికి పాలివ్వ వచ్చేసరికి నేను వుత్త ప్రాణం వున్న బొమ్మనయి పోయాను. అదే విచిత్రం!

బాబు ఈ మధ్య సీతమ్మను చూడగానే గుర్తు పట్టి, తనకు పాలిచ్చే తల్లి వచ్చిందన్నట్లు కేరింతలు కొట్టుతున్నాడు. నన్ను పరాయి మనిషిని చూసినట్లు చూస్తోన్నాడు. ఇది తలచుకొంటే నా గుండెలు బ్రద్దలవుతున్నాయి సీతమ్మను చూచి ఈర్ష్యపడేదాన్ని. సీతమ్మ నల్లగా, లావుగా చింత మొద్దులాగా వుంటుంది. ఈ మనిషా నా బంగారు బాబుకి పాలిచ్చేది? ఈ 'మురికి మనిషి' వంట్లోంచి వచ్చే ఆ 'మురికి పాలు' నా బాబు త్రాగుతున్నాడా అని అసహ్యించుకునేదాన్ని. కాని, తర్వాత తర్వాత ఆమె పాలే నా బాబుకు జీవధార అని, పాపం ఆ సీతమ్మను అసహ్యించుకోవటంలో అర్థంలేదని, నన్ను నేను సమాధాన పరచుకోవటం అలవరచుకున్నాను. సీతమ్మను చూచినప్పుడల్లా నానాగడ్డితిని, బురదల్లో, గుంటల్లో పండుకొని యీ మనుషుల చేతుల్లో తన్నులు తింటూ కూడ, మళ్ళీ వాళ్ళకే పాలధారలు కార్చే గేదెలు, ఆవులు గుర్తుకొస్తాయి. అలాంటప్పుడు సీతమ్మ యెడల నా మనస్సంతా కృతజ్ఞతాభిమానాలతో నిండిపోతుంది. ఒక విధంగా సీతమ్మ నొక విధమైన పూజ్యభావంతో చూడటం అలవరచుకున్నాను. నా బ్రతుకింతే అని సమాధాన పడటం కూడ నేర్చుకున్నాను.

అయినా, అప్పుడప్పుడు పాలకోసం బాబు ఏడ్చే ఏడ్పువిని చూసి, ఆ ఏడ్పును మాన్ప లేని నా చేతకానితనానికి ఇలా కుమలటం, కుళ్ళటం తప్పటం లేదు.

* * *

నేనిలా ఆలోచిస్తూ సోఫాలో కళ్ళు మూసుకొని వుండగా ఆయన కంపెనీ నుండి వచ్చారు. నన్ను చూడగానే ఆయన మహదానందంతో పొంగిపోయారు—మిస్ రీటా నేర్పుతో చేసిన మేకప్ చూసి.

"యు, రియల్లీ లవ్‌లీ రత్నా!" అని తెగ మెచ్చుకున్నారు. ఒక జీవం లేని నవ్వు నవ్వాను. మనస్సును రాయిని చేసు కున్న ఆడది ఇంకేం చెయ్యగలదు?

తర్వాత, మా ఇంపాలాకార్లో పార్టీ కెళ్ళాం. పార్టీలో అందరి కళ్ళూ నామీదనే వున్నాయి.

మిష్టర్ మెహతాకు నన్ను పరిచయం చేశాడు నా భర్త. మిష్టర్ మెహతా ఈరోజు వుదయమే బొంబాయి నుండి వచ్చారు. ఆయన కోటికి పడగలెత్తే ధన వంతుడు.

మెహతా నన్ను గుచ్చి గుచ్చి చూస్తూ "మిష్టర్ రావూజీ, మీకీ మధ్య బాబు పుట్టాడు అన్నారు కదూ!" అని అడిగాడు నా భర్తను.

ఎవును అని ఆయన తల ఆడించేరు.

"నో, ఐ డోంట్ బిలీవ్!"

"వాటీస్ రాంగ్ విత్ యు!" నా భర్త అర్థంకాక అడిగాడు అమాయకంగా.

మెహతా పకపక నవ్వాడు. "ఐ వర్స్ రైజ్-మిసెస్ రావు ఈజ్ సో ప్రెష్ అండ్ సో ఛార్మింగ్—" అని అంటూ అతను తన చూపులను నావక్షసీమమీదకు ప్రసరింపజేశాడు.

మెహతా ఏ వుద్దేశ్యంతో అన్నది నా భర్త అర్థం చేసుకున్నాడు, అర్థం చేసు కున్నాక వుత్సాహంతో పొంగిపోయాడు. కిసకిస నవ్వాడు.

మెహతా మళ్ళీ అన్నాడు—"మిష్టర్ రావ్ మిమ్మల్ని చూస్తుంటే నిజంగా నాకు అసూయగా వున్నది. ఎనీ హౌ మై కంగ్రా చ్యులేషన్స్", తన పాడు చూపులను నా వక్షోజాలమీదనుంచి మరల్చకుండానే.

యీసారి మొగం మతాబాలాగా వెలిగి పోయింది. "థాంక్యూ, థాంక్యూ" అంటూ పొంగిపోయారు.

నాకయితే అరికాళ్ళలోంచి వణుకు బయలుదేరింది. నేను నిలువునా దహిం చుకు పోతున్నట్లుంది. వాడి అసభ్యమైన చూపులు నామీద నైట్రిక్ ఏసిడ్ చిమ్ము తున్నట్లనిపించాయి.

మెహతాగాడి లాటి వెధవల వెధవ చూపులను ఆకట్టుకోవటానికి, ఇలాటి నీచుల ఇట్టి మురికి అభినందనలను అందు కోవటానికన్న మాట నా భర్త నేను తాజాగా, నలగని పువ్వులాగా వుండాలని తహతహ లాడింది. నన్ను ఒక 'బొమ్మ'ను చేసి వెంట త్రిప్పుకుంటున్నది. నా కన్నబిడ్డకు నన్ను పాలిచ్చుకోనీయ కుండా చేసింది, ఇందుకన్న మాట!

ఇదీ నాగరికత! భగవాన్! ●

పనికిరాని పరిజ్ఞానం

* అఫ్గనిస్తాన్ పార్లమెంటు పేరు-షోరా.

* ప్రతి దేశం "స్పేస్" జరపటానికి కొంత స్థలం కేటాయించుకుంటుంది. దాని పేరు-ఎస్పైవేట్.

* 'క్వోరం' అంటే ఒక మీటింగ్‌ను అమలు పరచటానికి నిర్ణయించిన కనీస సభ్యుల సంఖ్యన్నమాట.

* మీరు చూశారో లేదో ఎస్కిమో ప్రజల యిండ్లు డోమ్ షేపులో వుంటాయి. వీటిని 'ఇగ్లూ' అంటారు.

* విమానం యొక్క స్పీడును కొలిచే సాధనం టికో మీటర్.

* రాత్రులందు పచ్చని చెట్లక్రింద విద్రించడం ఆరోగ్యానికి మంచిది గాదు. ఎందుచేతనంటే చెట్లు రాత్రులందు ఆక్సిజనును మాత్రమే తీసుకొని కార్బన్ డయాక్సైడ్‌ను వదిలి వేస్తాయి. యీ అమిత కార్బన్ డయాక్సైడ్ ఆరోగ్యాన్ని చెడగొడుతుంది.

* టైట్ డ్రస్ వేసుకోవడం వల్ల కూడా ఆరోగ్యానికి భంగం కలుగుతుంది. టైట్‌గా వుండటం వల్ల శరీరం పెరక్కపోవటమే కాకుండా ఎక్కువ గాలిని పీల్చకుండా చేస్తాయి.

సేకరణ: గాథంశెట్టి రాజేంద్ర
విజయవాడ.

చిన్నతల్లి కాకా హోటేలు
లోక

"సైపప్ లైన్లు...ఎరువుల జట్టీ...
చిన్న తల్లి హోటేలు,...
దిగాల్సార్! దిగాలి!" అంటూ బస్సు తలుపుమీద ఒక్క చరుపు చరిచేడు క్లీనరు రాములు. రెండో నెంబరు బస్సు బుర్రుమని శబ్దం చేస్తూ ఆగింది. బస్సు పూర్తిగా ఆగకుండానే ఒడుపుగా క్రిందకు దూకి మళ్ళీ స్టేజి పేర్లన్నీ ఏకరువు పెట్టేడు.

వాడి అరుపు విని ప్రక్కనే వున్న పాక హోటేల్లోంచి తల బయటకు పెట్టి చూసింది చిన్న తల్లి!

"ఏర్రోయ్! నా ఒటేలుని కూడా ఒక స్టాపు చేసి పారేసినావేటి? ఒకసారి ఇలా వచ్చి టీ తాగిపో!" అంటూ ఆప్యాయంగా పిల్చింది.

"ఇప్పుడు కాదే! మాపులికొస్తాను. బుడ్డి జాగర్త చేసి వుంచు" అంటూ చిన్న తల్లివి అపాదమస్తకం తినేసేలా చూసి ముసిముసిగా నవ్వేదు రాములు.

ఆ నవ్వుతో కిళ్ళీతో గారబట్టిన వాడి పళ్ళన్నీ బయటకు వచ్చి అసహ్యంగా తొంగి చూశాయి!

చిన్నతల్లి 'గుయ్యి'మంది!

"ఒరారే! నీ పిటీ బస్సుకి నాగే నీ నోటికి కూడా బ్రేకుల్లేకుండా పోతోం దేర్రోయ్! కాస్త ఒళ్ళు దగ్గిర పెట్టు కుండు!....ఈ చిన్నతల్లంటే ఏటను కున్నావో...." అంటూ బూతుల దండకం ప్రారంభించింది.

రాములు అదేం వినిపించుకోకుండా "ఆ! ఎక్కాల్సార్! ఎక్కాలి! మల్కాపురం, శ్రీహరిపురం, యారాడా పార్కు!" అంటూ మనుషుల్ని ఒడుపుగా లోపలకు కూరి తాను ఊచ పట్టుకొని వేళ్ళాడుతూ మళ్ళీ బస్సు రేకుమీద మరో చరుపు చరిచేడు! "ఎనకాల నెంబరు ఫిప్టీనొ స్తుంది... కాస్త ఉషారుగా పోనీవోయ్ నాగేశ్వర్రావ్!" అంటూ డ్రైవర్ని తొందరచేశాడు.

మత్తగజంలా మెల్లగా ముందుకు కదిలిన బస్సు లేడిలా వేగాన్ని పుంజు కుంది।

పింధియా జంక్షను దాటి బస్సు కను మరుగయ్యేంతవరకూ రాములుగాణ్ణి తిడు తూనే వుంది చిన్నతల్లి.

చిన్నతల్లి నోరు తిడుతున్నా, ఆమె చేతులు మాత్రం చకచకా తమ పనిని చేసుకుపోతున్నాయి. ఒక చేతిలోని టీ ఫిల్టరులోకి మరో చేతిలోని గ్లాసులోంచి మరుగునీళ్ళు పడి కింద సిల్వర్ మగ్గులోకి బొట్టు। స్థూపంలాగ క్రిందనుండి పై వరకూ ఒకటే పుష్టిగా వుంటుంది। గెల వేసిన అరటిచెట్టులా పిటపిటలాడుతూ వుంటుంది। 'లైట్ హౌస్' కొండమీద నుండి యారాడ లోయలోకి దిగిన వంపు ల్లాగ, నడి నెత్తిమీదనుండి దిగిన జుట్టు పాయల్లా విడి ప్రక్కలకు దిగి మెడ వెనక్కి మళ్ళీ చక్రంలా చుట్టుకున్నట్లు వుంటుంది। అమావాస్య నాటి చీకట్లో 'రెడ్ లైట్ హౌసు'లాగ చెవుల్ని కప్పిన నల్లని జుత్తు మధ్యనుండి రెండు రాళ్ళు ఎర్రగా మెరుస్తూ వుంటాయి।

హోటల మేనక అను ఉద్యోగవిజయాలు

'డికాషన్' దిగిపోతోంది. మగ్గులోని డికాషను మరుక్షణంలో చేయెత్తుకు లేచి పాలగ్లాసులోకి ఒలికి టీ రూపాన్ని సంత రించుకుంటోంది. నురుగు తేలేవరకూ పైకీ కిందకీ పరుగెత్తిన 'టీ' గ్లాసుల్లో నిండి బల్లమీదకు 'సప్లయి' అయిపోతోంది.

చిన్నతల్లి పేరుకు మాత్రమే చిన్న తల్లిగానీ, చూడటానికి మాత్రం పెద్ద తల్లిలాగే వుంటుంది।

గుండ్రని ముఖం, వెడల్పయిన నుదురు, నుదుట నయాపైసంత కుంకుమ అప్పుడే చింతపండు పెట్టి తోమిన కొత్త ఇత్తడి సిబ్బిలా అతి శుభ్రంగా వుంటుంది చిన్నతల్లి.

చిన్నతల్లికి ఈ కాకా హోటలే కాకుండా 'బోల్డు' సైడు బిజినెస్సులు వున్నాయి. ఓడలమీద వచ్చే ఖరీదయిన మందు సీసాల్ని ఒడుపుగా సంపాదించి,

ద్విభాష్యం రాజేశ్వరరావు

మూడు రెట్ల లాభానికి బ్రోకర్ల ద్వారా అమ్మింపచేస్తుంది!

ఎనిమిది రూపాయల రేటు మీద పి. వియా జంక్షన్‌లో ఎనిమిదివందల రూపాయలు వడ్డీలకు తిప్పుతోంది!

చిన్నతల్లి హోటల్లో బోండాలు తిన్న వాడెవడూ మరి ఆ రుచి మరిచిపోడు! ఆ రూటులో వచ్చే పోయే సిటీ బస్సు కండెక్టర్లూ, క్లీనర్లూ చిన్నతల్లికి పేరు పేరునా తెలుసు. ఎరువుల ఫ్యాక్టరీకి గంధకం తోలే ట్రక్కు డ్రయివర్లందరినీ చిన్నతల్లికి బాగా తెలుసు! 'బేసులో నేవీ వాళ్ళ దగ్గరనుండి బొటరు హార్బరులో కూలోళ్ళవరకూ అందరూ చిన్నతల్లి హోటల్లో ఒకప్పుడు టీనీళ్ళు తాగినోళ్ళే! అదీకాక ఆ చుట్టుప్రక్కల మళ్ళీ సింధియా జంక్షనువరకూ టీ కొట్టే లేదు. అందుకే చిన్నతల్లి బేరానికి లోటుండదు. ఉదయం నుంచి రాత్రి రెండుగంటలవరకూ రెండు చేతులా నిండుగా ఆర్జిస్తోంది. ఆమె మెడలో వున్న జిగిపీ గొలుసు లగాయతు చెవులకున్న రాళ్ళ దుద్దులవరకూ అన్నీ దాని ఆర్జనమీద కొన్నవే!

చిన్నతల్లికి ఇంకా పెళ్ళవలేదు! దానికి ఇంతలో చేసుకోవాలని కూడా లేదు! ఎవడో ఒక మొగవెధవ క్రింద అణ్గిమణ్గి తొముతూ పడివుండటమంటే దానికి సుతరామూ ఇష్టం లేదు 'తినడానికి తిండి వుంది. సినీమాలకి డబ్బుఉంది. పక్క లోకి దొరబాబుంటే ఇంక పెళ్ళెందుకు!' అనేది చిన్నతల్లి అభిప్రాయం! ఐదేళ్ళ నుండీ అందుకే చిన్నతల్లి వ్యాపారాలన్నీ నిర్విఘ్నంగా సాగిపోతున్నాయి!

''ఆ! స్పెషల్ టీ! స్ట్రాంగ్! పంచదార తక్కువా!'' అంటూ అరిచేడు సిసింద్రీగాడు, గ్లాసులు కడిగి టేబిలుమీద పెడుతూ.

"స్పెషల్ టీ ఎవుడికిరోయ్!''అంటూ చిన్నతల్లి సిసింద్రీగాడి వైపు చూసింది. అంతలోనే దాని దృష్టి సిసింద్రీగాడి మీద నుంచి మరలి అప్పుడే వచ్చి బెంచీమీద కూలబడిన పోలీసు అప్పలస్వామి మీద పడింది!

అప్పలసామి 'సాపర్స్ బ్రిడ్జి దగ్గరకి అప్పుడప్పుడు బీటుకొస్తూంటాడు! ఆ వంతెనమీద 'వన్ వే ట్రాఫిక్' అవటం వలన వచ్చేపోయేబస్సులతో ఎప్పుడూ ఏవో గొడవలు వస్తూనే వుంటాయి, బస్సులు. లారీలే కాకుండా కోరమాండల్‌కీ, కాల్టెక్సుకీ వేగన్లు తెచ్చే ఇంజన్లు కూడా ఆ బ్రిడ్జీ మీదనుండే రావాలి! అక్కడ జండా చూపించి ట్రాఫిక్ కంట్రోల్ చేయటానికి ఒక కుర్రాడు వుంటాడు. కాని వాడి జండా రూల్సు ఎవ్వరూ పాటించరు! అందుకని ఓ ఏడాది నుండీ అక్కడ ఒక బీటు కానిస్టేబుల్ని వేస్తున్నారు. కానిస్టేబులు కాదుగదా. కలెక్టరొచ్చి అక్కడ నిలబడ్డా గొడవలు మాత్రం తప్పవు! రెండు

వైపులనుండీ బస్సుల వాళ్లు బ్రిడ్జిమీద కొచ్చేస్తారు. మధ్యలోకి వచ్చాక 'నువ్వు వెనక్కి వెళ్ళు!' అంటే 'నువ్వెళ్లు' అని పోట్లాడుకుంటారు. ఒక గంటకుగాని ఆ తగువు వల్లారదు! ఈ లోగా రెండు వైపులా వాహనాలు అరమైలు పొడవున తోకలా తయారవుతాయి! మళ్ళీ అన్నీ వెనక్కి వెళ్ళి ట్రాఫిక్ క్లియర్ అయ్యే సరికి మరోగంట పడుతుంది. ఉన్న ఒక్క బీటుకానిస్టేబులూ బీడీ కాలుస్తూ నిలబడటం తప్ప ఇంకేమీ చేయలేడు! ఈ వేదాంతం కూడా నేటి నీ మొకానికి!" అంటూ ఛీత్కారంగా అప్పలసామి వైపు చూసి "ఒరేయ్! ముందు అడివ్వాల్సిన పద్దాను గణాలు పుచ్చుకో!" అంది పిపింద్రీ గాడితో.

పిపీంద్రీగాడు మాట్లాకుండా ఓసారి అప్పలసామి వైపు చూసి తర్వాత టేబిలు మీది ఖాళీ గళాసుల్ని తీసి బాల్చీలో పడేస్తున్నాడు!

అప్పలసామి లాగు జేబులోంచిపొగాకు

'అరాచకం' ఎక్కడయినా ఒకటే! అంతస్తునుబట్టి తారతమ్యాలు!

ప్రభుత్వమే గడ్డి తింటూంటే ప్రజలేం చేస్తారు?

అప్పలసామికి బాగా తలకెక్కింది! అందుకే అతడు డ్యూటీలో సగంసేపు బీటు వదలి చిన్న తల్లి హోటేల్లోనే వుంటాడు!

"ఎవుడికేటి. నాకే! నీ టీ కొట్టుకొచ్చి స్పెసలు టీ తాగేవోడు ఇంకెవడుంటాడు?" అన్నాడు అప్పలసామి చిన్నతల్లి వేపుచిలిపిగా చూస్తూ.

అప్పలసామి వయసు మళ్ళినా కోరిక మాత్రం మళ్ళలేదు!

"పైసా డబ్బులికి దిక్కులేకపోయినా. గోటుకేం తక్కువ లేదు! స్పెసలు టీ రెమ్మ తీసి రెండు వేళ్ళతో ఒకుపుగా తట్టి ఇసుక దులిపేడు. తరువాత రెండు పళ్ళ మధ్యా చిగురు బిగించి. ఈనె తీసి.పాయలు చేశాడు. చొక్కా జేబులోని కాగితం పొట్లంలోంచి పొత్తితీసి రెమ్మలమధ్య ఇరికించి చుట్ట చుటేడు! దాని చిగురు పళ్ళతో కొరికి ఉమ్మేసి తాపీగా అన్నాడు. "విన్నటి మాపులి టీతో కలిసి పద్దాలుగణాలు అయిందా! అయితే ఈ యేళతో రూపాయ వుద్ది! ఏకంగా రేపు రూపాయి నోటిచ్చేస్తాన్లే! రేపు మన మామూళ్ళు వసూలవుతాయి!" మాటలు క్లుప్తంగా ముగించి

ప్రక్కవాడి జేబులోంచి అగ్గిపెట్టె తీసిచుట్ట ముట్టించాడు.

"అదేం కుదర్దు! అరువు బేరాలతో ఇప్పటికే రెండొందల రూపాయలకి కాళ్ళొచ్చేయి. మీ కందరికీ పెట్టుబడెట్టి పోసించటానికి నే నిక్కడేం నోట్లు ముద్దరెయ్యటం లేదు!" అంటూ అప్పలసామి వైపుతిరిగి కస్సుమంది చిన్నతల్లి.

"నోట్లు ముద్దరెయ్యక పోతేనేం! సీసాల్ని రూపాయల కింద మార్చడం నేదేటి?" అంటూ కొత్త జబర్దస్తీ చూపించేడు అప్పలసామి.

"బెదిరిత్తన్నావేటొరే! సీలాటోళ్ళని లచ్చమందిని చూసేను. ఈ బెదిరింపులకి నేను లొంగుతాననుకున్నావేటి? నీకీయాళ టీ అరువిచ్చేదిలేదు! ఏం చేస్తావేటి?" అంటూ యుద్ధానికి దిగింది.

కొట్లో టీ తాగుతున్న వాళ్ళందరూ అప్పలసామికేసి తేలిగ్గా చూశారు. కొంత మంది హేళనగా నవ్వేరు! అప్పలసామి కూడా ఎంతయినా చీమూ, రక్తమూ, ఎర్రటోపీ వున్న పోలీసోడే! లంచాలు తిని ఎన్ని కేసులొగ్గేసినా, నెలాఖరున లైటు ల్లేని సైకిలు కేసులయినా పట్టుకుంటున్న వాడే!

చిన్నతల్లి మాటలతో వాడికి తల కొట్టేసినట్లయింది!

"నీకింత పొగరెక్కిందేటే! సరే అయితే, రేపీయాళకి నీ హోటేలు ఎక్కడుంటదో నే చూస్తాను!" అంటూ విసవిసలాడుతూ బెంచీ మీదనుండి లేచి వెళ్ళబోయాడు.

"వెళ్తే ఎళ్ళావుగానీ ముందు నా కివ్వాల్సిన పద్దానుగణాలూ ఇచ్చి మరీ ఎల్లు." అంటూ అడ్డుకుంది చిన్నతల్లి.

అడ్డుపడిన చిన్నతల్లిని పక్కకునెట్టి ముందుకి వెళ్ళిపోయాడు అప్పలసామి! కనుమరగయ్యేంత వరకూ వాణ్ణి తిడుతూనే వుంది చిన్నతల్లి!

అయితే, విసవిస లాడుతూ వెళ్ళి

మిస్ టేక్స్

మేనేజర్: నీ టైపింగ్ రోజురోజుకూ యింప్రూవ్ అవుతూంది. పది తప్పులే కనిపించాయి.

లేడీ టైపిస్ట్: థ్యాంక్యూ సార్!

మేనేజర్: రెండో లైను చదవనీ!



పోయిన అప్పలసామిగాడు ఇంత పనిచేసి తన కొంప ముంచుతాడని మాత్రం అనుకోలేదు చిన్నతల్లి। ఈయేళ పౌరుషానికి పోతే, రేపు కాళ్ళదగ్గరికి వస్తాడనుకొంది. కాని మర్నాడు ఉదయం తన హోటేలు ముందు పోలీసు జీపు ఆగగానే చిన్నతల్లి గుండెలో రాయిపడింది।

ముందు సీటులోంచి ఇనస్పెక్టరు రాఘవరావు బాబు, ఇంకెవళ్ళో ఇద్దరు ఆఫీసరూ దిగేరు। వెనుకనుండి అప్పలసామితో బాటు మరో ఇద్దరు కానిస్టేబిళ్ళు బయటకు దూకేరు।

"ఇదే పాకసార్। ఇంతకుముందు నేను చాలాసార్లు వార్నింగు లిచ్చేను

అయితే బొత్తిగా మొండి ఘటం బాబూ. బుద్ధులు కూడా సప్లయి చేస్తుంది సార్." అంటూ అప్పలసామి ఇనస్పెక్టరుబాబుకో చెప్తున్నాడు.

చిన్నతల్లి ప్రాణాలు పైకెగిరి పోయాయి!

'ఇనస్పెక్టరు రాఘవరావుబాబు ఇంతకు ముందు తన దగ్గిర లంచాలు తిన్నవాడే! అయితే మాత్రం, ఇంత మందితో కలిసి వచ్చాడంటే ఈసారి హడావుడే చేసేటట్టున్నాడు.' అనుకొంది చిన్నతల్లి.

'ఎంతపని చేసినావురా అప్పలసామీ!' అనుకుంటూ నెత్తిమీద చేతులేసుకుంది.

ఇనస్పెక్టరుబాబు చేతిలోని లాఠీ ఆడించుకుంటూ చిన్నతల్లి దగ్గిరకొచ్చేడు.

"చిన్నతల్లివి నువ్వేకదూ!" అన్నాడు ఆపాద మస్తకం వరకాయించి చూస్తూ.

"నేనే బాబూ!" అంది భయంగా ఇంతకు ముందు సీహరిపురాన్న కిళ్ళీబడ్డె వుండేది కదా!" అంటూ ఇంతకు ముందు రాఘవరావు తన దగ్గిర లంచం తిన్న రోజుల్ని కూడా జ్ఞాపకం చేయటానికి ప్రయత్నించింది.

"ఊఁ! అయితే నీకీ వ్యాపారంపాతదే నన్నమాట! అప్పలసామీ, వన్నాట్నైన్ మీ రిద్దరూ కలిసి అంతా సోదా చెయ్యండి అంటూ పోలీసుల్ని హెచ్చరించేడు రాఘవరావు.

ఇనస్పెక్టర్ నోటినుండి ఆ మాటలు రావటమే తరువాయిగా వాళ్ళిద్దరూ సింహాల్లా హోటల్లోకి ఉరికేరు!

హోటల్లో టీ తాగుతున్న వాళ్ళందరూ ఈ గొడవకి భయపడి ఒకళ్ళ వెనక్కాల మరొకళ్లు మెల్లిగా బయటకు జారుకున్నారు.

చిన్నతల్లి గొల్లున ఏడుస్తూ ఇనస్పెక్టరు బాబు కాళ్ళ మీద పడింది.

"బాబూ! నా కాపరాన్ని నట్టేట్లో కలిపేకండి! నా బతుకు బుగ్గులో పోసేకండి. మీకేం కావలిస్తే అదిచ్చుకుంటాను!" అంటూ గోలపెట్టింది.

కెమెరామెన్ ——————————

● రెడీ....లైట్సాన్.

ఇనస్పెక్టరు గట్టిగా కసురుతూ లాఠీ కర్రతో చిన్నతల్లిని పక్కకు తప్పించే శాడు.

''ఇదిగో సార్! అంతా ఫారిన్ సరుకే మీలాటి వోళ్ళకి కూడా ఇలాటి సరుకు దొరకదు!'' అంటూ వన్ నాట్ నైన్, 'వాట్ 69' సీసాలు పట్టుకొని బయటకు వచ్చాడు.

''అమ్మ గడుసు ముండా! ఎంత మంచి సరుకుదాచావే!'' అంటూ సంబరపడి పోయేడు ఇనస్పెక్టరు రాఘవరావు. కాకా హోటేల్లో బల్లక్రింద చిన్నతల్లి దాచిన సీసాల నన్నిటినీ జీపులోకి ఎక్కించేరు పోలీసులు!

తరువాత చిన్నతల్లిని చెరో రెక్క పట్టుకొని ఈడ్చుకొచ్చి జీపువెనక సీట్లో కూచో బెట్టారు.

చిన్నతల్లి ఏడుస్తూ పిసింద్రీగాడికి అంపకం పెడుతూంటే పోలీసు జీపు మెల్లగా కదిలింది.

ఆ విశాలపట్నానికి నడిరోడ్డు మీద కేవలం గొప్పవాళ్ళకి మాత్రమే అందే టంత ఎత్తులో హోటలు 'మేనక' వుంది!

ఆ హోటలునిండా దేదీప్య మానంగా వెలిగిపోయే నియాన్ దీపాలున్నాయి! గోడలనిండా అతిఖరీదయిన వర్ణచిత్రా లున్నాయి! నేలనిండా మెత్తని వెల్వెట్ని గుర్తుకు తెచ్చే కార్పెట్లు పరిచివున్నాయి! వాటి మీద నడుస్తూ వుంటే జన్మలో ఏనాడూ తాగని మనిషి కూడా తాగినట్టే ఫీలవుతాడు!

ఆ హోటలు ప్రాభవాన్ని కావలా కాస్తూ చుట్టూ ఎత్తయిన ప్రహరీ గోడ వుంది! గేటునుండి తిన్నగా లోపలకు వచ్చేస్తే హోటలు మధ్య భాగంలో విలా సంగా నీళ్ళు చిమ్మే ఫౌంటెన్ వుంది!

ఫౌంటెన్ క్రింద రంగు రంగుల చేప లున్నాయి!

ఆ చేపల ఒంపుసొంపుల్ని చూసి ఆనం దించేందుకు నీటి క్రింద రంగురంగుల దీపాలున్నాయి!

డైరెక్టర్ ——————————————

** కట్....లైట్సాఫ్.

ఆ హోటలు కొచ్చే పెద్దమనుష్యులకు మదిర అందజేయటానికి 'లక్కీస్టార్' బార్ వుంది। అందులో మదిర అందించే మత్తుతో బాటు కైపు అందించటానికి ఒక 'కైజారు' వుంది। ఆ కైజారు పేరు 'లూసీ।'

'లూసీ' సన్నగా జువ్వలా వుంటుంది; ఆమె జుత్తు ఉంగరాలు తిరిగి 'క్లిప్స్'తో బంధించబడి అందంగా వుంటుంది। ఆమె కళ్ళకు రాసుకున్న సుర్మాలూని మెరుపులా గాంధీగారిలాటి వాడినయినా 'లక్కీస్టార్' బార్‌కు లాక్కొచ్చేలా వుంటాయి। ఆమె చిరునవ్వు ప్రవరుళ్ళాటి వాడినయినాపందిరి మంచం మీదకు తోసేసేలా వుంటాయి।

ఆమె పెదాల్లోని తడిని, కళ్ళల్లోని మత్తును చూసి చలించని మనిషెవరయినా వుండే వాడు అసలు మగవాడు కాకపోయి వుండాలి।

ఆమె ఒంటి మీద దుస్తులు కప్పిన భాగంకంటె కప్పని భాగమే ఎక్కువగా స్పష్టంగా కనుపిస్తుంది। ఆమె ధరించిన దుస్తులు అతిపల్చగా వుండి ఆమెలోని ఒంపుల్ని సొంపుల్ని బయటకు తెస్తూంటాయి।

ప్రస్తుతం లక్కీస్టార్ బార్ మధ్య హాల్లో పల్చని నీలంరంగు వెలుగు క్రింద విలాసంగా నృత్యం చేస్తోంది లూసీ। ఆమెకు వెనుకగున్న వేదిక మీద నిలబడి, నలుగురు ఆర్టిస్టులు పాశ్చాత్య సంగీతాన్ని అందిస్తున్నారు। సంగీతానికి అనుగుణంగా 'స్టెప్స్' వేస్తూ నడుం కదిలిస్తోంది 'లూసీ।'

ఆమె చుట్టూ వున్న సోఫాల నిండా అనేక మంది పెద్ద మనుషులు కూర్చొని అమృతాన్ని సేవిస్తూ 'లూసీ' హొయల్ని తిలకిస్తున్నారు। అక్కడక్కడ ఖాళీగా వుండి పోయిన సోఫాలు వచ్చే మనుషులతో ఇట్టే నిండిపోతున్నాయి। హాలులోని 'బేరర్స్' అందరూ అతితెల్లని బట్టలు వేసుకొని అతి మెత్తగా అడుగులు వేసు కుంటూ నిశ్శబ్దంగా తిరుగు తున్నారు।

ఇనస్పెక్టర్ రాఘవరావు గబగబా అడుగు లేస్తూ ఆహాలులోకి వచ్చి ఒకవార సోఫాలో కూర్చున్నాడు।

ముందుగా తన చేతికున్న రేడియం వాచీలో టైము చూసుకొని తరువాత 'లూసీ' వైపు చూసేడు।

'లూసీ' అతన్ని గమనించినట్లు, ఒక చిరునవ్వు అలవోకగా పెదాలపై కదిలించింది.

పదకొండు కావటానికి ఇంకా అర గంట టయిముంది।

ఆ తరువాత ఆ హోటలు సాంప్రదాయాన్ని అనుసరించి ఒక్క నిమషం పాటు అన్నిలైట్లూ ఆర్పేస్తారు। ఆ చీకట్లో లూసీని ఎవరు చేజిక్కించుకో గలిగితే, వారికి ఆ రాత్రి ఆమెతో గడిపే అదృష్టం లభిస్తుంది।



ముందుగానే చేసుకున్న ఒడంబడిక ప్రకారం ఆ రాత్రి 'లూసీ' తనకే లభిస్తుందని రాఘరావుకి తెలుసు। అందుకే వాచిలోని ముల్లువంక ఆత్రంగా చూస్తూ కూర్చున్నాడు।

“సార్'' అన్న బేరర్ పిలుపుతో వాచీ నుండి మరల్చుకున్నాడు ఇనస్పెక్టర్ రాఘవరావు।

''ఆర్డర్ ప్లీజ్'' అన్నాడు బేరర్ మహావినయంగా.

“టు పెగ్స్ బ్లాక్ నైట్, 'చిప్స్' తీసుకురా:''

“జీ సాబ్।'' అంటూ ఎయిర్ ఇండియా మహరాజాలా వంగి సలాము కొట్టి అర్డరు తీసుకొని వెళ్ళిపోయాడు బేరర్।

ఇనస్పెక్టరు రాఘవరావు ప్రస్తుతం కాకీ దుస్తుల్లో లేడు। పాల నురుగును గుర్తుకు తెచ్చే తెల్లని టెర్లిన్ బట్టల్లో వున్నాడు. సాయంత్రం వరకూ టోపీ క్రింద బంధించబడిన అతని నల్లని ఒత్తయిన జుత్తు స్వాతంత్ర్యం పొంది ఒళ్లు విరుచుకుంటున్నట్లు గాలికి ఇటూ అటూ తుళ్ళుతోంది। అతని కళ్ళనిండా ఎర్రదనం, మాటలనిండా తీవి. ముఖం నిండా దర్పం వున్నాయి!

'బేరర్'' మెత్తగా అడుగులు వేసు కుంటూ వచ్చి ఒక ప్లేటుతో చిప్స్,గ్లాసుతో విస్కీ టేబిలు మీద వుంచాడు. ప్రక్క నున్న 'రేక్' లోంచి సోడాబాటిలు తీసి 'కార్క్' 'ఓపెన్' చేశాడు, ఫ్లాస్కు లోంచి 'ఐస్ క్యూబ్స్' తీసి గ్లాసులో వేసి మెల్లగా సోడా అందులో కలిపేడు. కాస్త దూరంగా వున్న 'అష్ట్రే' రాఘవరావుకు దగ్గరగా జరిపి అక్కడ నుండి వెళ్ళి పోయాడు.

రాఘవరావు జేబులోంచి 'బెన్సన్' పెట్టెతీసి సిగరెట్టు ముట్టించాడు, గ్లాసు లోని విస్కీ మెల్లగా చప్పరిస్తూ ఒకమారు హాలంతా కలయ జూశాడు.

ఆ పట్నంలోని అన్ని వర్గాల్లోని పెద్ద మనుషులూ ఆ హాల్లో వున్నారు. సింహాలు, గ్రామ సింహాలు, ప్రముఖ వ్యాపారవేత్తలూ వున్నారు. ఒకటిరెండు సింహాలు రాఘవరావుకేసి చూసి జూలు ఆడించాయి: ప్రక్క టేబిల వద్ద కూర్చున్న అమెరికన్ కంపెనీ ఉద్యోగి తన పక్క వాడు ఇంగ్లీషులో చెప్తున్న ప్రతి మాటకూ 'యా' అంటూ బుర్ర ఆడిస్తున్నాడు।

'బేరర్'. వచ్చి రాఘవరావు ఖాళీ చేసిన గ్లాసుని మళ్ళీ నింపి వెళ్ళాడు।

పదకొండు గంటలు దగ్గరవుతున్న కొద్దీ ఆ హాలులోని అందరి ముఖాల్లోనూ ఆత్రత హెచ్చవుతోంది. నిషా తలవరకూ ఎక్కిన కొంతమంది సోఫాల్లోంచి లేచి డాన్సు ప్రారంభించేరు. ఒక బట్టతల సింహం 'బేరర్'ని నోటికొచ్చినట్టు బూతులు తిట్టడం ప్రారంభించింది।


సంగీత వాద్యాలు తమ వేగాన్ని హెచ్చించాయి।

ఒళ్ళంతా అతి వేగంగా కదుపుతూ నృత్యం చేస్తోంది లూసీ!

ఖాళీ అయిపోయిన విస్కీ గ్లాసుని ఒక వారకు నెట్టేసి మరో సిగరెట్టు వెలి గించేడు రాఘవరావు.

వాద్యాలు తారాస్థాయి చేరుకున్నాయి।

సోఫాల్లోంచి ఒక్కరొక్కరే లేచి తూలుతూ, తుళ్ళుతూ, డాన్సు చేస్తూ 'లూసీ' వేపు అడుగులు వేయటం ఆరం భించారు! రాఘవరావు కూడా సోఫాలో నిలదొక్కుకోలేకపోయాడు. లేచి మెల్లగా అడుగులు వేస్తూ ఊగటం ప్రారంభిం చాడు. 'లూసీ' నృత్యం చేస్తూ మెలికలు తిరుగుతూ ఊగిపోతోంది। ఆమె శరీరపు



కదలికలతో హాలులోని వాళ్ళందరినీ పిచ్చెత్తించేస్తోంది।

అంతలోనే—హాలులోని దీపాలన్నీ ఒక్కసారి ఆరిపోయాయి. చిక్కని చీకటి హాలులో నిండిపోయింది. వాద్యాల సవ్వడి ఒక్కసారిగా చప్పబడిపోయింది।

బూట్ల కదలిక—గ్లాసులు క్రిందపడి పగిలిపోయిన చప్పుడు—కేబిల్స్ ఊగుతున్న ధ్వని—ఒక్కసారి హాలులో నిండిపోయింది. అంత చీకటి మధ్యలోనూ లూసీ కిలకిలలు కత్తిలా దూసుకొచ్చాయి।

హాలులో దీపాలు ఒక్కసారిగా వెలిగాయి.

రాఘవరావు రెండు చేతుల్లోనూ ఇంద్రధనుస్సులా వంగి కిలకిల్లాడుతూ ఒళ్ళు విరుచుకుంటోంది లూసీ।

అతడు ఏమాత్రం ఆలస్యం చేయకుండా 'లూసీ'ని రెండు చేతులతో ఎత్తుకొని హాలుకి ఆనుకొని వున్న గదిలోకి తీసుకుపోయాడు। హాలులోని పెద్దమనుషులందరూ 'లూసీ'ని తీసుకుపోతున్న రాఘవరావు వంకే ఈర్ష్యగా చూస్తూ బయటకు కదిలేరు।

• * *

ఆ రాత్రి పన్నెండు గంటల వేళ—

లూసీ వెచ్చని కౌగిలిలో రాఘవరావు కరిగిపోతున్న వేళ—

హోటలు మేనకలో రంగురంగుల దీపాలన్నీ దేదీప్యమానంగా వెలుగుతూనే వున్నాయి।

కాని—చిన్నతల్లి కాకా హోటలు బల్లమీది ఆముదపు బుడ్డి దీపం మాత్రం ఆరిపోయి వుంది।।।

తూనికలూ— కొలతలూ—

డాక్టర్. మహీధర నళినీ మోహన్

వైశాల్యం, ఘనపరిమాణం:

పొడవును కొలిచినంత సులభం కాదు వైశాల్యం కొలవడం. ఒక వస్తువు పొడవును కొలవడానికి ఏ అడుగుల బద్దనో తీసుకువచ్చి కొలుచుకుంటూ పోవడమే. అందులో కష్టమైనది ఏమీలేదు. మరి ఒక ఆకారంయొక్క వైశాల్యం కనుక్కోవాలంటేనో: ఎంత సులభమైన ఆకారమైనా సరే గుణకారం అవసరం. గణితంలో ఇది పైమెట్టు కనుక భూముల వైశాల్యం ఆదిమ మానవుడికి సరిగ్గా అంతుబట్టలేదు. త్రిభుజముల లక్షణాలు తెలిశాక గాని వంకరగా, కోణంగా వున్న స్థలముల వైశాల్యములు సరిగ్గా తెలియలేదు.

త్రిభుజ లక్షణములు, గుణకారాలూ సరిగ్గా అర్థంకాని బహు పురాతనకాలంలో వైశాల్యాన్ని తెలుసుకోడానికి చిత్రమైన పద్ధతిని అవలంబించారు. ఆ భూమిలో ఎంత ధాన్యం చల్లవలసి ఉంటుందో దానిని బట్టి భూవైశాల్యాన్ని నిర్ణయించేవారు. ఇప్పటికీ కుంచెడుభూమి, మానెడు భూమి, గిద్దెడు భూమి అనే పడికట్టు మాటలు వ్యవహారంలో ఉన్నాయి. కుంచెడు ధాన్యం చల్లడానికి సరిపడ్డ భూమిని కుంచెడుభూమి అన్నారు. భూమి యెన్ని వంకరలు తిరిగి ఉన్నా యీపద్ధతి వల్ల ఆభూమి వైశాల్యం తెలిసేది. వైశాల్యాన్ని కొలవడానికి ఈ ప్రమాణం చాలా తమాషాగావుంది కదూ! బాబిలోనియనులు, యూదులు "హోమర్" అనే మాటను వాడేవారు. అది ధాన్యాని కొలిచే ఒకమానం. భూవైశాల్యాన్ని ఇన్ని హోమర్లుఅని కొలిచేవారట!

భూ వైశాల్యాన్ని ఉజ్జాయింపుగా కొలవడానికి మరోపద్ధతి ఆ భూమిని దున్నడానికి ఎన్ని నాగళ్ళు అవసరమో చూడడం. ఇన్ని నాగళ్ళనేల అని నిర్ణయించడం. కొన్నికొన్ని దేశాలలో

రాజులు నాగళ్ళను లెక్కించి వాటి ప్రకారం పన్నులు వసూలుచేసేవారట. ఒక జత ఎడ్లు ఒక రోజులో దున్నగలిగిన నేలను రోమనులు ఒక ప్రమాణంగా తీసుకున్నారు అదే ఈనాటి 'ఎకరం' (ACRE) లాటిన్ భాషలో AGER (ఏగర్)అంటే పొలం అనిఅర్థం. దానినుంచే ACRE (ఏకర్)అని ప్రమాణం సృష్టించబడింది.

పొడుగు పాటిస్థలాన్ని ఎకరం అన్నారు. (ఈ స్థలంలో ఎడ్లజత దున్నుకుంటూ ఒక అంచునుంచి మరో అంచుకి వెళ్ళగలదు.) కనుక. $220 \times 22 = 4840$ చదరపు గజాలు ఒక ఎకరం అయింది.

మిగిలిన అన్ని కొలతలలాగే ఎకరానికి కూడా వేరువేరు అర్థాలు ఉండేవి. అడవిలో ఎకరం మామూలు ఎకరం కన్న



దానినుంచే ''ఎగ్రికల్చరల్'' (అనగా వ్యవసాయం) అనే పదమున్నూ ఏర్పడింది.

ఫర్లాంగు పొడవు. ఫర్లాంగులో పదో వంతు వెడల్పువున్న భూభాగాన్ని ఎకరం అనేవారు. సామాన్యమైన ఎడ్లజత నాగలి దున్నుకుంటూ ఆగకుండా వెళ్ళగలిదూరం ఫర్లాంగు అని ఇంతకు ముందు తెలుసుకున్నాం. ఒక నాగటి చాలు పొడవు. అందులో పదోవంతు వెడల్పు వున్న

పెద్దది. సారవంతమైన నేలలో ఎకరం అంటే చవిటి పర్రలో ఎకరంకన్న చిన్నది. భూసారం పెరిగిన కొద్దీ ఎకరపు వైశాల్యం చిన్నది అయ్యేవి.

4840కి వర్గమూలం కడితే పూర్ణ సంఖ్య ఏదీరాదు అంటే ఎకరాన్ని మొట్ట మొదట చదరపు నేలగా ఊహించలేదన్న మాట సన్నని పొడుగుపాటి పేలికగా-దున్నడానికి వీలైన చీలికగా ఊహించారు.

ఘన పరిమాణాన్ని సూచించడానికి ఘనపుటంగుళాలూ, ఘనపు అడుగులూ అనే భావం దరిమిలాని వచ్చింది.

కొలతల ప్రామాణికత్వం:

దేశంలో అందరూ ఒకే కొలత సాధనాలనూ, తూనిక సామాగ్రినీ వాడాలనే నియమం రోమనుల కాలంలో స్థిర పడింది. వెండితోనూ, కంచుతోనూ వేరు వేరు తూనిక రాళ్ళను కొల పాత్రలను, కొలబద్దలనూ తయారుచేసి, దేవాలయాలో భద్రపరిచేవారు. వాటి నమూనాలను ఇనుముతో చేసి ప్రజలందరూ వుపయోగించడానికి ఇచ్చేవారు. దేవాలయంలో వుంచడంలో ఉద్దేశమేమిటంటే ఆ తూనికలూ, కొలబద్దలూ పవిత్రమైనవనీ, కనుకనే దేవాలయంలో వుంటే వాటి పవిత్రత నిలువబడుతుందనీనూ.

రోమను సామ్రాజ్య పతనం తర్వాత కొలతలనూ, తూనికలను ప్రామాణకంగా ఉంచడానికి గట్టి ప్రయత్నం చేసిన వాళ్లే లేకపోయారు అనేక శతాబ్దాల పాటు. ఊరిఊరికీ వేరువేరు తూనికలు అమలులో ఉండేవి. ఒకే పేరుగల తూనికలు, కొలతలు అన్నిచోట్లా ఒక్కలా ఉండేవికావు. "మానిక" అంటే గోదావరి జిల్లాలలో ఒక శేరు అని అర్థం అయితే, నెల్లూరు జిల్లాలో రెండు శేర్లు అనేఅర్థం ఉండేది. శేరు అంటే కొన్ని చోట్ల 40తులాలు అనీ అర్థం. ప్రామాణికత్వం లేకపోవడమంటే యిదే.

ఇంగ్లండులో (959-975) ఎడ్గార్ రాజు కాలంలో వీటి ప్రామాణికత్వానికి గట్టి ప్రయత్నాలు జరిగేయి. మొదటి రిచర్డు కాలంలో ఊరి ఊరికీ అధికారులను నియమించి కొలతలూ, తూనికలూ సరిగ్గా ఉన్నదీ లేనిదీ తణిఖీ చేయించేవారు.

1495 లో ఏడవ హెన్రీ చేయించిన తూనికల ప్రమాణాలు ఇప్పటికీ ఉన్నాయి. 1588 లో ఎలిజబెత్ రాణి చేయించిన ప్రమాణాలు 1824 వరకూ ఇంగ్లండులో అమలులో ఉండేవి. 1824లో పెద్ద అగ్ని ప్రమాదంలో పార్లమెంటు భవనం తగులబడిపోగా, అందులో భద్రపరుపబడిన ఈ ప్రమాణాలు నాశనమైపోయాయి. అప్పుడు మళ్లీ కొత్త తూనికలు తయారు చేయించవలసి వచ్చింది. ఆ తూనికలనే ఇప్పటికీ ప్రమాణాలుగా వాడుకుంటున్నారు. ఆ నాటి శాసనం ప్రకారం "స్టాండర్డ్ గజం" అంటే ప్రభుత్వం జాగ్రత్త చేసిన కంచు దిమ్మలో అతికిన రెండు బంగారు ముళ్ల మధ్య దూరం అని అర్థం.

వేడి చేస్తే లోహపు వస్తువులు పెద్దవి అవడం. చల్లబరిస్తే చిన్నవి అవడం మనకందరికీ తెలిసిన విషయమే. మరి ప్రభుత్వంవారు భద్రపరచిన కంచు దిమ్మ వేసవిలో పెద్దది అయి, శీతాకాలంలో చిన్నది అయిపోదూ? ఆ భేదం స్వల్పమే



అవుగాక. అయినా భేదం ఉంటుంది కదా? ఈ ఇబ్బందినుంచి తప్పించుకోడానికి గజం పొడవును నిర్వచించేటప్పుడు ఉష్ణోగ్రతను కూడా లెక్కలో తీసుకున్నారు. 62 డిగ్రీల ఫారిన్ హీటు ఉష్ణోగ్రతలో ఆ కంచుదిమ్మను ఉంచి, అప్పుడు బంగారు ముళ్ల మధ్యదూరం కొలిస్తే అది గజం పొడవు అని నిర్వచించారు. శాస్త్ర రీత్యా ఈ తతంగం అంతా అవసరమే. చొక్కా కుట్టించుకోడానికి కావలసిన గుడ్డను కొలిచేటప్పుడు ఇంత ఖచ్చితంగా కొలవనవసరం ఉండదు కానీ, బహు సూక్ష్మమైన అణువుల మధ్యదూరాన్ని కొలిచేటప్పుడు మిల్లీమీటరులో కోటవ వంతు దూరం తప్పినా పెద్ద తప్పుకిందే లెక్క కదా?

గజము పొడవును నిర్వచించినట్లే, తూనిక రాళ్లను కూడా జాగ్రత్తగా నిర్వచించారు. ఒక ప్లాటినపు సిలిండరును

తయారుచేసి గాజు పెట్టిలో భద్రపరిచారు. గాలి లేని శూన్య ప్రదేశంలో దానిని తూచితే ఎంత బరువు ఉంటుందో అది పౌను అన్నారు. శూన్య ప్రదేశంలో తూచాలని ఎందుకన్నారో మీకు తెలిసే ఉంటుంది. గాలి ఒత్తిడిని బట్టి తూచే వస్తువుల బరువులు స్వల్పంగా మారుతాయి. బరువును నిర్వచించేటప్పుడు ఆ స్వల్ప భేదం కూడా ఉండకూడదు.

పొడవు, బరువు అయాక ఘన పరిమాణాన్ని నిర్వచించాలి. దీనికి గేలను ప్రమాణంగా తీసుకున్నారు. పది పౌనుల బరువుగల నీరు ఒక గేలను అన్నారు. అయితే ఇందులో ఒక ఇబ్బంది ఉంది. ఉప్పగా ఉండే నీళ్లు వాడాలా? తియ్యని నీరు వాడాలా? చెరువు నీరా? నదుల నీరా? సముద్రపు నీరా? అన్ని నీళ్లకీ సాంద్రత ఒక్కలా ఉండదు కదా? అందుకని డిస్టిల్డ్ జలం (నీటి ఆవిరిని చల్లబరచగా వచ్చిన నీరు) ఉపయోగించాలి అన్నారు. ఇందులో ఏ విధమైన లవణాలూ ఉండవు. మరి ఉష్ణోగ్రత మాటేమిటి? వేడి నీరు ఎక్కువ స్థలాన్నీ, చల్లని నీరు తక్కువ స్థలాన్నీ ఆక్రమిస్తుంది కదా? కనుక, 62 డిగ్రీలు ఫారిన్ హీటు ఉష్ణోగ్రతలో ఉన్న డిస్టిల్డు జలం ఉపయోగించాలని తీర్మానించారు. అంతటితో కథ అయిపోలేదు. ఒత్తిడి పెరిగితే నీరు తక్కువ స్థలం ఆక్రమిస్తుంది. ఈ భేదం స్వల్పాతి స్వల్పమే అయినా, బొత్తిగా కొట్టి పారవేయడానికి లేదు. కనుక పది పౌనుల బరువు తూగే డిస్టిల్డు జలం 62 డిగ్రీలు ఫారిన్ హీటు ఉష్ణోగ్రతలో 30 అంగుళాల పాదరస స్తంభపు ఒత్తిడిలో ఎంత చోటు ఆక్రమిస్తుందో అది ఒక గేలను అని నిర్వచించారు. కొలతలలో బహు సూక్ష్మ విభేదాలను గుర్తించగలిగిన శక్తి పెరిగిన కొలదీ ఈ నిర్వచనాలు మరింత నిర్దుష్టంగా ఉంటాయి.

పరమ ప్రమాణములు అయిన ఈ గజం, పౌను గేలనులను గాజుపెట్టెలలో పెట్టి వాటికి మూడు తాళాలు వేసి, ముగ్గురు వేరు వేరు వ్యక్తుల చేతికి ఒక్కొక్క తాళంచెవి ఇచ్చి, భద్రపరిచారు. వాటికి నాలుగు అచ్చమైన నమూనాలను తయారు చేశారు. వాటిని సబ్ స్టాండర్డులు (ఉప ప్రమాణాలు) అంటారు. ఈ ఉప ప్రమాణాల సాయంతో దేశంలోని కొలతలను తణిఖీ చేస్తూ ఉంటారు. ప్రతి ఇరవై ఏళ్లకీ ఒక్కొక్కసారి ఈ ఉపప్రమాణాలు నాలుగింటినీ పరమ ప్రమాణాలతో పోల్చి సరిచూస్తూ ఉంటారు.

ప్రామాణికములైన గజము, పౌను, గేలను—వీటిలో అంతర్భాగాలూ, వీటికి అనేక రెట్లు కలిగిన కొలతబద్దలనూ, తూనిక రాళ్లనూ, లోటాలనూ తయారు చేశారు సౌలభ్యం కోసం. కాని, అసలు ప్రమాణాలు మాత్రం పైన చెప్పిన మూడూ మాత్రమే. •

ఎవరు దొంగ?

రాబర్ట్ జేక్సన్ విలాస యాత్రపై రోమ్ వచ్చాడు. "కొలీజియమ్" టూరిస్టు స్పాట్. అది చూడ్డానికని బయలు దేరి అటూ ఇటూ తిరిగి సాయంకాలం అక్కడికి చేరుకొన్నాడు.


ఆ దాపులో కొన్ని టన్నెల్స్ వున్నాయి. అవి చీకటి గుహల్లా వుంటాయి. రాబర్ట్ కాసేపు ఒక టన్నెల్ దగ్గర నిలబడ్డాడు. ఇంతలో పరుగెత్తుతున్న చప్పుడైంది. తన ఆలోచల్ని ఆపి అటుకేసి చూపు సారించాడు. ఎవరో ఒకతను నల్లదుస్తులు వేసుకొని హడావుడిగా పరుగెత్తుకొంటూ రావడం చూశాడు. ఎంతో అత్యవసర పరిస్థితి ఉన్నట్టుగా అతడు పరుగుపెట్టూ వచ్చి రాబర్ట్‌ను ఢీ కొన్నాడు. దాంతో క్రిందపడ్డంత పనైంది రాబర్ట్‌కు. బాలన్స్ తప్పి తూలిపడబోయి తమాయించు కొన్నాడు.

అతడు కావాలని డాష్ ఇచ్చాడా లేక చీకట్లో కనపడక చేశాడా అని అనుకొంటున్న రాబర్ట్‌కు చప్పున ఏదో స్ఫురించి చేయి చూసుకొన్నాడు. వాచ్ మిస్సింగ్. తను పొందిన టోకరా గ్రహించి వెంటనే రాబర్ట్ ఒలంపిక్ పరుగు పందెపు వాడిలా అతను వెళ్ళిన దిక్కుకేసి దూసుక పోయాడు.

ఏదో వెతుకుతూ గాభరా పడుతూ అతడు అక్కడ కనుపించాడు. తన్ను చూసి నటిస్తున్నాడని ఒక్క ఆఘాటున అతడి చొక్కా పట్టుకొని "ఒరోలోజియో" "ఒరోలోజియో!" అని తనకు తెలిసిన ఆ ఒక్క మాటను ఇటలీ భాషలో అరిచాడు. (గడియారం! గడియారం)

అతడికిదేమీ అర్థంకాక తెల్లపోయి భయపడుతున్నట్టు గజగజ వొణికాడు. ఈ హఠాత్ సంఘటనకు బిత్తరపోయి నోరు పెగల్లేదు. అతడి మౌనం రాబర్ట్‌లో కోపం తెప్పించింది. మరీ గట్టిగా చొక్కా గుంజుతూ బిగ్గరగా అరిచాడు. అతడేదో ఇటలీభాషలో గొణిగాడు. రాబర్ట్‌కు అదేమీ అర్థంకాలేదు. కోపంతో ఊపివేస్తూ బెదిరించాడు. అతడేమనుకున్నాడో చివరకు జేబునుండి వాచ్ తీసి యిచ్చి నిరాశగా వెళ్ళిపోయాడు.

"అమ్మ దొంగ వెధవా! తెలియనట్టు బుకాయించబోయాడు! నేనంత తేలిగ్గా



వదుల్తానా! పుటం పెట్టనూ'' అనుకొన్నారు రాబర్ట్.

రాబర్ట్ తృప్తి పడుతూ హోటల్ కెళ్ళగానే మేనేజరు ఎదురొచ్చాడు.

''బ్రేక్‌ఫాస్ట్ తీసుకొంటూ తమరక్కడ మర్చిపోయారు. మీరటు వెళ్ళగానే చూచి జాగ్రత్తచేశా.'' అంటూ ఓ వాచ్ తీసి రాబర్ట్ కిచ్చాడు.


రాబర్ట్ విపరీతంగా ఆశ్చర్యపోతూ 'నా వాచ్ ఇక్కడ మర్చిపోయానా? మరైతే నా దగ్గరున్న వాచ్ ఎవరిదీ?' అంటూ జేబునుండి తీసి పరీక్షగా చూచాడు.

''అరెరె! ఎంత పొరపాటు జరిగింది'' అన్నాడు పీలౌతూ

''ఏం జరిగింది సార్!''

జరిగిందంతా చెప్పి ''ఎవరో పాపం నన్నొక దొంగ అనుకొని బెదిరిపోయి తన వాచ్ తీసి యిచ్చాడు. నా వాచ్ ఇక్కడ మర్చిపోయినట్టు గుర్తే లేదు. ఇది అతని కెలా చేరవెయ్యడం?'' అన్నాడు రాబర్ట్ చింతిస్తూ తను పరోక్షంగా దొంగైనందుకు.

—కొల్లుకుదురు రాజశేఖరరెడ్డి



గణేష్ పాత్రో

(గతసంచిక తరువాయి)

"మరేం కంగారు పడకర్రా. డాక్టరు చెప్పాడు గదూ? నిద్రపోతుందని? మీరు పోయి భోజనాలు కానివ్వండి" బాధలోనే చిరాకు పడ్డాడు సీతాపతి.

"పద నాయనా మోహనూ!" పిల్చింది కాంతమ్మ.

"నేను భోంచెయ్యనత్తయ్యా.... శని వారం గదా! కాస్త మజ్జిగ వుంటే ఇయ్యి తాగేస్తాను." అన్నాడు మోహన్.

"అదేఁవిట్రా? శనివారమైతే పూర్తిగా భోజనం మానేయాలా? కాంతం! నాలుగు పూరీలొత్తి. ఆ బోర్నవిటా కాస్త కలుపు" మామూలు జీవితంలో కొస్తూ పురమాయించాడు సీతాపతి.

"ఛ ఛ! పూరీలొద్దు ఏం వొద్దు. ఇంత అర్ధరాత్రి పూట పూరీలొత్తడం దేనికి! ఏదైనా తాగడానికి ఇయ్యి. అత్తయ్యా!" కుర్చీలో కూచున్నాడు మోహన్, సరోజని వైపే చూస్తూ.

సీతాపతికి తెలుసును. తిండి తిప్పలు లేకుండా పడున్న సరోజనిని చూసి, తాను కూడా ఏమీ తిననన్నేస్తున్నాడు మోహన్. ఎలా చావడం ఈ మోహన్‌తో? ఎలా

సీరియల్

జ్యోతి

జరిగిన కథ

శ్యామలరావు కృష్ణమోహన్ స్నేహితులు; లాస్టూడెంట్లు. శ్యామలరావు ఆశయంగొప్పది కారణం తనతల్లి మూగది. ఆమె అనేక బాధలకులోనై చనిపోయింది మానసికంగా బాధపడే అమ్మాయినే పెళ్ళి చేసుకోవాలనే తన నిర్ణయాన్ని తెలుపుతాడు స్నేహితుడు మోహన్‌కు సెలవులకు వెళ్ళిపోతున్న రోజున. మోహన్ తల్లి కాంతమ్మ కొడుకు విషయంలో అమిత ప్రేమ చూపుతుంది కానీ మోహన్ సరోజ వివాహ విషయంలో మాత్రం విముఖత కనబరిచింది. కారణం సరోజకు ఫిట్స్ జబ్బు. శ్యామలరావు స్థానానికి వెళ్ళినప్పుడు చౌదరితో మిత్రంగా కలిసింది. స్నేహితుడు వాహూ శ్యామలరావు రాతను చూసి ఆనంద పడిపోయాడు

వారించడం వాడి పొంగిపోయే స్వచ్ఛమైన నూతనమైన, పవిత్రమైన అనురాగాన్ని?

ఇప్పుడు వాడి భుజం తట్టి పక్కకి పిల్చి చెబితే? "ఒరే అబ్బాయ్! ఎందుకిలా ఇదై పోతావు? సరోజని నీకేమీ కాదు. ఇప్పుడిప్పుడే మీ అమ్మ నాతో కర్ర విరిచినట్టుగా చెప్పేసింది. ఇంకా నువ్వు దాన్ని గూర్చి ఇలా మనసు వికావికలు చేసుకోవడం బాగాలేదు ఫో. ఇంటికి పోయి నిద్రపో. ఇంకెప్పుడూ ఇటురాకు. మా యింట్లో, మా సరోజని ఒళ్లో పెద్ద బూచి దాక్కునివుంది. నిన్ను తినేస్తుంది! పో....పో" అని చెప్పేస్తే?

ఆ పళంగా సరోజని పడుకున్న మంచానికేసి తల బాదుకుని చస్తాడు పిచ్చి వెధవ.

"నిద్రపో నాయనా! ఎంతసేపుకూచుంటావు?" ఆర్ద్రమైన మనస్సుతో లాలనగా అన్నాడు సీతాపతి.

"ఇదిగో. ఇది తాగి, నిద్రపోతాడు." అంటూ కాంతమ్మ వచ్చి, గ్లాసులో బోర్నవిటా అందించింది మోహన్‌కి

బాగా పొద్దుపోయింది బోర్నవిటా తాగగానే కాస్తనిద్రపోతే బాగుండుననిపించింది మోహన్‌కి. డాబా మీదికెళ్ళి పడుకోడానికి ప్రయత్నం చేశాడు. అలా ఆకాశం వైపు చూస్తూ తన భవిష్యజ్జీవితం గూర్చి ఆలోచించడం మొదలు పెట్టాడు. చాలా కష్టం! సరోజనితో జీవితం గొప్ప

కష్టం! అలా తన సరోజని బాధ పడుతుంటే తాను జీవించగలడా? దేశదేశాలు తిరిగైనా సరే. ఈ రోగం పూర్తిగా నయం చేయించుకోవలసిందే. ఈ ఊరిలో చాలినంత వైద్య సహాయం లేక ఇలా బాధ పడుతూంది సరోజని. ఇంకీ మరీ బాధ పడనివ్వడు తను. ఏదో చేస్తాడు. ఎలాగైనా సాధిస్తాడు.

చూస్తుండగా తెల్లవారిపోయింది,

డాబా దిగి కిందికొచ్చాడు ఈ పాటికి సరోజనికి మెలకువ వచ్చే వుంటుందనుకుని, సరోజని పడుకున్న గదిలోకి

వెళ్ళాడు. సీతాపతి, కాంతమ్మ అక్కడే వున్నారు.

సరోజని ఇంకా అలాగే పడుకుని వుంది.

"అప్పుడే లేచి పోయావా?'' అడిగింది కాంతమ్మ.

''అసలు వాడు నిద్రపోయినట్టేలేదు.'' గదిలోంచి బైటకెళ్ళాడు సీతాపతి.

''కాస్త కాఫీ ఇయ్యత్తయ్యా!''కుర్చీలో కూచుంటూ అన్నాడు. కాంతమ్మ లోపలి కెళ్ళింది. సరోజని యింకా అప్పట్నుండే లేవలేదన్న మాట. అంటే పాపం కడుపులో ఏం లేదు లేపెస్తేనో?

"సరోజనిని నిద్ర లేపకూడ దత్తయ్యా?" కాఫీ పట్టుకొస్తున్న కాంతమ్మని అడిగాడు మోహన్.

"ఒద్దు నాయనా. నిద్రలోంచి లేపకూడదట. అది నిద్రో, మత్తో తెలియడం లేదు. యింతసేపు ఎప్పుడూ నిద్రపోదు సరోజని'' మోహన్‌కి కాఫీ యిచ్చి, సరోజని ఒంటి మీద దుప్పటిని మరికాస్త సర్దింది కాంతమ్మ.

"ఇలా పిట్సు యింతకు ముందు ఎన్ని మార్లొచ్చాయి?" అడిగాడు.

''చాలామార్లు. సంవత్సరం నుండీ ఈ బాధ పడుతున్నాం. ఎప్పుడు ఎక్కడ పడిపోతుందో? ఆ పడి పోవడంలో ప్రాణాలకి ముప్పు ఎప్పుడొస్తుందో అని ప్రతి నిమిషం భయపడుతూ ఏడాది నుండీ చూస్తున్నాం తండ్రీ దానియాతన.'' బాధగా చెప్పింది కాంతమ్మ.

''ఏఁవిటీ?'' మోహన్‌కి ఆశ్చర్యం వేసింది. "ఏడాదినుండే పిట్స్ ఒస్తుంటే నాకు చెప్పలేదేం? నిజంగానా?'' ఏదో హక్కును కోల్పోయినట్టు దబాయించాడు కాంతమ్మని.


ఒక క్షణం సేపు ఏం జవాబు చెప్పాలో తోచలేదు కాంతమ్మకి. తరువాత నెమ్మదిగా చెప్పింది. ''దూరానున్నావు గదా! యిలా రాస్తే కంగారు పడతావు, చదువు పాడు చేసుకుంటావేమోనని....' సీళ్ళు నమిలింది.

పాలిస్

- ఇంటర్ మీడియేట్ హిందీ పరీక్ష పత్రంలో ఇచ్చిన వ్యాక్యాల్ని ఒకే పదంలో వ్రాయమని అడిగారు.

''కర్రపట్టుకుని నడిచే మనిషి'' ఈ వాక్యాన్ని ఒకే పదంలో వ్రాయమంటే, ఒక ఓలిపి విద్యార్థి వ్రాసిన జవాబు ''పోలీసు!''

జి. వాసుదేవ్, బొంబే-25



"సరే. గొప్పపని చేశారు. మరినేను సెలవుల కొచ్చినప్పుడు నెమ్మదిగా చెప్పొచ్చును గదా?"

"నువ్వు సెలవుల కొచ్చినప్పుడంతా బాగానే వుండేది సరోజిని."

కాంతమ్మ చెప్తున్న జవాబులు మోహన్‌కి అర్థం కాలేదు, గానీ ప్రయత్న పూర్వకంగా ఈ సంగతి తన దగ్గిర దాచారని మాత్రం అర్థమైంది. ఎందుకు దాచినట్టు? తనేమైనా పసిపిల్లాడా కంగారుపడి జ్వరం పెట్టుకోవడానికి?

"అమ్మ కూడా నాతో చెప్పలేదు." నిష్టూరంగా అన్నాడు.

"అమ్మే మమ్మల్ని కూడా చెప్పనియ్యలేదు" అని నోటిదాకా వొచ్చిందిగానీ. బైట సీతాపతి వింటాడని జడిచి వూరుకుంది కాంతమ్మ. మోహన్ చదువు పాడు చేసుకుంటాడని, మనసు పాడుచేసుకుంటాడనీ జడిచి కామాక్షమ్మ సరోజిని హిస్టీరియా సంగతి మోహన్‌కి తెలియనీయకుండా దాచింది. దాపడం మరింత పొరపాటయింది.

నిజంగా ఏడాది కిందటే తనకు తెలిస్తే ఈ సరికి సరోజినికి నయమైపోయే ఏర్పాటు చేసుకునే వాడిననిపించింది మోహన్‌కి. సంవత్సరం పాటు ముదర

సీయకుండా మొదట్లోనే దాని అంతు కను క్కునేవాడు.

"వరే! యింటి కెళతాన త్తయ్యా. మరో గంటలో మళ్ళా ఒస్తాను. సరోజని లేవ గానే డాక్టరిచ్చిన ఆ రెండు మాత్రలూ వెయ్యడం మర్చిపోకు." అని చెప్పి లేచి ఇంటికి బయల్దేరాడు మోహన్.

6

ఎడ్లబండి మీద కూర్చున్నాడు శ్యామల రావు. సాహూ బండి తోలుతున్నాడు. రంగారావుగారి జీపు బర్డైపోయింది. అడ వికీ వూరికీ మధ్య తోవలో. సాహూకి మెకానిజమ్ కాస్త తెలుసు. ఆ జీపు వ్యవ హారాలన్నీ సాహూ చూసుకుంటాడు. అత నికి అదొక హాబీ.

జీపులో ఒకపులి శరీరం వుందట జీపుగాని సాహూకి లొంగకపోతే కనీసం ఆ పులి కళేబరం బండిమీద వేసుకునైనా తీసు కురమ్మని పురమాయించారు రంగారావు గారు. చీకట్లో దాన్ని సరిగా చూడలేదట. ఇప్పుడు పగటి వెలుగులో ఆ పుండరీ కాన్ని పరిశీలిస్తారు.

"నాకు మనూర్లో ఏమి తోచడం లేదు సాహూ!" వేరు సెనక్కాయలు ఒలుచుకు తింటూ శ్యామలరావు అన్నాడు.

"అసలు ఈ వూరు మీబోటి వాళ్ళకి కాదోయ్. లంకంత బంగళా కట్టించేశారు మీ నాన్నగారు. అడవికి దగ్గరగా వుంటుంది. పులిపిల్లల్ని వేటాడుకో వచ్చునని. గానీ ఇప్పుడు కాదు. మీ యింటికి మీ పెళ్ళాం వస్తే అర్థమవుతుంది సంగతి." వెనక్కి తిరిగి నవ్వాడు సాహూ.

"ఏం, నా పెళ్ళానికే వూరు నచ్చదా?"

"ఈ వూర్లాంటి పల్లెటూరి పిల్లకైతే నచ్చుతుందేమోగాని. పట్నవాసపు సుఖం తెలిసిన వాళ్లెవరూ యిక్కడ వుండరు."

"అంటే పల్లెటూరి పిల్లలకి పట్నాలు కూడా నచ్చవా?" శ్యామలరావు అడిగాడు.

"నచ్చవు. కొన్నాళ్ళు మోజు పడతారు. అలాగే పట్నంనుండి కొత్తగా వచ్చిన వాళ్ళు. పల్లెటూరి మీద కూడా మోజు కన బరుస్తారు. గాని అక్కడ కాస్త హాలీడేస్ వ్యవధి గడిచి. జీవించవలసొచ్చేసరికి మళ్ళీ పాత చోటికే పరుగులు పెడతారు."

"అబ్బో పల్లెటూర్లోనే వుంటూ చాలా సంగతులు గ్రహించేశావు." అన్నాడు శ్యామలరావు — నిజంగానే తనకే విష యాలు తెలియవు

"మీ చౌదరాణి అత్తవారూరు అదేదో పట్నం వేగదూ?" హఠాత్తుగా శ్యామల రావుకి గుర్తుకొచ్చింది.

"ఔను. గాని అక్కడ ఏడాది కంటే ఎక్కువలేదు."

"ఔనులే ' చౌదరాణి అందం జ్ఞాప కాని కొచ్చింది శ్యామలరావుకి. రాకూడ దేమో! మనసు జారడం తన ఆదర్శానికి ముప్పు. తన కోరికకు గొడ్డలి పెట్టు



"దాన్ని చౌదరాణీ అంటావు నువ్వు. గాని అసలు పేరు కుముదిని. దాని అత్తవారు చౌదరీలు. అందుకు అది కుముదినీ చౌదరాణీ అయింది." సాహూ చెపుతున్న విషయాలు పూర్తిగా వినడంలేదు శ్యామలరావు. కుముదిని అన్నపేరు మాత్రం బావుందనిపించింది.

శ్యామలరావుకి భయం భయంగావుంది. తనకి పెళ్ళి ప్రయత్నాలు చూస్తున్నారింట్లో. పెళ్ళిళ్ళ నీలకంఠం తరుచు ఇంటికి వస్తున్నాడు. తిరపతమ్మత్తయ్య కట్నాల క్రమంలో సొంత చిట్టా ఒకటి తయారు చేసుకుంటూంది. ఇంత తాను జరగనీయకూడదు. 'ఎంత జరిగినా పెళ్ళి జరగలేదు గదా' అని తాను తాత్సారం చేస్తున్నాడు గానీ కర్మకాలి. అందానికి జారిపోతున్నట్టి తన మనసు-ఆ సంబంధాల్లో ఏపిల్ల అందం వలలోనో చిక్కుబడిపోతేనో? ఆశయాన్ని మూలపడేసి, అవకాశానికి తలొంచేస్తే? తన చిరకాల వాంఛని తానే నిర్లక్ష్యం చేసిన వాడవుతాడు. తల్లిపట్ల అపచారం చేసినవాడు కూడా అవుతాడు.

"మొన్న కాలవలో స్నానం చేస్తుంటే కనబడ్డావట కదూ నువ్వు?" హఠాత్తుగా సాహూ ఈ ప్రశ్నవేసేసరికి ఉలికి పడ్డాడు శ్యామలరావు

"సీతో చెప్పిందా?" అడిగాడు.

"ఔను."

ఔను. చెప్పే వుంటుంది. చెప్పిందని తన కాశ్చర్యం దేనికి? ఏదో తప్పు చేసినట్టు తన కెందుకు కంగారు? చాలా తేలికగా ఆ నాటి సంఘటనని చౌదరాణి తీసుకుంది గానీ తనకి మాత్రం ఇంకా బెరుగ్గానే వుంది.

"నువ్వు చాలా మంచివాడివని కూడా చెప్పింది" అంటూ నవ్వాడు సాహూ.

"నవ్వుతావేం?"

"అహఁ, నీ మంచితనం గూర్చి నాతో చెప్తుంటే నాకు నవ్వొచ్చింది. గాని ఒకటే ఆశ్చర్యం—మా ఇల్లు చేరిన నాటి నుండీ మా కుముదిని పరాయి మగవాళ్లని గూర్చి ఆలోచించడం నేనెరగను. ఆలోచించడం తప్పని కాదు - గానీ మా నాన్న చండశాసనుడు. మా యింటి పరిసరాల్లో ఆడ పురుగు కూడా నిప్పు కణికలాగా మసలవలసిందే. అలాంటిది నీగూర్చి ఆలోచించడం, నాతో చెప్పడం గమ్మత్తుగా వుంది."

శ్యామలరావుకి కంగారుగా వుంది. ఆ ప్రస్తావన అంతటితో ఆపాలనిపించి అసహనంగా బండిలో కదులుతూ "ఇంకా ఎంత దూరం మనం వెళ్లాలి?" అని అడిగాడు, సాహూనుండి చూపు తప్పించుకుని దూరంగా అటెటో దృష్టి సారించేసరికి ఎర్రగా కలువలు పూసిన కొలను కనిపించింది. ఎర్రటి సూర్యకిరణాలు నీళ్లలో విరిగి —కలువలు మంచు బిందువులతో

కదలాడుతూ వుంటే—తూర్పు దిశలో కెంపుల వర్షం కురుస్తూన్న భ్రమ కలుగుతూంది. ఎర్ర కలువలు అందంగా తల లూపుతున్నాయి గాలికి. కుముదిని పేరు బావుంది.

"మా యింట్లో కుముదిని మగాడి గూర్చి ఆలోచించడం కూడా తప్పే శ్యామలరావ్. గానీ దాని వయస్సు చూడు? అసలు ఈ వయసులో అలాంటి ఆలోచనలు ఇంకా ఇప్పుడిప్పుడే ప్రారంభిస్తున్న ఆడవాళ్లు దానితోటి వాళ్లే వుంటారనుకుంటాను" చెల్లెలు గూర్చి దిగులుతో చెప్పుకుపోతున్నాడు సాహూ. "కనీసం కొడుకుని చూసుకొని బ్రతుకుదామంటే వాడు కూడా లేకుండా అయిపోయాడు. ఇంటి పనంతా తనమీద వేసికొని ఏదో ఒక వ్యాపకం పెట్టుకుంటూనే వుంటుంది. సంవత్సరంలో వొచ్చే ప్రతి వ్రతం. ప్రతి పూజ గొప్ప మడిగా పూనుకొని చేస్తుంది. అయినా యింకా వ్యవధి మిగిలిపోతూనే వుంది. ఆ మొగుడెప్పటికీ రాడు. అసలు రాడు."

"సరే. అసలెందుకు ఇల్లొదిలిపోయాడు?" ఉత్కంఠ దాచుకోలేక అడిగాడు శ్యామలరావు.

"అదొక కథ లెద్దూ." విసుగ్గా.

విసురుగా ఎడ్లని అదిలించాడు సాహూ. అవి ఒక్కమారు పరుగు ప్రారంభించాయి.

"ఏఁవిటదీ?"

చెప్పడానికి సర్దుకోవడంలో కాసేపు పట్టింది సాహూకి.

"అతనికి అదో రకం వెర్రి శ్యామలావు. నరాల బలహీనతతో బాధపడేవాడు. అతను పడేదానికంటే ఎదటివాళ్ళని బాధపెట్టేదే ఎక్కువ. ముఖ్యంగా మా కుముదిని కాపురం చేసినన్నాళ్లూ—వాడి జబ్బుకి కుముదినినే కేంద్రం చేసుకున్నాడు. 'చిన్నప్పుడు ఎవర్నైనా ప్రేమించావా?' అని అడిగేవాడట. అసలు దానికి పెళ్లయిందే పద్నాలుగో ఏట! 'లేదు' అంటే 'అబద్ధం' అనేవాడట. ఎలా అబద్ధఁవో నిరూపించడం కోసం ఒక నెల్లాళ్లు పాటుపడి, ఏవేవో ఊహగా గాలిలో వివరాలు సేకరించి, కథల్లి— ఆ కథల్లో కుముదినిని ఇరికించేవాడట. పాపం అదేమీ మాటాడలేని ఇరకాటంలో పడేసే తెలివితేటలు అతనికుండేవి. ఏడ్చేది కుముదిని. 'మరి అబద్ధం ఎందుకాదేవు?' అని అడిగేవాడు. తనాడింది అబద్ధంకాదు. అబద్ధం కావడమే అబద్ధమైనప్పుడు— ఇంక దానికి కారణాలుకూడా వుంటాయా? ఉండవు. గానీ ఉన్నాయనేవాడు. తాను గునపంతో కుముదిని గుండెలు తవ్వి, లేని కారణాలకోసం గాలిస్తూండేవాడు."

ఇదంతా శ్యామలరావుకి ఏదో తికమకగా వుంది. అర్థంకాలేదు. ఆ సంగతి సాహూ పసికట్టాడు.

"నీకేం అర్థంకాలేదు కదూ? ఫరవాలేదులే. గాని ఇలాంటి ఒక రకం జబ్బుతో బాధపడుతూ, బాధపెడుతూ ఏడాదిపాటు ఇంటినొక నరకంగా చేసుకున్నాడు. నాకనిపించేదేఁవిటంటే—అతనికి ఉత్తి పుణ్యానికి వచ్చిన ఆలోచనల్ని విజాల్లాగా


నేమింగ్

● ఓ యువతి ఇంగ్లీష్ కల్చర్‌లో పాత బడిపోయింది ఆమె ఎక్కువగా ఎవరినీ పేరు బెట్టి పిలచేది కాదు ఇంటి పేరుతోనే పిలిచేది. క్రొత్తగా చేరిన డ్రైవర్‌తో—"నాకు ఇంటి పేరుతో పిలవడమే అలవాటు. నీఇంటి పేరేమిటి జాన్?" ప్రశ్నించింది.

"డార్లింగ్ మేడమ్!" జవాబిచ్చాడతను.

ఆ మాటతో తెల్లబోయిన ఆ యువతి "సారీ! జాన్! పేరే చాలబాగుంది" టక్కున అనేసింది.

—జి. వాసుదేవ్, బొంబే-25.



నమ్మడం ప్రారంభించాడు; నిజాలని నిరూపించడానికి వ్యర్థంగా, అనిమిత్తంగా ప్రయత్నించేవాడు; ఆ ప్రయత్నంలో నెర్వస్ అయిపోయేవాడు; భార్యను హింసించేవాడు; బాధపడేవాడు. గానీ మరో నెర్వస్ ఎటేక్‌తో బాదేస్తుండేవాడు. ఒక సుముహూర్తాన కుసుమిని ఎవడితోనో పడుకున్నట్టు ఆలోచనొచ్చింది అతనికి. అంతే! ఆర్నెల్లు జుత్తు పీక్కుని, ఆ ఆలోచనను నిరూపించడం సాధ్యం కాక, నమ్మకపోవడం ఇష్టంలేక, ఇల్లొదిలి పారిపోయాడు. గొప్ప విచిత్రమైన కథ కదూ!'' బాధగా నవ్వుతూ శ్యామలరావు నడిగాడు సాహూ.

జీపు దూరాన కనిపిస్తుంది. ''అదిగో వొచ్చేశాం'' అన్నాడు. శ్యామలరావు ముందుగానే బండి దిగిపోతూ.

ఇద్దరూ జీపు దగ్గరకి చేరుకోగానే సాహూ బండి విప్పాడు. ఎడ్ల కాళ్లకి లంకె వేసి పక్కనున్న గడ్డిబీడులోకి తోలాడు. శ్యామలరావు తిన్నగా జీపు వెనక్కి వెళ్ళి జీపులో పడున్న పెద్దపులి కళేబరాన్ని

చూసి గుండెలు బాదేసుకున్నాడు. బహుశా రంగరావుగారు కొట్టిన పులులన్నింటిలో ఇదే పెద్దది. పాపం కళ్లు తెరుచుకొని చచ్చిపోయింది. వీపులోంచి పక్కకి తుపాకి గుళ్లు దూసుకుపోయి. రక్తం గడ్డ కట్టుకుపోయింది. చచ్చిపోయి కూడా క్రూరత్వాన్ని విడవలేదు. కర్కశంగా నమిలేయడానికి సిద్ధంగా వున్నట్టు చూస్తుంది. అలా నిదానంగా దాన్నే చూస్తుంటే ఊపిరి పీలుస్తున్నట్టు, రెప్పలు ఆడిస్తున్నట్టూ అనిపించింది శ్యామల రావుకి.

కాళ్ళకింద భూమి గజగజలాడింది ఒక్కమారు.

ఆ పులి బ్రతికే వుంటే?

ఆ ఫళంగా తనమీదికి లంఘిస్తే?

చావు చాలా విచిత్రమైనది. లిప్త పాటులో వచ్చి పోయే చావు, ఒక కొండంత జీవితాన్ని అచేతనం చేస్తుంది. అదృశ్యం చేస్తుంది. చావు, పుట్టుక ఈ రెండూ దేవుడు చేసే పనులే! ఏది నమ్మక పోయినా ఈ నిజం మాత్రం నమ్మక తప్పదు. అంతే కాదు, చావు పుట్టుకలు మాత్రమే దేవుడు చేసే పనులు. ఈమధ్య కాలంలో జరిగేవన్నీ ప్రాకృతికాలే! పుట్టించేప్పుడే దేవుడొచ్చి మన జీవితాల్ని ఆ మరణాంతం మన చేతుల్లో అప్పజెప్పి పోతాడు. దేవుడిచ్చిన ఆ జీవితాన్ని గౌరవించాలి. పునీతం చేసుకోవాలి. ప్రయోజనకరం చేసుకోవాలి. అప్పుడే దేవుడికి న్యాయం జరుగుతుంది.

"ఏంవిటాలోచిస్తున్నావు?" పరం జామా బైటికి తీస్తూ అడిగాడు సాహు. వెనక్కి తిరిగి సాహూని చూశాడు శ్యామల రావు. సాహు కూడా చచ్చిపోతాడు. తానిప్పుడు సాహు చేతిలోని సుత్తినే తీసి ఆ ఫళంగా తలమీద ఒకే దెబ్బ వేస్తే, ఒక్క మూలుగు తరవాత సాహూ మరి వినిపించదు. కనిపించడు. దూరాన ఆకలికి పచ్చిక మేస్తున్న జోడెడ్లు—కానకుండా ఏ పాము కాటేసినా చొంగలు కక్కుకుని చచ్చిపోతాయి. తనో? తన వెనుక పులి కళేబరం నిజంగానే ప్రాణంతో తనమీద దూకితే—మరో మాటాడకుండా చస్తాడు.

డిగ్రీ హోల్డర్

పదిహేనేళ్ళ కృషి.

- ఉద్యోగం దొరక్క జీవితాన్ని నిందిస్తూ పట్టాపుచ్చుకొని రోజూ రైలు పట్టాల వెంబడి కనీసం రెండు మైళ్ళదూరం నడిచే ఆదర్శ పౌరుడు. (వీరిలా నడచినంతకాలం రైళ్ళు లేటవుతూనే వుంటాయి.)

శ్యామలరావుకి భయంవేసింది. ఎప్పుడు నవ్వు లేకుండా ఐపోతావో తెలియని జీవితం!

త్వరపడాలి.

బ్రతుకులో సాధించాలనుకున్నది. ఏం పైనా వుంటే—అది నవ్వు దయ్యమై దిమ్మరిస్తూన్నప్పుడు వెక్కిరించే రోజు రాకముందే సాధించెయ్యాలి. ఆ రోజు అదృశ్యంగా నీ ఎదురుగా ఎన్ని అంగల దూరంలో వుందో నీకు తెలీదుగదా!?

''ఏం(వి)ట్రా ఆలోచిస్తున్నావు?'' మళ్లా అడిగాడు.

''ఏం లేదు. ఏం లేదు'' పరధ్యానంగా జవాబు చెప్పాడు.

''మా కుముదిని గురించేనా''

కుముదిని గురించి ఆలోచిస్తే బావుండునని పించింది శ్యామలరావుకి. ఔను—! అబల, ఇష్టంలేని జీవితాన్ని భరిస్తున్న ఆడది. అందమైంది.

సాహూ తన సంచిలో భద్రం చేసిన సామానుతోపాటు, మరో పొట్లం కూడా తీశాడు. లడ్డూలు, బాదుషాలు పొట్లంకట్టి పట్టుకొచ్చాడు తీరుబడిగా ఇక్కడకూచుని తినడానికి.

శ్యామలరావుకి ఆకలిగావుంది.

ఇద్దరూ కూచుని లడ్డూ... నసాగారు మౌనంగా. ఆకలిగా వున్నప్పుడు లడ్డూలే కాదు, ఏం దొరికితే అది తినబుద్ధేస్తుంది. అలాంటిదీ లడ్డూలే దొరికినప్పుడు తినడానికేం, తీపరమా?

కుముదినికి కోరికలుండవూ?

ఆకలి వెయ్యదూ'

ఆకలి ప్రకృతి లక్షణం. అది లేదనడం అబద్ధమే! గానీ ఆకలి అప్పుడప్పుడు చచ్చిపోతుంది. ... జరక్కూడదు. అనారోగ్యం.

''మీ కుముదినికి మరో పెళ్ళి చెయ్యకూడదూ?' హఠాత్తుగా శ్యామలరావు వేసిన ప్రశ్నకి తెల్లబోయాడు సాహూ.

''ఔను. ఎలా తెల్లబోతావేం? ఆ మొగుడు చచ్చిపోయినట్టే లెక్క''

మాస్టర్ డిగ్రీహోల్డర్

పదిహేడేళ్ళ శ్రమ

- నిరుద్యోగ సమస్య పై ఉపన్యాసాలిచ్చి యిచ్చి అలసిపోయి సాయంత్రానికి చెరువు గట్టుకో, నది ఒడ్డుకోచేరి తదేకంగా నీటి పైపే చూస్తూ పి. హెచ్ డీని గురించి యోచించే విద్యాయోగి (వీరిలా చూడటం వల్లనే దేశంలో చెరువులూ, నదులూ ఎండిపోతూనే వున్నాయి.)

"లెక్కగానీ వచ్చిపోలేదుగా!" మధ్య లోనే తుంచాడు సాహూ.

"అంటే మళ్ళీ ఎప్పుడో వెనక్కొచ్చి 'నా పెళ్ళాన్ని నా కిచ్చేయండి' అని అడుగు తాడనా? అంతవరకూ ఆమె జీవితం ఏం కావాలి?" ఆవేశపడ్డాడు సాహూ

"నిజమే గానీ తెలిసి తెలిసి మొగుడున్నదాన్ని పెళ్ళి చేసుకోవడానికి ముందు కొచ్చే మొగాడెవడు చెప్పు?" అడిగాడు సాహూ

"అంటే అలా వొస్తే చేస్తారుగా?"

"వచ్చినా చెయ్యరు. మా నాన్న అగ్నిహోత్రం లాంటివాడు. బీదరికం సంప్రదాయాన్ని మరింత పటిష్ఠం చేస్తుందేమో! మేము దిగజారిపోతున్న కొద్దీ, మా నాన్న నిష్ఠ, నియమం రోజురోజుకీ ఎదిగిపోతూనే వున్నాయి చెప్పాను గదా? మా కుముదినికి పరపురుషగాలి సోకినా సహించడు నాన్న."

"ఐతే చూసిచూసి ఎప్పుడో ఒకప్పుడు ఆవిడని లేవదీసుకు పోతాడెవడైనా. అంత అందమైన యువతిని పెద్ద నాన్నలు, పెద్దమ్మలూ కాపాడలేరు. మొగుడు నీడే వాళ్ళకి సరైన రక్ష' అనేసిన తరవాత అంతమాట అనకపోవలసింది అనిపించింది శ్యామలరావుకి.

"ఆ రోజే గనక నిజంగా మా కుముదిని జీవితంలో రాసివుంటే. నేను తిరుపతి దేవుడికి నూరు కొబ్బరికాయలు కొడతాను" అన్నాడు సాహూ ఇక్కడి నుండే తిరుపతి వైపు చేతులెత్తి నమస్కరిస్తూ.

"అదేంవిటి?"

"ఔను, శ్యామలరావు! మా చెల్లెలి బాధ, దానిబతుకు నన్నుడుగు. అర్థం చేసుకోవడానికి దానివయసులోనే వున్న నా కంటే చాలిన వాళ్ళు మాయింట్లోలేరు. చిన్నపిల్ల గదా? దానితోటి వాళ్ళు సుఖపడుతూండడం చూస్తూ ఎలా ముసలిదై పోగలదు? యౌవనం పొంగుకొస్తున్న వయసులో నిర్వేదాన్ని ఎంతకాలం కృతకంగా పులుముకోగలదు? నాకు తెలుసు. దానికి మొగుడు కావాలి. లేచి పోయేంత సాహసం లేకపోయినా, కనీసం దాని పిచ్చి మొగుడైనా వెనక్కి రావాలని గాఢంగా కోరుకుంటుంది మా కుముదిని వయసు."


ఔను. కుముదిని వయసు! లేత వయసులో పాలపొంగులాంటి యౌవనశోభతో పాటు అంతకంటే స్వచ్ఛమైన మమతలు ఆ మనసులో పుట్టడం ప్రారంభిస్తాయి. వాటికి నీడ కావాలి. లేకపోతే పసివాడి ధూళిలో రాలిపోతాయి. భగవంతుడు ప్రతి సృష్టి కేవలం నిరుపయోగమైపోయి, శుష్కించి పోతూంటే-చూస్తూ చూస్తూ ఊరుకోవడమేనా?

సాహూ తినడం ముగించాడు. శ్యామలరావు చివరి బాదుషా కొరుకుతూ తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. ప్రక్కనున్న మంచి నీటి కొలను దాకాపోయి, సాహూ కాస్త

టానిక్ ఏదైనా ఆకలిని మాత్రమే పెంచగలిగితే అది సగం పనిని మాత్రమే చేసినట్లు అవుతుంది

*ఇన్క్రిమిన్ ఇవ్వండి...

అది అధిక ఆహారమును అధిక పెరుగుదలగా మారుస్తుంది.







*ఇన్క్రిమిన్ దళంలో చేరండి...

పెరుగుదల నిచ్చు ఆకలి పొందండి!

◀పెద్ద పిల్లలకు (ఐరన్‌తో కూడిన)

ఇన్‌క్రిమిన్ సిరప్—175 మి. లీ. 57 మి. లీ.

ఇన్‌క్రిమిన్ డ్రాప్స్ పసి బిడ్డలకు 10 మి. లీ.

ఇన్క్రిమిన్*

టానిక్ అన్ని మందుల షాపులలో లభించుచున్నది.

*అమెరికన్ సయానమిడ్ కంపెనీ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు

Lederle

ఉటాన్-INC. 22-500 TL

పీక్కు తాగాడు. ఆకు దొన్నెచేసి నీళ్ళు పట్టుకొచ్చాడు శ్యామలరావు కోసం. ఆ తరవాత పనిలో పడ్డాడు.

సుమారొక ముప్పావుగంట కుస్తీ పట్టాడు జీపుతో. చివరికి ఎలాగైతేనేం స్టార్టయింది.

“చిన్న పిక్నిక్ గడిపేశాం గానీ ఈ పిక్నిక్ బాగాలేదు. మరోమారు మంచి మూడ్‌లో ఇక్కడికి పిక్నిక్ వేసుకుందాం..” అన్నాడు సాహూ నవ్వుతూ.

ఎద్దును తోలుకొచ్చి బండిసిద్ధంచేశాడు సాహూ. శ్యామలరావు జీపు తోలుకుని ముందుగానే వచ్చేశాడు బండిమీద సాహూ వెనకనుండి బయల్దేరాడు.

పులిని చూడగానే రంగారావుగారి కళ్లు పులుకళ్ళులేపి [illegible]యిపోయాయి సంబరంతో!

“వెరీగుడ్ బోయ్! తీసుకొచ్చేశావన్న మాట. ఎలా వుంది పులి?” సరదాగా వీపుమీద తట్టి అడిగారు రంగారావుగారు.

“చాలా బావుంది” అన్నాడు.

“సాహూ యేడీ?”

వెనకనుండి బండి తోలుకొస్తున్నాడు.”

“అన్నన్నా. వాణ్నెముందు పంపించవలసింది. వాళ్ళ నాన్న సాహూ కోసం ఇప్పటికి నాలుగు సార్లు వచ్చి వెళ్ళాడు.

“ఏం. దేనికట?” అడిగాడు శ్యామలరావు.

“అదెవరో అతని మరదలు నాతురు కుముదిని లేదూ? దాని మొగుడు పచ్చాడనుకున్నవాడు బ్రతికి తిరిగొచ్చాడట. ఇల్లంతా సందడిగావుంది. స్వీట్లు పట్నం పట్టుకెళ్ళడానికి తనకి తెమల్లేదు. పొద్దెక్కిపోతూందని కంగారు పడుతున్నాడు జాథిష్ఠిరో” పులితోక పట్టుకొని విలాసంగా లాగుతూ చెప్పారు రంగారావుగారు. శ్యామలరావు అచేతనంగా నిలబడ్డాడు. ఒక నిముషానికి చిన్న చిరునవ్వు మెరిసింది పెదాలమీద. (సశేషం)

ఫిఫ్త్ టైం—

● ఒక పల్లెటూరతను ఐదో సారి సినిమా టిక్కెట్టు కొంటున్నాడు—

“ఇంకా ఎంత మందున్నారో చెప్పండి. అందరికొకేమారు యిస్తాను.” కౌంటర్‌లో వున్న వ్యక్తి అడిగాడు.

“నే ఒక్కణ్ణే. ఎన్నిసార్లు గేటుదగ్గరికెళ్ళినా మధ్యకు చించేస్తున్నాడు అక్కడున్న వెధవ.”

కబుర్లు

చలసాని ప్రసాదరావు

''దేశమును ప్రేమించుమన్నా'' అని మన మహాకవి ఎంతగా [illegible]కున్నా చాలా కొద్దిమంది మాత్రమే దేశాన్నీ, దేశ సంపదనీ గాఢంగా ప్రేమించేందుకు అలవాటు పడటం విచారించ దగ్గదే!

ఆ కొద్దిమంది దేశాన్నీ, సంపదనీ ఘోరంగా ప్రేమించేసి, దొరికినంతా స్వంతం చేసేసుకుని, దాంతో మేడలూ, ఫ్యాక్టరీలూ వగైరాలు కట్టేసుకుని మిగిలింది దొడ్లో పెంటకుప్పల క్రిందో, బాత్రూం గోడల్లోనో దాచేసుకుని సుఖించటానికి అలవాటుపడి పోయారు. ఆ మాత్రం చేతగాని అమాయక దేశభక్తులు ఈ పుణ్యభూమిలో బ్రతకటానికే అనర్హులని తేలిపోయింది.

''దేశమంటే మట్టికాదోయ్! మనుషులోయ్!'' అని కూడా సదరు కవిగారే ఓ వివరణ యిచ్చి వున్నారు. దాని సారాన్ని తెలివైన మన దేశభక్తులు బాగానే వంట పట్టించుకున్నారు. కనుకనే మట్టి పిసుక్కుంటూ పస్తులుండటం లాంటి తెలివి తక్కువ పనుల జోలికి పోకుండా, మనుషుల్ని పిండుకొంటూ కొత్త బంగ్లాలూ, కొత్త ఇండస్ట్రీలూ వగైరాలు కట్టుకొని సుఖంగా ఉండటం నేర్చుకున్నారు.

కష్టం తెలుసుండా ఎంత [illegible] చేసినా ప్రియేసి వండిన గుత్తి వంకాయ కూర కూడా తినలేంగదా! మరి ఇన్ని [illegible]ంగా దేశాన్ని [illegible] దేశభక్తి ఇంకెవరికి వుంది?

''దేశభక్తిని మించిన మహత్తైన పాపం'' మరొకటి లేదని [illegible] సెలవిచ్చారే అనుకోండి. కాని, పాపం. ఆయనో అమాయకుడు. మేడలు కట్టుకోడం చేతగాని వాడు. కనుకనే కృష్ణా గోదావరీ కల్లోలిత తరంగ పావన పుణ్యాంధ్ర భూమిన్'' వదిలేసి ''సదా విల్వ సొంటారు కాల్వలం తేలియాడు తమిళదేశాన'' సెటిలయిపోయాడు అలాగ్గాక ఇక్కడే ఓ వార పత్రికో, సచిత్ర మాస పత్రికో నడుపుకుంటూ బెజవాడ మురిక్కాల్వల వద్దున మేడకట్టుకొని సన్మానాలు చేయించుకొంటూ ఉంటానంటే మనమేం వద్దన్నామా? నీ పత్రిక కొనంగా కొనం! అరువు తెచ్చుకునే

చదువుతాం। అవి బెదరగొట్టామా।

అయినా మన మహాకవిగారు దేశ మును ప్రేమించమని అప్పీల్ చేశారేగానీ విదేశములను ద్వేషించమని ఆర్డర్ వెయ్యలేదు గదా। మనవి అసలే విశాల హృదయాలూ పవిత్రగుండె కాయలోనూ. 'సర్వే లోకా స్సమస్తా స్సుఖినో భవతు' అనే వేదాల, పురాణాల సారం మన రక్తంలో దేశభక్తి కన్నా జాస్తీగా జీర్ణిం చుకున్నది.


అందుకే పాకిస్తాన్‌తో యద్ధం చేస్తు న్నంత సేపూ మన అనన్య ప్రచారం. అల్ప ప్రచారం గల పత్రికలన్నీ సదా భుట్టో రాక్షసుడు పోటూ త్రాగేరక్తాన్ని గురించి వాడి కోరలకు అమెరికా వాళ్లూ-చైనా వాళ్లు పెట్టే పదును గురించీ రీస ర్చులు చేశాయి. తీరా యుద్ధం పూర్తయి ఆయనగారు సిమ్లాకు విచ్చేయగానే ఆయన గారి కూతురిలో గల అప్సరాంశను గురించీ, ఆమెకున్న బృహస్పతంతటి తెలి విని గురించీ స్పెషల్ వ్యాసాలూ, ఫోటోలూ అచ్చేసి మనపట్టి బుర్రల్ని రిపేరు చేసేశాయి. ఇది మన విశాల హృదయానికీ, పవిత్ర గుండెకాయలకూ కొండ గుర్తుకాదా!

అలాంటప్పుడు మన పుణ్య భారతం లోని అనేకమంది మేధావులూ, సైంటి స్టులూ, స్పెషలిస్టులూ విదేశాలకు వలస పోవటాన్ని గురించి మనం గ్లిసరిన్ కూడా లేకుండా ఏడ్చేయటం శుద్ధ అభార తీయం.

ఈ పుణ్య భూమిలోపుట్టి, ఇక్కడి గాలీ-నీరూ సేవించాక వాడు యెక్కడికెళ్ళినా ఎంత మారినా భారతీయుడే. ఎంత ఖరీదయిన ఫారిన్ సూటు వేసినా వాడి క్రాపులో యేదో ఓ మూల చిన్న పిలకముడి ఉండకపోదు. అది స్వచ్ఛమైన భారతీయతకు చిహ్నం.

కనుకనే, దశాబ్దాల క్రితమ్ మనదేశం వదిలిపోయి గణిత శాస్త్ర వేత్తగా ప్రపంచ ప్రఖ్యాతి నందుకొని అమెరికన్ పౌరుడుగా సెటిలయి పోయిన డాక్టర్ చంద్రశేఖర్‌కు ఆ మధ్య మనం ఓ 'పద్మ విభూషణ్' బిరుదు పారేశాం, నువ్వు మా వాడివే న్నాయనా। మర్చిపోకు। ''ఏ దేశమేగినా, ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి పుణ్యభారతిని'' అని కూడా గుర్తు చేశాం.

ఆ చంద్రశేఖర్ మహాశయుడు అమె రికా వెళ్ళిన క్రొత్తలో తన పరిశోధనల్ని గురించి ఓ వ్యాసం రాసి ఆ సబ్జెక్టుకు సంబంధించిన పేరుగల పత్రిక్కి పంపగా సంపాదకుడు బాగోలేదని త్రిప్పి కొట్టా డట, అది జరిగిన కొన్నాళ్ళకు యీయనే ఆ పత్రికా సంపాదకుడయిపోయేడు, అదే మనదేశంలో అయితే కథ మరోలా నడచి ఉండేదిగదా! ఆ నిరుత్సాహానికి మన డాక్ట ర్జీ సైన్సుకి సలాం కొట్టేసి తన తెలివి



—టల్ని నాటుసారా వ్యాపారానికో, కల్తీ మందుల బిజినెస్‌కో అంకితం చేస్తే మేడోటి కట్టి ఉండును గదా! ఇండస్ట్రీలు పెట్టి రాజకీయాల్లోకి దిగి, దేవుడు మేలు చేస్తే మంత్రి అయి ఒకటేం ఖర్మ. అర డజన్ డాక్టరేట్లు ఫ్రీగా సంపాదించి ఉండును గదా!

అందుకే గదా, ''జననీజన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసీ'' అంటూ మన దేశ భక్త బ్రాందీ సేవించిన కవులు మహోన్నతంగా పాడింది.

నిజానికి వీళ్ళంతా మన పుణ్యభూమిలో అవకాశాలు లేక విదేశాలకు పారిపోతున్నా రనేది శుద్ధ అబద్ధం, వీళ్ళేదో కనిపెట్టాం! కనిపెట్టాం! అంటూ కబుర్లు చెప్తారేగానీ, అవన్నీ మన వేదాల్లోనే ఉన్నాయి. అటం బాంబులూ, రాకెట్లూ, విమానాలూ, టెలివిజన్లూ, గోంగూర పచ్చడీ, ఇత్యాదులూ, వాటి తాతలూ, అమ్మమ్మలూ, నాయనమ్మలూ అన్నీ మనకిది వరకే ఉన్నాయి!

రెండొందలు మందిని ఎక్కించుకునే

జంటో జెట్ విమానాలొచ్చాయని ఏ వెర్రి బాగుల వాడేనా నోరుజారితే "ఓస్! ఇంతేనా! రాములవారు లంకనుండి కొన్ని వేలమందిని పుష్పక విమానంలో ఎక్కించుకొచ్చారు గదా!" అనగల రామప్పంతుళ్లూ, అగ్నిహోత్రులూ మన పెత్తందార్లనిండా వున్నారు.

అందుకే ఈ శాస్త్రజ్ఞులనబడే వాళ్ళంతా తమ పప్పు ఇక్కడ ఉడకదని తోకలు ముడిచేస్తున్నారు. అంతేగానీ మనం వీళ్ళనేం నిరాదరించటంలేదు.

విదేశాల్లో సెటిలయిపోయి, తమ పరిశోధనల్తో నోబుల్ ప్రైజు కొట్టేసిన ఖొరానా, నర్లీకర్‌లాంటి శాస్త్రజ్ఞుల కీర్తి కాంతులు మన తట్టల్లో గాకుండా విదేశాల బుట్టల్లో పడుతున్నందుకు మనం వాపోతుంటాం. మన ప్రభుత్వం వాళ్ళ పిలకలు దొరక్క పోతే కనీసం కాళ్ళన్నా పట్టుకుని ఇక్కడికే లాక్కొచ్చి ఉంటే నోబుల్ ప్రైజు రూపంలో చాలా ఫారిన్ ఎక్ఛేంజ్ దొరికి ఉండేదిగదా! అనికూడా బాధ పడుతూంటాం. కానీ, వాళ్ళను పోషించాలంటే మాటలా! లేబరేటరీలకూ వాటికీ కోట్లరూపాయలు తగలేయాలగదా! దేశంలో ఎందరో ఆఫీసర్లు ఏర్‌కండిషనర్లు లేకా, మంత్రులకు ఫారిన్ టూర్లకూ, ప్రారంభోత్సవాలకూ డబ్బు చాలకా, రాజకీయవేత్తల బామ్మరుదులకూ, కంట్రాక్టర్లకూ, క్రొత్తమాడల్ కార్లూ, బంగళాలూ లేకా ఇబ్బందిపడిపోతూండగా మన ముత్తాతల ముత్తాతల. ముత్తాతల నాడీ పురాణాల్లో, వేదాల్లో రాసిపెట్టి వున్న వాటినే మళ్ళీ కనిపెట్టేందుకు గాను మనం అంత డబ్బు-అందులోనూ ప్రజలు కడుపు కాల్చుకుని కట్టిన పన్నుల డబ్బు తగలేయటం భావ్యమా!

ఆ మధ్యనే ఓ శాస్త్రజ్ఞుడు [illegible] పీకపిసుక్కుని చచ్చాడు. తనకున్యాయంగా రావాల్సిన ప్రమోషన్ మరెవరో పెత్తందారుగారి చుట్టానికి అన్యాయంగా ఇచ్చేశారని ఆయన బాధ. కానీ, పెత్తందార్లవ్వాలంటే ఎంత కష్టం. ఎందర్ని కూడగట్టుకోవాలి! ఎన్ని గొర్రెల్ని మేపాలి! ఆ గొర్రెలకు ఏదో లాభం చూపక పోతే సపోర్ట్ ఎలా? పెత్తందార్ల ఇబ్బందుల్ని అర్థం చేసుకోవద్దా?

ఆ శాస్త్రజుడే గనుక మన పవిత్ర గ్రంధాల్ని చదివి కాస్త వేదాంతం వంటపట్టించుకుంటే అన్యాయంగా ఆత్మహత్య చేసుకుని ఉండడు. అయన చేసే పని ఆఫీసులో వ్యవసాయాభివృద్ధిని గురించి ఆలోచించటం. వడ్లగింజల్లో ఉండేవి బియ్యపు గింజలేనా? అని పరిశోధించటం. జీతం కనీసం ఓ రెండువేలన్నా ఉంటుంది! కానీ నిజంగా పొలాల్లో తడుస్తూ, ఎండుతూ పనిజేసి వడ్లు పండించే వ్యవసాయ కూలీకి అందులో వందో వంతు జీతంకూడా రావటం లేదుగదా! ఈపోలిక

చేసి చూసుకుంటే ఎంత సంతృప్తి. అన్యాయంగా పీక పిసుక్కుని చావనక్కర్లేదు గదా!

ఢిల్లీలోనే పనిచేసే ఓ డాక్టరు సాబ్ ఈ మధ్యే ధామ్మని మరో బాంబు ప్రేల్చేసి మహా బాధతో తన హృదయానిక్కడే వదిలేసి, బుర్రను మాత్రం జాగ్రత్త చేసుకుని విదేశాల కెళ్ళిపోయేడు. ఆయనగారో పెద్ద హాస్పటల్లో పెద్ద స్పెషలిస్టట. అలాంటి స్పెషలిష్టులు ఇండియా మొత్తం మీదే మరో అరడజన్ మంది కూడాలేరట. తన పరిశోధనలకు లేబర్‌టరీలు కావాలని అయిదేళ్ళపాటు మొర పెట్టుకోగా మన పెత్తందార్లు సరేనని శాంక్షన్‌చేసి, తీరా అది మరెవరో నోరుగలవాడికిచ్చేశారట. అదీ ఆయనబాధ. కానీ, మనది విశ్వమానవ దృక్పథం. ఎవరికిస్తేనేం చెప్పండి. ఎవరో ఒకరి కివ్వాం చాలదా! మన డాక్టర్‌గారు ముందే తిరుపతి వెంకన్నకు మొక్కుకుని ఉండాల్సింది. శాంతి సహనాలకు నెలయిన మన కర్మభూమిలో అయిదేళ్ళు లెక్కలోవా! అయినా మన డాక్టర్‌గారు ఆ ఫైలు చంకనేసుకుని ఆఫీసర్ల, మంత్రుల చుట్టూ తిరిగి శాంక్షన్ చేయించుకునుండాల్సింది. వాళ్ళవాళ్ళకు శ్రద్ధగా వైద్యం చేసిపెట్టిఉండాల్సింది. ఆస్పత్రిలో ఎలా చస్తేమనకేం.

ఈ ధాం ధాంలు ఇలా వుండగా మొన్న బొంబాయిలో ఓ ప్రొఫెసర్‌గారు తాజాగా ఇంకోధాం ప్రేల్చేసి విమానమెక్కి "లండన్ స్వర్గము మెరుగిబాంబే నరకము కంటెన్" అని తిట్టుకుంటూనో, పాడుకుంటూనో బ్రిటిష్ ప్రభుత్వానికి సలహాదారుగా వెళ్ళిపోయాడు.

ఈ ధాంగారు విశ్వవిఖ్యాతి నందిన ఆర్థిక శాస్త్రవేత్త అట. అందులోనూ రక్షణా విషయాల్లో స్పెషలిస్టట. రవాణా లారీల్లో జరిపితే చౌకా? లేక కూలీల వీపుల మీద జరిపితే చౌకా? లాంటి విషయాల్లో పరిశోధనలు చేస్తారేమో! అంత గొప్పవాడికి ఇస్తామని చెప్పికూడా బాంబే యూనివర్శిటీవాళ్లు ఇల్లు యివ్వలేదట. కౌటిల్యుడవంటి గొప్ప అర్థశాస్త్రజ్ఞుడే చెట్టుక్రింద కూర్చుని తాటాకులమీద అర్థశాస్త్రం రాశాడుగదా! అని యూనివర్శిటీ వాళ్లు సాంప్రదాయకంగా ఆలోచించిఉండవచ్చును. తప్పేం ఉందండీ!

అయితే, మన పురోగమనం ఎలాగంటారా! దాందేముంది! మన వేదాలు చెప్తూన్నట్లు దేనికయినా కాలం కలిసిరావాలిగదా! అందాకా కాలక్షేపానికి తెలుగు సినిమాలూ, సీరియల్ నవలలూ ఉండనే వున్నాయి. ★

ఆంధ్ర కేసరి

భారతదేశ స్వాతంత్ర్య సమర సమయంలో అనేక మంది గొప్పనాయకులు ఉద్భవించారు. ఆ ముఖ్యమైనవారిలో ప్రకాశంగారు ఒకరు. వారికి తమ స్వంత నిర్దుష్టమైన అభిప్రాయాలు, ప్రత్యేకమయిన వ్యక్తిత్వము ఉన్నాయి. నిస్సందేహంగా ఆ శ్రేణిలో ప్రకాశంగారు ఒక అరుదైన వ్యక్తి అని చెప్పవచ్చు.

విశ్వకళ్యాణ కార్యమునకై ప్రాణము సునాయాసంగా సమర్పించగల శక్తి సాహసము ఆయనలో ఉన్నాయి. 1931 లో సైమన్ కమీషనరు మద్రాసు వచ్చినపుడు పట్టణంలో పెద్ద ఎత్తున హర్తాళ్ జరిగింది. కాంగ్రెసు ప్రజలు కూడా దానికి విరుద్ధంగా ఊరేగింపు జరిపినప్పుడు, పోలీసులు లాఠీ ప్రయోగము చేశారు పైగా చిన్న, పెద్దా అని చూడకుండా వారిపై నుండి గుర్రాలను దౌడు తీయించారు. అక్కడి ప్రదేశమంతా ఆక్రందనలతో ప్రతిధ్వనించి పోయింది. అయినా కూడా ప్రకాశంగారు దీనికి లక్ష్యపెట్టకుండా మిగిలిన వారికి నాయకత్వం వహించి ప్రాణాలకు తెగించి, తరువాత ఊరేగింపును నడిపించారు. మద్రాసులో ఈ ఘటన సంభవించిన ప్రాంతంలో ప్రకాశంగారి విగ్రహం కూడా ప్రతిష్ఠించబడింది. తరువాత 35 ఏళ్ళ వరకు ఆయన అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు.

వారి సేవాకాలం చాలా దీర్ఘమైనది. వైవిధ్య పూర్ణమయినది. ఆయన నాయకత్వం వహించిన ఉద్యమాలన్నీ దక్షిణ భారతదేశంలో జరిగినవే. వారు దక్షిణ భారత దేశస్థులవడం, అందునా ముఖ్యంగా ఆంధ్ర జాతికి చెందిన వారవడం మనకి ఎంతో గర్వించదగ్గ విషయం. ఆ తెలుగు నాయకుడికి మనవారు ఆంధ్ర కేసరి అని బిరుదు ప్రదానం కూడా చేశారు.

ఆయన విగ్రహం సమానమైన ఒడ్డూ పొడుగులతో ఆకర్షణీయంగానే ఉంటుంది. కాని వేషభాషలు సర్వసాధారణంగా ఉంటాయి. ప్రకాశంగారు మితభాషి, విశేషించి అందరితో కలిసిపోయే స్వభావం కలవారూ కాదు. గూడు కట్టిన గంభీరత్వము, వినయము, ముఖంలో ప్రతిఫలించే ఆత్మవిశ్వాసము ఆయనకు పెట్టని ఆభరణములు. బహుశా వాటిలో ఏ ఒక్కదానికి వ్యవహారిక విశేషత్వం లేకపోయినా

వారు ప్రజల మన్నన పొందగలిగారు.
ఎలా? ఎందు వలన?

మిత భాషిత్వం, గంభీరత్వం ఉన్నా కూడా ఇతరుల పట్ల ఆయన విశేషమయిన ఆత్మీయతతో ప్రవర్తించేవారు. గట్టిపట్టుదల కల స్వార్థంలేని వ్యక్తి. తమ ఆదర్శాలను స్థిరంగా ఆచరించేవారు. తను ఆచరించిందే ఇతరులకు చెప్పేవారు. లౌకిక జ్ఞానం కొంచెం ఎక్కువే అవి చెప్పవచ్చు ఇతరులను తమవైపు తేలికగా త్రిప్పుకో గలిగిన వ్యక్తిత్వం ఆయనది. ఈ గుణాలన్నీ ఆయనలో ప్రజలకు కావలసిన నాయకుడికి సరిపోయిన పాళ్ళలోనే ఉన్నాయి

ప్రకాశంగారికి జీవితం ఒక సంఘర్షణ వంటింది. వారు స్వయం కృషితో జీవితంలో ఒక్కొక్క అడుగే ముందుకు నడిచి, చివరకు ప్రజలకు ఇష్టమైన ప్రేమ పాత్రమయిన నాయకులుగా విలిచారు

ఒక సాధారణ కుటుంబములో ఒంగోలు తాలూకాలోని వినోదరాయుడు పాలెంలో 1872, ఆగష్టు 23 వ తేదీన ఆయన జన్మించారు. కాని వారి గ్రామం పేరు వెల్లూరు. ప్రస్తుతం వారి పుణ్యస్మృతి చిహ్నంగా ఒంగోలు జిల్లా ప్రకాశం జిల్లాగా పిలువబడుతూంది. వారి తండ్రి గ్రామ కరణం. కొద్దో గొప్పో భూమి మాత్రం వారి ఆస్థి. కాని ఒకసారి వారి తండ్రి వెంకటగిరిగారు ఆ వూరి జమీందారుకు కప్పం చెల్లించలేక పోయినందుకు ఆ మహాను



ప్రకాశంగారు

భావుడు ఆ కాస్త భూమి పన్ను క్రింద జమ కట్టుకున్నాడు. దాంతో ప్రకాశంగారి జీవితం దారిద్ర్యంతో ప్రారంభమయింది.

వారి చదువు మొదట వెల్లూరు లోను.

అద్దంకిలోను ప్రారంభమయింది. తరువాత ఆంగ్ల విద్య కొరకు వారు నాయుడుపేటలో స్థిరపడ్డారు. అదే సమయంలో వారికి పితృవియోగం సంభవించింది. ఈ విధంగా వారి దారిద్ర్యం మరో మెట్టుపైకి వెళ్ళింది. వారు ఒంగోలు తిరిగి వచ్చాక, అయన తల్లి ఒక చిన్న పూటకూళ్ళమ్మ ఇల్లు నడిపి కుటుంబం జరిపేవారు. అప్పుడు కూడా ఆయన ఆ కొంచెం డబ్బునుమంచి నీళ్ళ ప్రాయంగా ఖర్చు పెట్టేవారు. పైగా నాటకాల పిచ్చెక్కువ.

అప్పుడే ప్రకాశంగారికి హనుమంతరావు నాయుడు గారితో పరిచయం కలిగింది. వారు ప్రకాశంగారి అభినయ ప్రతిభను చూసి బాలా సంతోషించి ఎంతో ప్రోత్సాహాన్నిచ్చారు. 1886 లో నాయుడి గారికి రాజమండ్రి బదిలీ అవడంతో ప్రకాశం గారు కూడ అయనతో కలిపి రాజమండ్రి వెళ్ళారు. వారికి నాయుడు గారు జీవితాంతం మిత్రులగాను, మార్గదర్శకులుగాను ఉండిపోయారు. ప్రకాశంగారు రాజమండ్రిలో ఎఫ్. ఎ. చదివి, న్యాయశాస్త్రం అభ్యసించడానికి మద్రాసు వెళ్ళారు. తరువాత సెకండరీ గ్రేడ్ ప్లీడర్ పదవిని పొంది రాజమండ్రిలో ప్రాక్టీస్ పెట్టారు. త్వరలోనే గొప్ప పేరు సంపాదించారు.

1908 లో వారు ఉన్నత విద్యకై ఇంగ్లండు వెళ్ళారు. అక్కడ వారి నియంత్రణము, నిష్ఠ, నమ్మకము అనే గుణాల చేత ఆకర్షించబడ్డారు. తరువాత బారిష్టరు పట్టా పుచ్చుకుని భారతదేశం తిరిగి వచ్చి మద్రాసులో ప్రాక్టీసు పెట్టారు. బహుకొద్ది కాలంలోనే ప్రాక్టీసు, దానితో పాటు కీర్తి, ధనం పెరిగాయి. మద్రాసు, ఊటీలలో రెండు బంగళాలు కూడా కొన్నారు.

కొన్ని సంవత్సరాల తరువాత గాంధీగారి నాయకత్వంలో దేశంలో ఒక క్రొత్త చైతన్యం కలిగింది. రాజనీతి పూర్తి స్వరూపం మారిపోయింది. ఉదారవాదులూ లేరు. ఉగ్రవాదులూ లేరు. దేశానికి స్వాతంత్ర్యం కావాలి అనే నినాదాలు యెక్కువయ్యాయి. ప్రకాశంగారు ఈ క్రొత్త ప్రగతి, పరివర్తన చేత ప్రభావితులయ్యారు. 1921లో వారు తమ న్యాయవాదవృత్తిని వదలి ఈ ఉద్యమంలో పూర్తి ఉత్సాహంతో పాల్గొన్నారు. అనతి కాలంలోనే ఆంధ్రులకు నాయకత్వం వహించి. ఆంధ్రలోని కాంగ్రెస్ దళంలోని కార్యక్రమాలన్నీ నిర్వర్తించారు.

కాంగ్రెస్‌లో పనిచేస్తున్నప్పుడే ప్రకాశం గారు 'స్వరాజ్యం' అనే ఒక క్రొత్త పత్రిక స్థాపించారు. ఇది ఆంగ్లంలో వెలువడేది. పరిపాలనా పద్ధతులను విమర్శనాత్మకంగా ప్రచురించేవారు. దేశంలోని ప్రతి ఒక్కరిని అది ఆకర్షించింది. ఒకే సమయంలో సర్కారు వారికి కోపభాజనము, ప్రజలకు క్రొత్త ప్రీతి పాత్రము అయింది. కాని కొన్ని ఆర్థిక ఇబ్బందుల వలన జనరంజకమైన యీ పత్రిక మూసి వేయబడింది ప్రకాశంగారు గొప్ప ధన

వంతులుగా ఈ పత్రిక స్థాపించి, అతి కొద్దికాలంలో దీనిని ఆపివేయ వలసి వచ్చింది.

వారు గాంధీగారి ప్రతి ఒక సత్యాగ్రహంలోనూ పాల్గొన్నారు. ఎన్నోసార్లు శ్రీకృష్ణ జన్మ స్థానాన్ని పావనం చేశారు. అనేక కష్టాలనుభవించారు. 1946లో చక్రవర్తి రాజగోపాలాచార్య గారి నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ మంత్రి మండలిలో వారు రెవెన్యూ మంత్రి అయ్యారు. ఆ పదవిలో ఉండి వారు అనేక భూసంస్కరణలు చేశారు. జమీందారీలను రద్దు చేయాలనే ప్రణాళిక కూడా తయారు చేశారు

తరువాత 1947 ఆగష్టు 15న మనకు పూర్తి స్వాతంత్ర్యం వచ్చింది. అప్పుడు ఆంధ్ర. మద్రాసు ఒకే రాష్ట్రంగా ఉన్నప్పుడు వీరు కొంతకాలం ముఖ్య మంత్రి పదవిని నిర్వహించారు.

1953వ సంవత్సరంలో ఆంధ్ర ప్రత్యేక రాష్ట్రంగా అవతరించింది దానికి కూడా ప్రథమ ముఖ్యమంత్రి వారే.


ప్రకాశం గారు తమ పూర్తి జీవితాన్ని కాంగ్రెస్ సేవలోను దేశ సేవలోను గడిపారు. స్వతంత్ర భారత దేశంగా మారిన తరువాత కాంగ్రెస్‌లో జరిగిన మార్పులనుబట్టి వారు ఆ పార్టీనుండి విరమించవలసి వచ్చింది. ఇప్పుడు ఆఖరి శ్వాస తీసుకొంటున్న ప్రజాపార్టీ అప్పుడు క్రొత్తగా స్థాపించబడినది. వారి ఘటనాపూర్ణ జీవితంలో ఇది కూడా ఒక సంఘటన.

ప్రకాశంగారు ఒకపారిశ్రామిక పురుష సింహంవలె జీవితాంతం శ్రమించి. అనేక కష్టాలకోర్చి, అనేక విషమ పరిస్థితులను యెదుర్కొని. సమాజంలో ఒక ఆదర్శనీయ వ్యక్తిగా పరిగణింప బడుతున్నారు. జీవితంలో ఎన్నో యెగుడు దిగుళ్ళను చూశారు. జయాపజయాలు చూసారు. లాభనష్టాలను అనుభవించారు. అయినా కూడా ఒక యోగివలె తమ వ్యక్తిత్వాన్ని రూపొందించుకొన్నారు. జీవితాన్ని చూసి ధైర్యం పెంపొందించుకోవడం కాని. పలాయనం చిత్తగించడం కాని ఆయన వ్యక్తిత్వం యొక్క ఆదర్శంకాదు.

కొందరు మహా పురుషులు వారి దృష్టాంతముల వలన ఇతరులకు మార్గదర్శకులవుతారు. అటువంటి వారిలో ప్రకాశంగారు ఒకరు. వారు మరణించినా వారి కీర్తి దేశదేశాల వ్యాపించి ఎప్పటికీ ఇప్పటికీ చిరంజీవిగా ఉండాలని ఆశిస్తున్నాను.

—ఏ. రమేష్ చౌదరి.

ఈనెల విడుదలలు



ఏదో ఒక సామెత గుర్తుకు తెచ్చేట్టు "దత్తపుత్రుడు" లో ఒక రికార్డు యీ నెల విడుదలయింది. BOE 5377 దాని నంబరు. ఒక ప్రక్క యింతకు ముందే ఏదో రికార్డులో వచ్చిన 'అందానికి అందానివై' ఎస్. పి. బి-సుశీల యుగళగీతం. రెండవ ప్రక్క 'పిల్లోయ్ జాగ్రత్త' సినిమాలో చిత్రీకరణ. ఆ పోట్లగిత్తల యుద్ధానికి అమరిన చలపతిరావు వాద్యగోష్టి. చిన్ని సంపత్ నృత్య దర్శకత్వం— వీటివలన యీ ఘంటసాల - సుశీల నాగేశ్వరరావు-వాణిశ్రీ యుగళగీతం రాణింపుకు వచ్చివుండవచ్చు.

చాలా రోజుల తరువాత రాజేశ్వరరావు సంగీతం తెచ్చిన చిత్రం "పితీ విజాయతీ" కథా వస్తువు పాటలకు అంత అనువైనది కాకపోవటం వలన చిత్రంలో సంగీత సన్నివేశాలంత హృద్యంగా లేవు రికార్డులపై వింటే యీ క్రింది రెండు పాటలు హాయిగా వున్నవి (యీ మధ్యన వచ్చే చిత్రాలలో యెన్ని పాటల గురించి ఆ మాట ధైర్యంగా చెప్పుకోగలం?) జానకి పాడిన 'నీ మదిలో దాగిన' సుశీల పాడిన 'మాటల కందని భావాలు' ఈ రెండిటి BOEC 7257-7256 వెనుక మున్నపాటలు తెరపై నగభూషణల భూషితాలు. వాగ్భూషణ సుభాషితాలు.

కె. వి. మహాదేవని డి బి. ఎన్ లో యెప్పుడూ మంచి పాటలు చేస్తాడన్న ప్రతీతిని ఋజువు చేయటానికి "అబ్బాయిగారు-అమ్మాయిగారు" లో ఒక రికార్డుంది. BOEC 7271. ఒక ప్రక్క సుశీల లాలిపాట 'నవ్వరా బాబూ' రెండవ ప్రక్క 'అలాంటిలాంటి ఆడదాన్ని' పాడింది. యింకెవ్వరు ఈశ్వరి. రెండు పాటలు కూడా ఆయా తరహాల పాటలకు మంచి ఉదాహరణలు. షరా: రెండవదానిలో కూడా బూతు పదాలు లేనందువలన మర్యాదస్తులు సైతం యింట్లో ఆలీ అప్పల ముందు. తల్లీ బిడ్డల మధ్య నిరభ్యంతరంగా వేసుకోవచ్చు.

"బడివంతులు" లో BOEC 7279 అందినది. రెండూ ఆత్రేయ పాటలు. 'పీనగుమోము' సుశీల సోలో 'విన్నామొన్నా' ఘం-సు డ్యూయెట్. బాగా వున్నాయి. కె. వి. ఎమ్. సంగీతం.

సత్యం సంగీతం చేసిన "మంచి వాళ్ళకు మంచివాడు" లో రెండు రికార్డులు BOEC 7276-7277 వచ్చాయి. మొదటి దానిలో 'వెండిమబ్బులనే జోడీ పాట ఎస్. పి. బి-ఈశ్వరులది. రెండు రకాల తమాషా మేళవింపుతో సరదాగా వుంది.

వంగల పట్టాభి భాగవతుల యేనాడో పాడగా 78 మీద విడుదలై, అయిపోయి యీ మధ్య 45 మీద వచ్చి (45-GE 37579) స్టాకు అయిపోయి మళ్ళీ వచ్చిన 'శ్రీనివాస కల్యాణం' హరికథ ఎన్నారా? రచన వి. జి. కె. గారి ఫక్తు హరికథలా సాగింది. నాకు నచ్చింది.

నా యెన్నికలు మీకు నచ్చినవో లేదో కార్డు వ్రాసి పడేయండి. అడ్రసు మామూలే. వచ్చేనెల మరికొన్ని భౌ భౌ-మ్యావ్ మ్యావ్ వార్తలు. ఇప్పటికి చదివింది రికార్డు బంధు.

సరాగమాల

సినిమా పాటల పోటీ

రూ 876-00 ల బహుమతులు

ప్రవేశ రుసుము లేదు. టిక్కట్ల ముక్కలు. కత్తిరించిన కూపన్లు పంపే యిక్కట్లు అసలే లేవు!

అతి సులభం! సినిమా సంగీతంపై మీ అమూల్యాభిప్రాయాలు నిర్మాతల దృష్టి లోనికి తీసుకు వస్తూ చక్కని బహుమతులు గెల్చుకొనటానికి మరో అవకాశం!

శ్రీరామ్ ఫిలిమ్స్ వారి

"నిజం నిరూపిస్తా"

రూ 252-00 ఆరు బహుమతులు

భానూ మూవీస్ వారి

"కన్న తల్లి" ఆరు బహుమతులు

రూ 372-00 అదనంగా రూ 150-00 నగదు

డి. బి. ఎన్. ప్రొడక్షన్స్ వారి

"అబ్బాయిగారు-అమ్మాయిగారు"

రూ 252-00 ఆరు బహుమతులు

మా దే నిబంధనలు

1. పాటలను ప్రత్యేకంగా గమనిస్తూ పై చిత్రాలను చూచి సంగీత. సాహిత్య, సన్నివేశాల దృష్ట్యా వాటిపై మీ విమర్శ ఇన్‌లాండ్ కవరులో ఒక ప్రక్కనే వ్రాయండి.

2. ఒక కవరులో ఒక సినిమా సంగీతం గురించి మాత్రమే వ్రాయాలి కవరు పైన సినిమా పేరు దిగువ విలాసం ఇంగ్లీషులో వ్రాసి గడువులోగా చేరేటట్టు పంపండి.

3. కవరు వెనుక మీ పూర్తి పేరు, విలాసం వ్రాయండి.

పై వాటిలో ఏ ఒక్క నిబంధనా అతిక్రమించగూడదు.

ముగింపు తేదీ అక్టోబరు అయిదు. అక్టోబరు 14 వ తేదీకంతా నగదు మనియార్డరుద్వారా తక్కిన బహుమతులు (42 రూపాయలు చేయురికార్డులు, పుస్తకాలు) రిజిస్టర్ పోస్టు ద్వారా విజేతల కంద గలవు.నవంబర్ సంచికలో విజేతల జాబితా చూడవచ్చు.

V. A. K. RANGARAO
1, PYCROFTS GARDENS
MADRAS-6

సినిమా

భానూ మూవీస్ వారి

సంచలన చిత్రం

“కన్న తల్లి”

భానూ మూవీస్ వారి చక్కని సంచలన చిత్రం 'కన్న తల్లి' ఆగసు 26 న విశాలాంధ్ర అంతటా విడుదల.

ఎట్టి దుష్ట శక్తులనైనా. మరెంతటి సంక్లిష్ట పరిస్థితులనైనా కన్నతల్లి ప్రేమ ఎదిరించి బాధించి చెల్లా చెదరైన తన బిడ్డను తన చెంతకు లాబట్టుకో గలదన్న పరమ సత్యాన్ని వర్ధమాన యువదర్శకులు శ్రీ మాధవరావు నవరసభరితంగా చిత్రీకరించారు.

కన్నతల్లిగా మేటినటి సావిత్రి ప్రేక్షకుల హృదయాలలో చిరకాలం నిలిచేలా నటించారంటున్నారు. యువజంట శోభన్ బాబు, చంద్రకళ, హాస్యజంట రాజబాబు, సంధ్యారాణి ఆబాలగోపాలాన్ని ఆనందింప చేస్తారు. కొత్త తరహాలో నాగభూషణం నటన అపూర్వం అంటున్నారు.

ఆత్రేయ మాటలు. కె. వి. మహాదేవన్ సంగీతం: ఈ చిత్రానికి ప్రత్యేకతలు. లక్ష్మీ ఫిలింస్ద్వారా విడుదలవు ఈ చిత్రంలో సహా తారాగణం: ప్రభాకర రెడ్డి, నారాయణరావు పెరుమాళ్లు, రాధాకుమారి, పూర్ణ, ఆనందమోహన్, పౌతకమూరి నాగభూషణం మాష్టర్ విశ్వేశ్వరరావు, బేబీ సెల్వం, రాము మొదలగువారు. సాంకేతికవర్గం: మాటలు, పాటలు: ఆచార్య ఆత్రేయ, సంగీతం: కె వి. మహాదేవన్. ఛాయ: మునీర్ మహమ్మద్ కళ: తోట. నృత్యాలు: హీరాలాల్, కూర్పు బి. గోపాలరావు; నిర్వహణ: పౌతకమూరి నాగభూషణం. సహకార దర్శకులు: జి. రామమోహనరావు. సమర్పణ: పౌతకమూరి సుబ్బారాయుడు. నిర్మాతలు: డి వివేకానందరెడ్డి. రుద్రరాజు సీతారామరాజు; దర్శకులు: టి. మాధవరావు.

జీవన తరంగాలు

కన్నకొడుకు ఏదో తప్పి తలకు పోస్తా దని. సవతి కొడుకుని చులకనగా చూసింది ఆ తల్లి. అయితే మసిబొగ్గుకోసం మాణిక్యాన్ని దూరం చేసుకున్నానని తెలుసుకో డానికి ఆమెకు ఎక్కువకాలం పట్టలేదు.

మంచి తెలియకుండా ప్రవర్తించిన సొంత కొడుకు బాధ్యతను సవతి కొడుకుకి అప్పగిస్తుంది. తమ్ముడంటే ప్రాణంకన్నా ఎక్కువగా ప్రేమించే లాయర్ విజయ్

నీతి నియమాలు లేకుండా డబ్బుకోసం అల్లరి చిల్లరగా తిరుగుతుందని తను ఊహించుకుంటున్న అమ్మాయిని తన తమ్ముడు ప్రేమిస్తున్నాడని తెలిసి ఆరాట పడతాడు. తమ్ముడి మీద ఉండే అభిమానంతో ఆ ప్రేమమూర్తి అయిన అన్న త్యాగం చేస్తాడు. ఆ అమ్మాయిని తను పెళ్ళి చేసుకుంటాడు. పెళ్ళయిన తర్వాత తమ్ముడ్ని ఉద్ధరించడానికి ఆ పెళ్ళి తను చేసుకున్నానని, ఆ అమ్మాయి మీద తన కెటువంటి భావన లేదని, ఆ అమ్మాయి యిష్టం వచ్చినట్లు జీవించడానికి తన అంక్షలు ఏమీ లేవని చెప్తాడు. ఆ వార్త వినగానే ఆ యువతి ఏం చేస్తుంది?

హృద్యమైన సంఘటనలతో, ప్రతి క్షణం ప్రేక్షక హృదయాలను కరిగించే సన్నివేశాలతో, అపూర్వ కథా సంవిధానంతో శ్రీమతి యద్దనపూడి సులోచనా రాణి రచించిన 'జీవన తరంగాలు' అనే పేరుతో ప్రముఖ దర్శకుడు రామారావు దర్శకత్వంలో వెండితెర కెక్కిస్తున్నారు ప్రముఖ నిర్మాత శ్రీ రామానాయుడు.

నటవర్గం: శోభన్‌బాబు, గుమ్మడి, కృష్ణంరాజు, చంద్రమోహన్, పద్మనాభం రావికొండలరావు వాణిశ్రీ, సూర్యకాంతం మొదలగువారు నటిస్తున్నారు.


సాంకేతిక నిపుణులు; మాటలు: పివి శెట్టి; కెమెరా: యస్ వెంకటరత్నం. సంగీతం; రాఘవులు. కూర్పు:మార్తాండ్ ఆర్ట్: కుటుంబరావు... సహాదర్శకుడు సుబ్బారావు; అసోసియేట్ డైరెక్టర్: చెరువు ఆంజనేయశాస్త్రి; దర్శకత్వం: తాతినేని రామారావు. నిర్మాత: డి రామానాయుడు. విడుదల — నవయుగ.



'కన్న తల్లి'లో చంద్రకళ.

రామ రాజ్యం

చలనచిత్ర పరిశ్రమలోనే అనన్యమైన కృషి చేసి నిర్మించిన మూడు చిత్రాలు



'కన్నతల్లి'లో ఒక చక్కని దృశ్యం.

బాక్సాఫీస్ హిట్స్ చేసిన సోదర ద్వయం నిర్మాత శ్రీ కె. ఏ. ప్రభాకర్, దర్శకులు శ్రీ కె. బాబూరావుల తాజాచిత్రం 'రామ రాజ్యం' డాక్టర్ శంకరం(జగ్గయ్య) సెట్ షూటింగ్ 24 జూలై నుంచి 10 అగస్టు వరకు కర్పగం స్టూడియోలో జరిగింది. రామాపురం గ్రామపెద్ద శేషయ్య డాక్టర్ శంకరం సేవకి. మంచితనానికి మెచ్చి ఆయనకు యిల్లు కట్టిస్తారు. డాక్టర్ మంచి తనాన్ని ఆదర్శంగా పొందిన ఆ గ్రామస్తు లందరూ కూడ ఆది తమ యిల్లుగా భావించి తలో చెయ్యివేసి ఎంతో ఉత్సాహంగా ఆయింటి గృహప్రవేశంచేస్తారు. ఆ దృశ్యాలుఅపూర్వంగా చిత్రీకరించబడ్డాయి. ఆగస్టు 19నుంచి31వరకు పలుచోట్ల అవుట్ దోర్ దృశ్యాలు చిత్రీకరణ జరుగుతుంది. ఇందులో 3 పాటలు త్రైమాస్లు మరికొన్ని దృశ్యాలు చిత్రీకరిస్తారు: ఈ అవుట్ దోర్‌లో దాదాపు సగం చిత్రం పూర్తవుతుంది.

నటవర్గం: జగ్గయ్య, రంగారావు గుమ్మడి, రాజబాబు, చంద్రమోహన్

ప్రభాకర రెడ్డి, అల్లురామలింగయ్య, కె.వి. చలం, నూతన నటుడు శరత్‌బాబు, సావిత్రి, చంద్రకళ, రోజారమణి ముఖ్య ముఖ్యపాత్రలు ధరిస్తున్నారు.


సాంకేతికవర్గం: సంభాషణలు: భమిడి పాటి; సంగీతం: ఘంటసాల; కెమెరా: మాధవ్ బుల్‌బులే. ఆర్ట్: ప్రభాకర్. అసోసియెట్ డైరెక్టర్: నాగేశ్వరరావు. దర్శకత్వం: కె. బాబూరావు. నిర్మాత: కె. ఏ. ప్రభాకర్. లక్ష్మీఫిలింస్ విడుదల.

మల్లమ్మ కథ

శ్రీ ఎ సంజీవి దర్శకత్వాన శ్రీ బి. వెంచురామయ్య నిర్మిస్తున్న చక్కని చిత్రం 'మల్లమ్మకథ' దాదాపు 3 రీళ్ళ యింది.

కమల పండువైన ప్రకృతి దృశ్యా లకు పేరందిన దండుమిద్ది ప్రాంతంలో గతనెల 27, 28 తేదీల్లో అవుట్‌డోర్ షూటింగ్ జరిగింది. శ్రీ కొసరాజు వ్రాసిన 'తొలివాన కురిసిం దితొలకరివచ్చింది....' హృదయాలను పులకరింపజేసే రైతు జనులు పాటను హీరో కృష్ణ, మరి 50 మంది జూనియర్ ఆర్టిస్టులపై నేత్ర పర్వంగా చిత్రీకరించారు.

మద్రాస్ ప్రాంతంలోవి అవుట్‌డోర్ పల్లెటూరి దేవాలయం, తదితర ప్రాంతాల



డి. బి. యస్. ప్రొడక్షన్ వారి 'అబ్బాయిగారు-అమ్మాయిగారు' లో వాణిశ్రీ, గీతాంజలి.

వద్ద ఆగస్టు 11 నుండి నాలుగు రోజులు షూటింగ్ జరిగింది.

కృష్ణ, ప్రభాకరరెడ్డి సత్యనారాయణ, రాజబాబు, రమాప్రభ ఈ షెడ్యూలులో పాల్గొన్నారు

ప్రేక్షకులు సహజంగానే ఆశిస్తున్నట్లు మల్లమ్మగా అఖిలభారత ఖ్యాతినందిన నటి శారద అద్భుతంగా నటిస్తోంది

నాయకీ, నాయకులు: శారద, కృష్ణ

సహతారాగణం. రామకృష్ణ, విజయలలిత. గుమ్మడి. ప్రభాకరరెడ్డి, పద్మనాభం రాజబాబు, రమాప్రభ, రాధాకుమారి. నాగయ్య. హేమలత, బాలయ్య. లీలారాణి. రమాదేవి. సత్యనారాయణ, బేబీ శ్రీదేవి. బేబీగౌరి, యు ఇందిర. విజయరాణి మొదలగువారు.

శ్రీ ఎల్. వి భుజంగరావుగారి సహకారంతో నిర్మింపబడుతున్న ఈ చిత్రానికి సాంకేతిక వర్గం: మాటలు: దాసరి నారాయణరావు పాటలు: దాశరధి, వీటూరి. కొసరాజు., పి. నారాయణరెడ్డి.సంగీతం:

ఎస్. పి. కోదండపాణి, ఛాయ: ఎ. ఆర్. కె. కృష్ణమూర్తి, కళ: కుదరవల్లి నాగేశ్వర రావు నృత్యాలు: వెంపటి సత్యం. అసోసియేట్ డైరెక్టర్: కె. వి. రావు నిర్మాత: బి. చెంచురామయ్య; కూర్పు, దర్శకత్వం: ఎ. సంజీవి. విడుదల: లక్ష్మీఫిలింస్.

కళా వాహిని

ఆగస్టు ఆరున తెలుగు మహాజన సమాజం యొక్క సాంస్కృతిక శాఖ 'కళా వాహిని' వారు విజయ నగరానికి చెందిన, గొప్ప పేరు ప్రఖ్యాతులు గడించిన శ్రీ సంపత్ కుమార్ బృందం వారిచే మద్రాసు ఆబట్స్బరీలో నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు.

విద్యుద్దీపాలంకరణతో కళ కళలాడే ఆబట్స్బరీ మద్రాసు నగరంలోని ప్రముఖ వ్యక్తులతో నిండిపోయిందా రోజు. ఆంధ్రులకు నృత్య ప్రదర్శన యెడవున్న గౌరవాభిమానాలు ప్రత్యక్షంగా కనుపించాయి శ్రీ సంపత్‌కుమార్ లాంటి గొప్ప నాట్యాచార్యుల నృత్య ప్రదర్శన ఏర్పాటు చేసినందుకు కళావాహినిని ఎంతగానో అభినందించారు ప్రేక్షకులు

కూచిపూడి క్లాసికల్, ఆంధ్రా జానపద నృత్యాలు చక్కని హావభావాలతో ప్రదర్శించారు శ్రీ సంపత్‌కుమార్ బృందం. ఈ ప్రదర్శనలో ప్రతి అయిటమ్ ఒకదాన్నొకటి తీసిపోనట్లుగా ప్రదర్శించారు ఆ బృందంలోని వారు.



నృత్యాన్ని అభినయిస్తున్న
ఉమా సంపత్‌కుమార్.

ముఖ్యంగా శ్రీ సంపత్‌కుమార్‌గారు ప్రదర్శించిన జాలరి నృత్య భంగిమలు మరువరానివి, మరువలేనివి. ఏన్నో సంవత్సరాలు శిక్షించి కృషిచేసిన ఫలితం ఆయన నృత్య భంగిమల్లో సృష్టి కృతమయింది. జాలరి నాట్య ప్రదర్శన చూచిన వారు శ్రీ సంపత్‌కుమార్ గారిని మరువలేరు.

శ్రీ సంపత్‌కుమార్‌గారిలానే ఆయన బృందంలోని ప్రతిఒక్కరూ నాట్యంలో ఎంతో నైపుణ్యాన్ని కనబరిచారు.

ఇటువంటి ప్రదర్శన ఏర్పాటుచేసిన కళావాహిని వారు అభినందనీయులు.




'వింత దంపతులు' చిత్రంలో చంద్రమోహన్, జయ, నాగభూషణం, అల్లురామలింగయ్య.

శ్రీ తాతినేని ప్రకాశరావు

శ్రీ సారధి అండ్ టి. పి. ఆర్ కంబైన్స్ పేరిట ప్రముఖ దర్శకులు శ్రీతాతినేని ప్రకాశరావు సరిక్రొత్త సాంఘిక చిత్రాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించారు. అనేక హిందీ చిత్రాలకు దర్శకత్వం వహించి హిందీ చిత్రసీమలో కూడా పేరు ప్రఖ్యాతులను సంపాదించుకున్న శ్రీ ప్రకాశరావు మాతృ భాషలో యిప్పుడు దర్శకు లవటమేగాక ఆ చిత్ర నిర్మాత కూడా అయ్యారు.

సరిక్రొత్త పంథాలో నడిచే కథా గమనంగల ఈ చిత్రంలో శోభన్‌బాబు, వాణిశ్రీ ముఖ్యులు. ఇంకా యస్. వి. రంగారావు, అంజలీదేవి, రాజబాబు, అల్లు రామలింగయ్య, రమాప్రభ, లీలారాణి నటీనటులు.

ఈ చిత్రానికి మాటలు ఆత్రేయ' సంగీతం టి. చలపతిరావు సమ కూర్చుతున్నారు.



వీనస్ మహీజా పిక్చర్సు 'బాల భారతము'లో అంజలి, మాష్టర్ శ్రీనివాస్.

ఇన్స్పెక్టర్ భార్య

శక్తి మూవీస్ బ్యానర్‌లో శ్రీ కె జయశేఖర్ నిర్మించిన మహోజ్వల సాంఘిక చిత్రం 'ఇన్స్పెక్టర్ భార్య' విశాలాంధ్ర అంతటా విజయవిహారం చేయనున్నది.

ఈ చిత్రంలో కృష్ణ. చంద్రకళ. కృష్ణంరాజు, రాజబాబు. రాజనాల. అల్లు రామలింగయ్య, ధూళిపాళ, రమాప్రభ, హలం నటీనటులు.

మాటలు అప్పలాచార్య. సంగీతం కె. వి మహాదేవన్ నిర్వహిస్తున్నారు.

ఈ చిత్రానికి కథ. స్క్రీన్‌ప్లే దర్శకత్వం శ్రీ ఎ. సి. త్రిలోక్‌చందర్ నిర్వహిస్తున్నారు.

విచిత్రబంధం

అగస్టు సంచికలో ప్రచురించినట్లు 'అభిమాన వంతులు' కాకుండా అన్నపూర్ణ ఆర్ట్స్ వారు శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి 'విజేత' నవల ఆధారంగా నిర్మిస్తున్న చిత్రానికి తిరిగి పై పేరును స్థిరపరచారు. నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావుగారు. రంగులలో నిర్మిస్తున్న ఈ చిత్రం అతి త్వరలో విశాలాంధ్ర అంతటా త్వరలో విడుదలవుతోంది. శ్రీ ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అక్కినేని, వాణిశ్రీ, యస్. వి. ఆర్; గుమ్మడి; లీలారాణి, సూర్యకాంతం, రాజబాబు, పద్మనాభం ముఖ్య భూమికలు ధరిస్తున్నారు. అన్నపూర్ణ విడుదల

జ్యోతి సరాగమాల పోటీ (1) విజేతల జాబితా

"కలెక్టర్ జానకి" నగదు రూ.100.00. ఎస్. సత్యనారాయణ పిఠాపురం. నగదు రూ 60.00 లు. పి. వి. ఎన్. ఎ. ప్రసాద్, ఏలూరు. రూ 42.00లు విలువ బహుమతులు 1. సంపత్‌లాల్, సామర్లకోట. 2. పి. చినబాబు, పిఠాపురం 3. కిరణ్, హైద్రాబాదు. 4. ఎ. దుర్గారాణి. జి. తెనాలి. 5. సి. శారద. ఏలూరు.

"కిలాడీ బుల్లోడు" 1. కె. వి. బదరీ ప్రసాద్, సికింద్రాబాదు. 2. వై. ఆదిశేషయ్య. విద్యాసగర్, 3. వి. వి. ఎస్. మూర్తి. విశాఖపట్టణం. 4. కె. యస్. సుభాష్‌బాబు, చిత్తూరు, 5. బి. రామచంద్రరావు విజయవాడ. 6. కోసూరు రమణయ్య. కావలి.

"భలే మోసగాడు" 1. వై. బాలరాజు. తిరుమల. 2. జె. శివరామకృష్ణ ప్రసాద్, 3. ఇ. టి. రామారావు. నెల్లూరు. 4. భారత్ జీ. ఎద్కో. బగల్‌కోట్. 5 కె. ప్రసాద్, శ్రీ కాకుళం.

వందలాదిగా పోటీలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు. విజేతలకు అభినందనలు. మీ అభిప్రాయాలు ఆయా నిర్మాతలకందచేయబడినవి. నూటికి ముప్పైశాతం పోటీ నిబంధనలను పాటించనందు వలన పరిశీలించబడలేదు. ఈ మారైనా ప్రతి నిబంధన తూ-చ తప్పకుండా పాటించి గెలిచే అవకాశం ఉపయోగించుకోమని ప్రార్థన

ఇట్లు
వి. ఎ. కె. రంగారావు

సవరణ: జ్యోతి-సరాగమాల పోటీలో (2) పండంటి కాపురం. మానవుడు-దానవుడు చిత్రాలకు నగదు బహుమతులు అదనంగా కాక అందులో అవి గ్రహించవలెను. మొత్తం రూ930.00లు (పండంటి కాపురం: 570.00; మానవుడు దానవుడు: 360.00)

రాజకీయాలు

ఆగస్టు పదిహేను నాడు మన భారత స్వాతంత్ర్య రజితోత్సవం జరుపుకున్నాం. మనమీ పాతికేళ్ళలోనూ ఎంత దూరం వెళ్ళేము అని ప్రశ్నించి నట్లయితే సామాన్య ప్రజలు ఎంత దూరం వెళ్ళేమో తెలీదంటున్నారు. మేము మాత్రం వున్న చోటే వున్నామంటున్నారు. ప్రభుత్వం మనదేశం బ్రహ్మాండమైన ప్రగతిని సాధించిందని అంకెలు చూపిస్తూంది.

ఈ పాతికేళ్ళలోనూ వ్యవసాయోత్పత్తి రెండింతలు పెరిగిందని తిండి సమస్య తీరిపోయిందనీ ప్రభుత్వం వారి వాదన. అలాగే జాతీయాదాయం మూడింతలు పెరిగిందట కాని ఇదంతా సామాన్యుడి పరిస్థితిని మెరుగు పరచక పోవడానికి కారణం మన దేశ జనాభా యీ పాతికేళ్ళల్లోనూ నూటికి 50 వంతులు పెరగడమేనట.

దురదృష్ట వశాత్తూ జనానికి అంకెలు చూస్తే ఆకలి తీరదు వాళ్ళకి కడుపులో తిండి పడాలి. ఆహారధాన్యాల ఉత్పత్తి రెండింతలు ఎక్కువైనప్పటికీ సగం జనాభాకి కడుపునిండా తిండిలేదు. దుర్భర దారిద్ర్యంలో వున్నారు. ప్రపంచంలోని అట్టడుగు జీవన ప్రమాణాలలో మనదీ ఒకటి.

అయితే దేశంలో యీ పాతికేళ్ళయినా వస్తూత్పత్తి జరగలేదా అంటే జరిగింది. కాని ఆవస్తువులు ప్రజలకు చేరలేదు గొప్పవాడింకా గొప్పవాడవుతున్నాడు. పేదవాడింకా పేదవాడవుతున్నాడు. ఇదీ మన ఆర్థిక పరిస్థితి.

మాట వరసకి 1947 తరవాత గడచిన పాతికేళ్ళలోనూ పంచదార ఉత్పత్తినాలుగు రెట్లు పెరిగిందటున్నారు. కాని జనాభాలో నాల్గోవంతుమంది మాత్రమే పంచదార కొనివాడగలుగుతున్నారు. ఎందుకంటారా ఉత్పత్తితో బాటు ధర కూడా నాలుగు రెట్లు పెరిగింది మరి. కాబట్టి లెక్కల తికమకలు బట్టి చూద్దామన్నా- జనాభా ఒకటిన్నర రెట్లు పెరిగింది గాబట్టి. పూర్వం కంటె తక్కువమంది యిప్పుడు పంచదార వాడుతున్నారన్న మాట

కాబట్టి ఈ పాతికేళ్ళలోనూ ధరలు విపరీతంగా పెరిగి, వస్తువులు సామాన్యుల అందుబాటులోకి రాకుండా పోయాయి. ఉదాహరణకి తిండిగింజల ధర సుమారు 6 రెట్లు, కిరసనాయిలు ధర నాలుగురెట్లు, బట్టలధర మూడురెట్లు - యిలాగ అన్ని

వస్తువుల ధరల మూడుమంచి 9 రెట్ల వరకూ పెరిగాయి.

ఈ విధంగా ఈ పాతికేళ్ళలోనూ రూపాయి విలువ 60 శాతం నుండి 83 శాతం వరకూ (వివిధ వస్తువుల విషయంలో) పడిపోయింది. అంకెల గజిబిజి మాట అటుంచి మన సాధారణ సంసారాల జరుగుబాటుకి ఎంత డబ్బు అవసరమో, ఎంత రాబడి వస్తూందో మనం అనుభవంలో చూస్తూనే వున్నాము. నెలకి మూడు వందల రూపాయల జీతగాడు యింటి అద్దె, బియ్యం. కప్పెలు, బట్టలు, కూరలు, మందులు స్కూలు పుస్తకాలు యివన్నీ తగినంతగా కొనలేక పోతువ్నాడు. అప్పుల పాలవుతున్నాడు. ఇక కార్మికుల పరిస్థితి మరీ అన్యాయంగా వుంది. దేశంలో ఎక్కడ చూసినా విరాశా విస్పృహలు వ్యాపించి వున్నాయి. విరుద్యోగం రోజురోజుకీ ఎక్కువవుతూంది. ధరలు పెరుగుదలవల్ల కూలి చేసుకు బతికే ప్రజలు, నెల జీతగాళ్ళు మరింతగా దరిద్రులవుతున్నారు.

దీనంతటికీ కారణమేమిటి? వస్తూత్పత్తివల్ల లభించే లాభాలు కొద్ది మంది చేతుల్లోకి పోవడమే. కొద్దిమంది చేతుల్లో ధనం కేంద్రీకృతం కావడాన్ని అరికట్టి, దేశ ఆర్థికాభ్యుదయాన్ని అందరు ప్రజలూ అనుభవించగలిగేటట్టు పంపిణీ పద్ధతిని రూపొందించ గలిగినప్పుడే మూకవుమ్మడి దారిద్ర్యం తొలిగే అవకాశముందని మన నాయక ప్రముఖులంతా అంటున్నారు. అదే సామ్యవాదసరళి. ఈ వినాదం పాతికేళ్ళయి వల్లిస్తూనే వున్నారు. ఎంతవరకు అమలు జరిపేరో మనకి తెలుసు. ఇప్పటికీ అట్టడుగు మనిషి ఆదాయానికీ గరిష్ఠ ఆదాయానికీ మధ్య కనీసం 50 రెట్లు వ్యత్యాసముంది. ఈవ్యత్యాసం పెరుగుతూనేవుంది కాని తరగడంలేదు. కాబట్టి మనం సాధిస్తున్నది సామ్యవాదంకాదు. సామ్యవాదం పేరు మీద ఓట్లు సంపాదించడం జరుగుతూంది.

నిజమైన సామ్యవాదాన్ని ఏవర్గం సాధిస్తుంది? ఇప్పుడు మనకు సామ్యవాదాన్ని తెచ్చి యిస్తానంటూన్న నాయకత్వం యే వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూంది? ధనిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెసు పార్టీ సామ్యవాదాన్ని తెచ్చి పెడుతూందని నమ్మేవారు అజ్ఞానులూ, అమాయకులైనా అయివుండాలి. లేదా పాలకవర్గపు పందిరి నీడల్లో చల్లగా మర్యాదగా వుండొచ్చు ననుకునే వారైనా అయివుండాలి.

—కృష్ణవేణి.